
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 104 పేజీలు : 10+4 వెల : 6.50

చీటింగ్ కేసులో దంపతులకు 12,640 యేళ్ల జైలు

నెక్స్ట్ ప్రధాని ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక

5లో



## మండుతున్న ఎండలు

### 45 డిగ్రీలకు పైగా నమోదు

### మూడు రోజుల అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** మొన్నటి వరకూ అకాల వర్షాలు, వడగండ్ల వానలతో సతమతమైన తెలంగాణలోని ప్రజలను ఇప్పుడు మళ్లీ ఎండలు మంటపెడుతున్నాయి. వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భానుడి ఉగ్రరూపానికి జనం అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రధానంగా మంచిర్యాల జిల్లా కొండాపూర్‌లో గరిష్ఠంగా 45.9 డిగ్రీలు, ≫2



## ఇక ఆఫీస్‌లోనే బార్

### ఉద్యోగులు బీర్ తాగుతూ పని చేసుకోవచ్చు..

### కాఫీ, టీల్లాగే బీరూ, బ్రాందీలు..

### హర్యానాలో కొత్త మద్యం పాలసీ!

**చండీగఢ్, మే14:** ఆఫీస్ లో పని ఒత్తిడిగా అనిపిస్తే చాలా మంది ఉద్యోగులు క్యాంటిన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగుతుంటారు. మరికొంతమంది మాత్రం సాయంత్రం ఆఫీస్ అయ్యాక పబ్,బార్‌కో వెళ్లి రిలాక్స్ అవుతుంటారు. ఇకపై ఆఫీస్ అయ్యేదాకా ఎదురుచూడాల్సిన అవసరం లేదు. క్యాంటీన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగినట్లు ఆ రాష్ట్రంలో క్యాంటిన్‌కు వెళ్లి బీర్ తాగొచ్చు. ఎక్కడంటారా? హర్యానాలో. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఉద్యోగులు ఆఫీస్‌లోనే మద్యం సేవించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇది ≫2



## యాసంగి వరితో సర్కార్‌కు

# 3 వేలకోట్ల భారం

### క్వింటాలుకు రూ.500 నష్టం

### మిల్లింగ్‌లో నూకల శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** యాసంగి వరి ధాన్యం వల్ల తెలంగాణ సర్కార్‌కు భారీగా నష్టం వాటిల్లనుంది. ఈ యాసంగి సీజనులో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసే సమయంలో ఎక్కువ శాతం నూకలు రావడంతో వాటి కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 3 వేల కోట్ల రూపాయల మేర నష్టాన్ని భరించాల్సి వస్తోంది. యాసంగి ధాన్యంలో కేంద్రం కేవలం ముడి బియ్యాన్ని మాత్రమే సేకరిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి బాయిల్డ్ రైస్‌తో అసలు సమస్య ఉత్పన్నమవుతోంది. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యంలో నూకల శాతం ఎక్కువ కావడంతో క్వింటాలుకు దాదాపు 500 రూపాయల చొప్పున ప్రభుత్వానికి నష్టం వస్తోంది. ఈ విధంగా ఈ యాసంగి ధాన్యానికి సంబంధించి దాదాపు 3 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లుతుందని అధికారవర్గాల అంచనా. సాధారణంగా క్వింటాలు ధాన్యం మిల్లింగ్ చేస్తే 50 కిలోల బియ్యం, 17 కిలోల నూకలు వస్తాయి. అదే యాసంగి పంట అయితే క్వింటాల్ ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 34 కిలోల నూకలు వస్తాయి. దీంతో 34 నుండి 36 కిలోల వరకూ మాత్రమే బియ్యం వస్తాయి. ఇందువల్ల ప్రతీ క్వింటాలుకు రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 400 నుండి 500 రూపాయల వరకూ భారం పడే వీలుందని అధికారులు లెక్కకడుతున్నాయి. బియ్యాన్ని ఎఫ్‌సిఐకు లెవీగా ఇవ్వనుండగా, నూకలను ఏం చేయాలనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇంకోవైపు యాసంగి ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం సర్కార్‌కు దాదాపు 25 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. ఈసీజనులో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.40 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని లెక్కకట్టారు. ఇందులో కేంద్రం తీసుకునే ధాన్యం (బియ్యం రూపంలో) 80 లక్షల టన్నులకు అయ్యే మొత్తాన్ని రాష్ట్ర సర్కార్‌కు రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. ఇది పోను మిగిలిన 60 లక్షల టన్నులను రాష్ట్రం భరించాల్సి ఉంటుంది. యాసంగి ధాన్యం సేకరణకు సంబంధించి మద్దతు ధర కింద గ్రేడ్ ఎ ధాన్యానికి క్వింటాలుకు 2,060 రూపాయలు, సాధారణ ≫2

# సిఎం ఎవరు?

### ఢిల్లీకి చేరిన 'కర్ణాటక' పంచాయతీ

షిండే బృందం సమక్షంలో సిఎల్పీ సమావేశం

పక్కపక్కనే కూర్చున్న సిద్దు, డికె

ఎవరికి వారే పోస్టర్ల వార్

మిత్రులందరికీ ఆహ్వానాలు

18న కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే14:** కర్ణాటకలో రికార్డు స్థాయి మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే సన్నాహాలను ముమ్మరం చేసింది. అయితే కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ మేరకు కర్ణాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం ఆదివారం సాయంత్రం బెంగుళూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగింది. ఐదున్నర గంటలకు ప్రారంభం కావాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం ఏడున్నర గంటల తర్వాత ప్రారంభమైంది. కేవలం ఆర గంట పాటుమాత్రమే సమావేశమైంది. ఈ సమావేశానికి ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ హాజరు కాలేదు. దాదాపు 120 మంది వరకు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సిద్దరామయ్య,డికె శివకుమార్ సిఎల్పీ సమావేశంలో పక్కపక్కనే కూర్చున్నట్లుగా మీడియాకు ఫోటోలు విడుదల చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసే బాధ్యతను పార్టీ అధిష్ఠానానికి (ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు)అప్పగిస్తూ కర్ణాటక సిఎల్పీ సమావేశం ఏకవాక్య తీర్మానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన గ్యారంటీ స్కీమ్‌ను అమలు చేయాలని సిఎల్పీ తీర్మానంచేసింది. రాష్ట్రంలోకాంగ్రెస్‌ను సోనియాగాంధీ ≫2

# సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్



**న్యూఢిల్లీ, మే 14:** కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ కొత్తడైరెక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి ప్రవీణ్‌సూద్ ఎంపికయ్యారు. ప్రధానమంత్రితోపాటు భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ ప్రతిపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఆయనున్న ఎంపికచేసింది. బాధ్యతలుచేపట్టినప్పటినుంచి రెండేళ్లపాటుప్రవీణ్‌సూద్ ఈ పదవిలోకొనసాగుతారు. అయితే ఈపదవీకాలాన్ని ఐదేళ్లవరకూ పొడిగించవచ్చుయ. 1986 బ్యాచ్ కర్ణాటక క్యాడర్‌కు చెందిన ఆయన ప్రస్తుతం ఆ రాష్ట్ర డిజిపిగా ఉన్నారు. ప్రస్తుత సిబిఐ డైరెక్టర్ సుభోద్‌కుమార్‌జైస్వాల్ రెండేళ్లపదవీకాలం ఈనెల 25వ తేదీతో ముగుస్తుంది. దీనితో సిబిఐ కొత్త డైరెక్టర్ నియామకానికి ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లనుప్రధాని సిజె,లోక్‌సభ విపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ శనివారం సమావేశం అయిపరిశీలించింది. వీరిలో కర్ణాటక డిజిపి ప్రవీణ్‌షూద్; మధ్యప్రదేశ్ డిజిపి సుధీర్‌షక్సేనా, తాజ్‌హాసన్‌లపేర్లు పరిశీలనకువచ్చాయి. ముందుగా ఊహించినట్లే కర్ణాటక డిజిపి ప్రవీణ్‌సూద్ నూతన డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలపై ఉద్దేశ్యపూర్వకంగా కేసులునమోదుచేస్తున్నారంటూ డిజిపి ప్రవీణ్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు డికె శివకుమార్ ఆరోపణలుచేసారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతుగాపనిచేస్తున్నారని డికెఎన్నికల్లో వమర్శలుచేసారు. అధికారపార్టీకి వంతపాడుతున్న ≫2

# రాష్ట్రంలో రానున్నది రామరాజ్యం

### దేశంలో ఉమ్మడి పౌరస్మృతి: అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

### శోభాయమానంగా హిందూ ఏక్తా యాత్ర

### హిందూ జాగృతికోసమే ఈ ర్యాలీ

### కరీంనగర్‌లో కదిలిన కాషాయదండు..

### యువతలో నయా జోష్

### బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్




ఆదివారం కరీంనగర్‌లో జరిగిన ఏక్తా యాత్రలో అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ, బండి సంజయ్ తదితరులు

**కరీంనగర్, ప్రభాతవార్త:** సూర్యుడు ఉన్నంత వరకు హిందూత్వం, సనాతన ధర్మం ఉంటుందని, ఓవైసీ హిందువులను ఎం చేయాలేరని హిమంత బిశ్వ శర్మ అసోం సీఎం అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన హిందూ ఏక్తా యాత్రలో కాషాయ దండు కథం తొక్కింది. జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో కరీంనగర్ మారుమ్రోగింది. యాత్రలో పాల్గొన్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బీ జేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ యువతలో జోష్ నింపారు. యువత కేరింతలతో ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా ఉల్లాసం, ఉత్సాహం, హిందూ ధర్మ రక్షణ లక్ష్యంగా హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు బండి సంజయ్ పర్యవేక్షణలో కొనసాగిన హిందూ ఏక్తాయాత్ర విజయవంతంగా ముందుగా సాగింది. ఈ ఏకాయాత్రలో భాగంగా అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. పదేళ్ళ క్రితం అయోధ్యలో రామమందిరం అవుతుందని అని అనుకోలేదని, కానీ ఈ ఏడాది ఆలయ నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. 370 అర్టికల్ పోతుందని ఎవరూ అనుకోలేదని, దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ రాబోతుంది అని తెలిపారు. భారతదేశం నిజమైన సెక్యులర్ దేశం కాబోతుంది అని పేర్కొన్నారు. తెలంగాణలో రామరాజ్యం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అస్సోంలో రూ.98లకే పెట్రోల్ వస్తుంది కాని తెలంగాణలో రూ.108లు ఉందని అన్నారు. అస్సోంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతం 1వ తేదీన వస్తుందని, తెలంగాణలో ఒకటవ తారీఖున రాదని విమర్శించారు. రూ.50వేలఉద్యోగాలు కూడాతెలంగాణలో ఇవ్వలేదని, ≫2

## నెలాఖరులో ఎంసెట్ ఫలితాలు!

### ప్రశాంతంగా ముగిసిన ఇంజినీరింగ్ పరీక్షలు

### నేడు ఇంజినీరింగ్ ప్రాథమిక కీ విడుదల

### 17 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్,మే14, ప్రభాతవార్త:** తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్-2023 పరీక్షల ఫలితాలు నెలాఖరున వెలువడనున్నాయి. ఈ నెల10,11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగగా.. వాటికి సంబంధించిన ప్రాథమికకీని ఆదివారం విడుదల చేశారు. ప్రాథమిక కీ ఆధారంగా విద్యార్థులు తమ అభ్యంతరాలను రేపు(మంగళవారం) సాయంత్రం 6గంటల వరకుఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఎంసెట్-2023 అధికారులు అవకాశం కల్పించారు. ఈ నెల 12 నుంచి 14 వరకు తెలంగాణతోపాటు ఏపీలోనూ ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించారు. ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(సోమవారం) సాయంత్రం విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అభ్యంతరాలను విద్యార్థుల నుంచి ఈ నెల17 సాయంత్రం 8 గంటల ≫2



## చంద్రబాబు ఇల్లు జప్తు!

### ఎపి విపక్షనేతకు సర్కార్ ఝలక్

**విజయవాడ,మూ14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. విజయవాడ శివారు కరకట్టస చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగంనేని అతిధి గృహాన్ని ప్రభుత్వం అటాచ్ ఆదివారం చేసింది. క్రిమినల్ లా అమెండ్మెంట్ 1944 చట్టాన్ని అనుసరించి అధికారులు ఈ అతిధి గృహన్ని అటాచ్ చేసారు. స్దానిక న్యాయమూర్తికి సమాచారం అందించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లింగమనేనికి అనుకూలరీతిలో చంద్రబాబు వ్యవహరించారని ఈ కేసును విచారిస్తున్న సీఐడీ ఆరోపించింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు పొందుపర్చినట్లు వెల్లడించింది. చట్టప్రకారం చంద్రబాబు గెస్ట్‌హౌస్‌ను ≫2

# బొగ్గు కంపెనీలకు జెన్‌కో షాక్

### రూ.20 వేల కోట్లకు పైగా బకాయిలు

### బొగ్గు కంపెనీల ఆర్థిక స్థితిగతులపై తీవ్ర ప్రభావం

### ఈ వేసవిలో ఇంకా నెలన్నర రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు



**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తికి కొరత లేకుండా బొగ్గు సరఫరా చేసిన కోల్ సంస్థలకు జెన్‌కోలు షాక్ ఇస్తున్నాయి. ఈ వేసవి కాలంలో గరిష్ట డిమాండ్‌ను అధికమించేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా థర్మల్ ప్లాంట్లకు పొడి ఇంధనాన్ని (బొగ్గు) క్రమం తప్పకుండా సరఫరా చేసింది. అయితే బొగ్గు సరఫరా చేసినందుకుగాను అందుకయ్యే బిల్లులు చెల్లించకుండా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు బకాయిలు పెడుతున్నాయి. ఈ విధంగా బొగ్గు కంపెనీలకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి సంస్థలు 20 వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పడ్డాయి. ఇందువల్ల ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన బొగ్గు మైనింగ్ కంపెనీల ఆర్థిక లావాదేవీలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం బొగ్గుఇండియా లిమిటెడ్ (సిఐఎల్), సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్)కు విద్యుత్ ఉత్పత్తి సంస్థలు పెద్ద ఎత్తున బకాయిలు పడ్డాయి. ఇందులో భాగంగా కోల్ ఇండియాకు 16,629.41 కోట్ల రూపాయలు, సింగరేణి కాలరీస్‌కు 3,713 కోట్ల రూపాయల మేర గత నెలాఖరు వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ విధంగా పెద్ద ఎద్దున బకాయిలు ఉండడం వల్ల బొగ్గు కంపెనీల వర్కింగ్ కాపిటల్, నగదు సరఫరా స్థితిగతులపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలో మరో నెలన్నర రోజుల వరకూ బొగ్గు కొరత లేకుండా వేసవి డిమాండ్‌ను తీర్చడానికి సరిపడా నిల్వలు ఉన్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత రోజు వారీ ఉత్పత్తి, జాతీయ అవసరాల కంటే ఎక్కువగా ఉందని, అందువల్ల విద్యుత్ ఉత్పత్తికి సరిపడా బొగ్గు డిమాండ్‌ను తీర్చడానికి పూర్తి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నాయి. మరోపక్క జిఎస్‌ఎల్, సిఎంపిడిఐ, ఎసిసిఎల్, ఎమ్‌ఇసిఎల్ మొదలైన బొగ్గు కంపెనీల ద్వారా గరిష్ఠంగా 1200 మీటర్ల లోతు వరకూ జరిపిన అన్వేషణ ≫2



## కాంగ్రెస్ గూటికి పొంగులేటి, జూపల్లి?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆ ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఉండబోతుందని ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వేస్తున్నారు. ఈ పరిణామంతో టి కాంగ్రెస్ సభ్యత్వం కూడా పెరగనుంది. ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలు కాంగ్రెస్‌లోచేరేందుకు సిద్ధమయ్యే అవకాశాలుఉన్నాయి. ఇటీవల బిఆర్ఎస్ ≫2



ఆదివారం న్యూఢిల్లీలో జనశక్తి ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# ఆఫీస్‌లోనే బార్

>> కేవలం కార్పొరేట్ ఉద్యోగులకు మాత్రమేనని తెలిపింది. హర్యానా రాష్ట్ర ప్రభుత్వం 2023,24 సంవత్సరానికి రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పెద్ద కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఆఫీస్ పరిసరాల్లో ఆల్కహాల్ శాతం తక్కువ ఉన్న బీర్, వైన్ వంటి వాటిని తాగేందుకు అనుమతించింది. జూన్ 12 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని తెలిపింది. మే 9వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపింది. అయిదువేల మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉండి, కనీసం లక్ష చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన సంస్థలు తమ ఉద్యోగులకు మద్యం సరఫరా చేయొచ్చు. ఇందుకోసం కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ప్రత్యేక లైసెన్స్‌ను జారీ చేస్తుంది. లైసెన్స్ కోసం ఆయా సంస్థలు రూ.10లక్షలు వార్షిక రుసుము చెల్లించాలి. దాంతోపాటు మరో రూ.3 లక్షలు సెక్యూరిటీ మొత్తంగా చెల్లించాలి. అలానే, సంస్థలో క్యాంటిన్ కోసం రెండు వేల చదరపు అడుగుల స్థలం కేటాయించాలి. నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన సంస్థల వద్ద ఎలాంటి రద్దీ ఉండకూడదు. కలెక్టర్, ఎక్సైజ్, ఐటి కమిషనర్ల అనుమతితో లైసెన్స్ మంజూరు చేస్తారు.

# సిఎం ఎవరు?

>> బలపరచడంలో కీలక పాత్ర పోషించారని తెలుపుతూ తీర్మానం చేశారు. కాగా, ఎట్టకేలకు కర్ణాటక సిఎం పంచాయతీ ఢిల్లీకి చేరుకుంది. సిఎం ఎవరు కావాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకోనుంది. ఈ మేరకు సిఎం రేసులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని అధిష్ఠానం ఆహ్వానించింది. అక్కడ వారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలువనున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం వారు ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. కాగా, ఈనెల 18న (గురువారం)కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. కొత్త ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్‌కు మిత్రులుగా ఉన్న పక్షాల నేతలందరనీ ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సోనియాగాంధీ, రాహుల్,ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయి కేబినెట్ కసరత్తును పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే... పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలతో సమావేశమైనట్లు సమాచారం.

ఫలితాలు వెలువడినప్పటి నుంచి ముఖ్యమంత్రి ఎవరా? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. సిద్ధరామయ్య, శివకుమార్ నేతల మద్దతుదారులు, అభిమానులు మాత్రం పోటాపోటీగా పోస్టర్ల వార్‌కు దిగారు. తమ నేతనే సిఎంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ డికె ఫ్యాన్స్ ఆయన ఇంటి ముందు బ్యానర్లు ఏర్పాటు చేశారు. అటు సిద్ధరాయ్య మద్దతుదారులు కూడా తమ నేతలనే సిఎంగా ప్రకటించాలని ఆయన నివాసం బయట పోస్టర్లు వేశారు. దీంతో అధిష్ఠాన నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ పోస్టర్లు,బ్యానర్లు కట్టినంత మాత్రాన వారిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయరని పేర్కొన్నారు. అధిష్ఠానమే అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని సిఎం ఎవరనేది ఖరారు చేస్తుందని వ్యాఖ్యానించారు. సిఎల్పీ సమావేశం జరుగుతున్న హోటల్ వెలుపల ఆయా వర్గాలకు అనుకూలంగా నినాదాలు చేశారు. దీంతో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. ఈ సమస్యను సావధానంగా పరిష్కరించేందుకు అధిష్ఠానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. సిఎం అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నేతలతో కూడిన పరిశీలకుల బృందాన్ని బెంగుళూరుకు పంపింది. ఇందులో మహారాష్ట్ర మాజీ సిఎం సుశీల్‌కుమార్ షిండే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ అల్వార్, ఎఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దిపక్ బబారియా ఉన్నారు. సిఎల్పీ నేత ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న షిండే బృందం ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకుంది. ఈ క్రమంలోనే సిద్ధరాయ్య,డికె శివకుమార్‌లతో కాంగ్రెస్ పరిశీలకులు ప్రత్యేకంగా పలుసార్లు భేటీ అయినట్లు సమాచారం. నిర్ణయం ఎవరికి అనుకూలంగా వచ్చినా పార్టీలో చీలిక రాకుండా మరోవర్గం వవారు సహకరించాలని వారికి నచ్చ జెప్పినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య, డికె 8సార్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. గతంలో సిఎంగా పనిచేసిన సిద్ధ రామయ్యకు మళ్లీ సిఎంగా ఛాన్స్ ఇస్తుందా? లేదంటే తన వ్యూహాలతో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చిన డికె శివకుమార్‌కు ఆవకాశం ఇస్తుందా? అనే అంశంపై ఆసక్తిగా మారింది.

**సింగిల్ లైన్ తీర్మానం సిద్ధరామయ్య ప్రవేశపెట్టగా, శివకుమార్ బలపరిచారు: సూర్జేవాలా**

సిఎల్పీ లీడర్‌ను నియమించడానికి ఎఐసిసి అధ్యక్షుడికి అధికారం ఇస్తూ సింగిల్ లైన్ తీర్మానాన్ని సిద్ధరామయ్య ప్రవేశపెట్టారని, ఈ తీర్మానాన్ని 135 మంది ఎమ్మెల్యేలు సహా డికె శివకుమార్ కూడా ఏకగ్రీవంగా అమోదించినట్లు కర్ణాటక ఎఐసిసి ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా మీడియాకు తెలియజేశారు. తీర్మానం ప్రవేశపెట్టిన విషయాన్ని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలియజేశారని తెలిపారు. ప్రతి శాసనసభ్యుడి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకుని వాటిని హైకమాండ్‌కు తెలియజేయాలని ముగ్గురు సీనియర్ పరిశీలకులకు ఖర్గే ఆదేశించారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటక సిఎల్పీ సమావేశానికి తెలంగాణ పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఒక పరిశీలకుడుగా హాజరయ్యారు.

**ఎన్నో త్యాగాలు చేశా: డికె శివకుమార్**

సిద్ధరామయ్యతో తనకు ఎలాంటి విభేదాలు లేవని డికె శివకుమార్ మరోమారు స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎన్నోసార్లు త్యాగం చేసి ఆయనకు మద్దతుగా నిలిచానని తెలిపారు. సిద్ధరామయ్యకు పూర్తి సహకారం అందించినట్లు సిఎల్పీ సమావేశానికి ముందు కీలక వ్యాఖ్యలు చేశారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:14/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 425929
2nd Prize Rs.7000/- 83112
3rd Prize Rs.3500/-
01975 07954 29302 31640 31850
46238 56850 60685 70829 95907
4th Prize Rs.200/-
4473 4775 5092 5231 5701 7024 7226
7295 7553 9375
5th Prize Rs.100/-
2304 2308 4668 4749 5119 5560 7043
8433 8469 9615
6th Prize Rs.50/-
0143 1613 2898 4071 4976 6674 7931
0145 1649 2900 4132 5044 6688 8561
0370 1680 2916 4135 5049 6690 8748
0397 1748 3050 4149 5141 7014 9029
0440 1788 3181 4209 5151 7048 9062
0447 1819 3222 4217 5535 7075 9259
0507 1835 3275 4341 5578 7093 9352
0865 1842 3289 4392 5655 7268 9552
0915 1846 3507 4439 5766 7331 9619
0921 1867 3546 4445 5926 7529 9635
0969 2353 3570 4469 6047 7638
0995 2363 3665 4490 6140 7692
1013 2460 3867 4621 6158 7718
1470 2529 3900 4721 6171 7775
1502 2609 4044 4951 6512 7783

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 553376
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
03708 13580 16308 19665 42920
49941 71858 72819 79496 96672
4th Prize Rs.200/-
1268 2638 2946 4095 4726 4802 5241
5424 5617 6399
5th Prize Rs.100/-
0714 0845 1077 1231 1357 1999 2036
3034 3981 6924
6th Prize Rs.50/-
0005 1045 2495 3899 5347 7602 9134
0034 1171 2742 3951 5359 7790 9233
0112 1213 2768 4087 5375 7814 9245
0144 1302 2923 4105 5943 7941 9264
0250 1351 2951 4309 6177 7943 9460
0352 1613 2965 4312 6256 8142 9512
0430 1642 3030 4354 6532 8256 9528
0452 1722 3106 4387 6537 8591 9582
0462 1764 3128 4389 6549 8647 9829
0475 1766 3291 4411 6678 8752 9898
0585 1827 3342 4778 7141 8755
0878 1998 3463 4852 7157 8855
0882 2182 3610 4954 7165 8961
0990 2187 3759 5006 7364 9052
1044 2405 3844 5191 7601 9073

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:14/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 851825
2nd Prize Rs.7000/- 39572
3rd Prize Rs.3500/-
17881 23254 25995 29521 44048
50396 73613 87427 91200 98197
4th Prize Rs.200/-
0831 2293 4217 4614 5023 5382 5889
6963 7797 7821
5th Prize Rs.100/-
0431 1148 2103 2303 2705 3132 4063
6040 8713 9257
6th Prize Rs.50/-
0021 1629 3374 4198 5474 7329 8644
0233 1649 3407 4269 5533 7502 8768
0238 1716 3439 4323 5536 7741 8803
0332 1849 3451 4339 5553 7986 8910
0522 2028 3586 4462 5769 8077 9266
0590 2383 3607 4681 5775 8083 9804
0661 2470 3660 4721 5872 8158 9833
0830 2772 3712 4729 6061 8200 9885
1064 2837 3844 4867 6087 8257 9913
1238 2850 3877 4876 6392 8412 9984
1296 2953 3885 4905 6680 8432
1317 3016 3902 4914 6685 8467
1413 3029 4060 4982 6781 8506
1496 3102 4081 5105 6810 8519
1580 3359 4192 5380 6985 8613

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 146124
2nd Prize Rs.7000/- 84066
3rd Prize Rs.3500/-
01897 14162 21542 29084 34728
62499 74763 79012 88749 92040
4th Prize Rs.200/-
0476 2154 2890 4247 6228 6359 7303
8064 8453 8566
5th Prize Rs.100/-
0737 1619 2324 2995 4473 4711 6093
7581 8069 8198
6th Prize Rs.50/-
0186 1578 2755 4526 5984 7597 9625
0385 1653 2924 4627 6076 7620 9641
0471 1735 3089 4920 6157 7860 9669
0473 1784 3339 5064 6161 7873 9684
0481 1789 3460 5071 6171 7993 9734
0609 1823 3539 5175 6514 8029 9747
0614 1835 3648 5295 6612 8100 9815
0768 1842 3702 5377 6623 8216 9819
0918 2057 3797 5382 6777 8462 9904
0971 2244 3801 5725 6946 8579 9951
1075 2263 3940 5752 7154 8786
1087 2473 3954 5806 7165 9099
1188 2548 4002 5871 7188 9164
1263 2550 4301 5901 7358 9387
1301 2704 4328 5936 7555 9453

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:14/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 939540
2nd Prize Rs.7000/- 34659
3rd Prize Rs.3500/-
12964 21066 24764 30274 34571
41505 52954 76234 80410 92115
4th Prize Rs.200/-
0309 0342 0692 1392 2440 4197 6802
8906 9137 9145
5th Prize Rs.100/-
0558 3845 4339 5094 6035 6216 6660
7790 8140 9456
6th Prize Rs.50/-
0043 2401 3354 4361 6560 7859 9090
0057 2465 3365 4662 6580 8060 9154
0446 2472 3418 4712 6665 8091 9186
0732 2502 3495 4741 6683 8110 9294
0747 2769 3540 4917 6698 8265 9458
0752 2825 3543 5210 6766 8375 9536
0867 2841 3654 5432 7013 8477 9783
0888 2864 3744 5456 7038 8568 9854
1319 2874 3871 5474 7086 8583 9945
1389 2887 3893 5561 7222 8598 9992
1396 3013 3895 5934 7280 8664
1419 3037 3956 6164 7742 8670
1675 3070 4116 6360 7759 8915
1896 3115 4205 6361 7816 8938
1952 3216 4338 6484 7831 9056

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 316772
2nd Prize Rs.7000/- 20141
3rd Prize Rs.3500/-
08491 14354 17044 20880 45240
48113 54189 89036 96734 99609
4th Prize Rs.200/-
0672 1533 2725 4171 6606 7475 7785
8383 9254 9811
5th Prize Rs.100/-
0279 0974 1461 2076 2530 4444 4504
6854 8821 9716
6th Prize Rs.50/-
0068 1660 2877 4839 6275 7077 8625
0075 1701 2879 4920 6315 7093 8683
0123 1751 3071 4981 6377 7341 8783
0145 2045 3203 5024 6383 7435 8864
0208 2114 3253 5163 6622 7635 8992
0252 2165 3339 5173 6670 7767 9005
0738 2196 3584 5190 6817 7783 9151
0743 2315 3692 5281 6825 7905 9366
0783 2498 3824 5374 6831 7991 9607
0831 2545 3826 5604 6839 8020 9891
0857 2680 3888 5740 6847 8049
0932 2719 3905 5790 6864 8169
1047 2723 4002 5884 6872 8238
1071 2839 4381 6088 7046 8358
1111 2847 4596 6143 7051 8594

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:14/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 341189
2nd Prize Rs.7000/- 01450
3rd Prize Rs.3500/-
15985 18697 23964 27490 36162
61752 78399 83026 92364 98734
4th Prize Rs.200/-
0926 1243 1317 3345 4199 4708 7006
7227 7894 8225
5th Prize Rs.100/-
2079 2779 3811 4779 5423 6054 7847
8018 9238 9826
6th Prize Rs.50/-
0092 1499 2721 3761 5132 7157 8932
0105 1502 2741 3813 5282 7284 8987
0123 1665 2746 3854 5368 7385 9087
0129 1924 2775 3903 5549 7430 9229
0141 1926 2833 3917 5581 7606 9382
0317 1979 2997 4045 5764 7623 9417
0390 2183 3064 4069 5791 7632 9562
0543 2245 3155 4136 5801 7703 9670
0609 2392 3333 4294 5915 7781 9705
0894 2428 3407 4462 6253 7858 9836
0976 2463 3438 4733 6312 7915
0990 2487 3514 4747 6606 7988
1197 2601 3533 4754 6875 8449
1367 2707 3604 4836 7060 8889
1446 2719 3672 4876 7115 8892

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 948730
2nd Prize Rs.7000/- 65737
3rd Prize Rs.3500/-
06822 11671 29347 32872 39497
42693 49583 82581 93188 93833
4th Prize Rs.200/-
0257 0402 1722 1772 2447 2821 3564
4339 5193 6872
5th Prize Rs.100/-
0160 0397 2491 3066 4273 4440 5128
5460 5880 6999
6th Prize Rs.50/-
0282 1442 2436 3707 4938 6928 8868
0353 1552 2539 3728 4957 6951 8906
0434 1565 2741 3801 5038 7022 8954
0565 1621 2825 3846 5144 7119 9013
0626 1656 2832 4003 5217 7236 9296
0657 1707 2840 4108 5262 7329 9375
0675 1784 2961 4317 5502 7435 9663
0686 1833 3130 4381 5817 7598 9813
0719 1861 3137 4427 5829 7649 9896
0811 1929 3218 4461 6105 7691 9996
0814 1958 3353 4492 6167 7727
0845 1985 3542 4538 6340 8041
1037 2019 3594 4623 6421 8466
1177 2125 3650 4806 6511 8538
1421 2367 3703 4846 6677 8823

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:14/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 556538
2nd Prize Rs.7000/- 37411
3rd Prize Rs.3500/-
05000 05416 21863 30506 32344
34509 44471 76270 91195 91984
4th Prize Rs.200/-
0537 0736 2826 6729 6806 6896 7200
7725 9216 9320
5th Prize Rs.100/-
1722 1788 4088 5498 5852 6504 7146
7162 7663 8200
6th Prize Rs.50/-
0196 1695 2602 4795 5576 6843 8824
0209 1704 2680 4814 5582 7228 8910
0400 1762 2774 4868 5640 7386 9242
0934 1775 2872 4882 5780 7408 9258
0957 1930 2986 4935 5832 7478 9378
1073 2168 3182 4966 5846 7999 9479
1113 2220 3214 5098 5992 8138 9490
1196 2253 3294 5216 6005 8246 9544
1236 2262 3356 5294 6075 8306 9727
1352 2419 3388 5313 6111 8332 9981
1385 2479 3401 5325 6129 8344
1412 2524 3509 5347 6405 8403
1511 2544 4115 5391 6544 8469
1623 2548 4148 5417 6761 8672
1655 2591 4638 5513 6797 8823

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 435415
2nd Prize Rs.7000/- 52199
3rd Prize Rs.3500/-
00613 02186 03278 11876 12267
59438 75388 80226 90489 98635
4th Prize Rs.200/-
0334 1315 1674 2996 5779 5880 6141
8320 8546 9719
5th Prize Rs.100/-
0354 0919 1580 4138 4813 5929 6346
8291 8601 9778
6th Prize Rs.50/-
0068 1292 2721 3832 5236 6619 8984
0079 1351 2802 3934 5337 6681 9131
0108 1504 2916 4082 5474 6919 9179
0170 1851 2952 4115 5518 6991 9321
0331 2081 3036 4220 5567 7123 9461
0468 2091 3245 4222 5609 7192 9499
0472 2287 3296 4279 5680 7369 9755
0479 2322 3349 4285 5906 7422 9768
0541 2442 3360 4353 6009 7562 9787
0583 2494 3386 4511 6085 7785 9832
0734 2514 3390 4712 6097 7789
0763 2608 3405 4759 6108 7820
0931 2639 3568 4802 6190 8554
0960 2660 3587 4928 6454 8572
1220 2703 3633 5007 6495 8707

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:14/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 831616
2nd Prize Rs.7000/- 86743
3rd Prize Rs.3500/-
18627 29426 31138 42726 53304
53808 64931 75521 97144 97577
4th Prize Rs.200/-
0563 1461 1580 2341 3489 5221 5683
5815 7185 8760
5th Prize Rs.100/-
0777 2161 3804 3836 3897 7601 8036
8109 8469 9830
6th Prize Rs.50/-
0338 1945 3172 4458 5827 7193 8904
0343 1972 3545 4629 5859 7322 9086
0382 2020 3595 4674 5862 7381 9435
0403 2098 3614 4691 5919 7433 9461
0476 2247 3640 4789 6074 7500 9616
0506 2374 3644 4821 6106 7715 9656
0544 2547 3666 4876 6294 7933 9760
0693 2707 3704 5027 6311 8261 9888
0795 2766 3838 5257 6364 8362 9977
0877 2855 3927 5259 6459 8462 9983
0920 2969 4051 5267 6588 8523
0940 2986 4158 5351 6705 8540
1279 3016 4215 5540 6727 8654
1611 3083 4280 5695 6862 8809
1741 3101 4424 5754 7145 8853

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728125
2nd Prize Rs.7000/- 41780
3rd Prize Rs.3500/-
17708 28917 39534 52276 52809
63652 74742 85481 96303 96958
4th Prize Rs.200/-
1901 2645 2819 3101 4478 4717 6636
6824 8391 9302
5th Prize Rs.100/-
0162 1449 1552 1580 6903 7363 8197
8212 8325 9299
6th Prize Rs.50/-
0263 1617 3109 4360 5976 7598 9000
0532 1730 3232 4430 5985 7630 9038
0603 1822 3340 4483 6124 7704 9096
0786 1843 3477 4860 6133 7854 9107
0806 1932 3485 5013 6153 8068 9192
0869 2025 3522 5073 6161 8272 9532
0877 2059 3669 5122 6217 8382 9582
0900 2281 3699 5293 6548 8511 9802
1175 2332 3817 5348 6560 8533 9826
1182 2537 3920 5489 6639 8543 9941
1211 2679 3984 5501 6988 8585
1285 2768 4126 5723 7154 8674
1305 2792 4162 5733 7225 8743
1385 2961 4191 5930 7475 8912
1514 2984 4226 5967 7513 8929

# చంద్రబాబు ఇల్లు జప్తు!

>> అటాచ్ చేయాలని సీఐడీ ప్రభుత్వాన్ని కోరింది.దీంతో ప్రభుత్వ ఆ దిశలో చర్యలు తీసుకుంది.ఈ చర్యలన స్దానిక జడ్జికి సమాచారం అందించింది.ఈ అతిధి గృహానికి సంబంధించి గతంలోను వివాదాలు తలెత్తాయి.చట్టాన్ని అతిక్రమించి కరకట్టమీద ఇంటిని కట్టారనే అభియోగాలతో ఈ భవనానికి సంబంధించిన పలు కట్ట్టడాలను కూల్చివేసేందుకు ప్రభుత్వం సిద్దపడింది.ఈ అక్రమ కట్టడాల వలన వరద ముంపు ప్రభావం ఉంటుందని ప్రభుత్వం అప్పట్లో స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్దానం పరిధిలో ఉంది.ఈ అతిధి గృహం స్దిరాస్ది.భవన నిర్మాణ వ్యాపారంలో మంచి గుర్తింపు పొందిన వ్యాపారవేత్త లింగమనేనికి చెందింది.తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో అప్పటి సీఎం అభ్యర్ది చంద్రబాబు. పురపాలకశాఖా మంత్రి పి.నారాయణలు తమ పదవులను దుర్వినియోగం చేసి క్విడ్‌ప్రోకు పాల్పడ్డారని సీఐడీ ఆరోపించింది.వ్యాపారి లింగమనేనికి అనుకూల రీతిలో వ్యవహరించి లింగమనేని పలు అంశాల్లో సహకరించారని సీఐడీ ఆరోపించింది.వ్యాపారి లింగమనేనికి లాభం కలిగించే విధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్. అమరావతి ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్ అవకతవలకు పాల్పడి బదులుగా కరకట్టపై లింగమనేని గెస్ట్‌హౌస్ పొందారని సీఐడీ ఆరోపిస్తోంది. చట్టాలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలను.సాధారణ ఆర్దిక నియమాలను పూర్తిగా ఉల్లంఘించారంటూ విచారణలో తేలింది. తమ పదవులన ఉపయోగించికుని బంధువులకు,సని న్నిహితులకు ప్రయోజనాలు కల్పించేలా వ్యవహరించారని అభియోగాలున్నాయి,లింగమనేని ఆర్దికనేరాలు,ఆయనకు ఈ విషయంలో ప్రయోజనాన్ని ఆశించిన సహకరించిన వారికి సంబంధించి సీఐడీ ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇచ్చినట్లు సమాచారం.ఈ వ్యవహారంలో పూర్తి సాక్ష్యాధారాలు,చట్ట ప్రకారం రంగంలోకి దిగేందుకు సన్నద్దమగుతుంది.చంద్రబాబు తాను ఇప్పుడు విజయవాడలో ఉంటున్న అతిధి గృహం వ్యాపారవేత్త లింగమనేనిదని గతంలో ఈ ఇంటికి సంబంధించిన అక్రమ కట్టడాల తొలిగింపు స్వయంగా ప్రకటించారు.తనకు వ్యాపారంలో సహకరించినందుకు లింగమనేని చంద్రబాబుకు ఈ గృహాన్ని స్వచ్ఛంధంగా ఇచ్చినట్లు సీఐడీ పేర్కొంటుంది.

# మండుతున్న ఎండలు

>> జన్నారంలో 45.8 డిగ్రీలు, జగిత్యాల జిల్లా జైనాలో 45.5 డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 45.4 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా ముప్కల్‌లో 45.1 డిగ్రీలు, నల్లగొండ జిల్లా పజ్జూరులో 45 డిగ్రీలు, కొత్తగూడెం జిల్లా గరిమెల్లపాడులో 44.9 డిడ్రీలు, ములుగు జిల్లా తాడ్వాయిలో 44.8 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 44.8 డిగ్రీలు, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 44.8 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా గంగిపల్లిలో 44.8 డిగ్రీలు, నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 44.7 డిగ్రీలు వరకూ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా మరోపక్క రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 15, 16, 17 తేదీల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలియచేసింది. ప్రధానంగా రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 42 డిగ్రీల నుండి 44 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని పేర్కొంది. ఇక హైదరాబాద్, దాని చుట్టు పక్కల జిల్లాల్లో 40 డిగ్రీల నుండి 42 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. కాగా ఇప్పటికే ఎండలు దంచి కొడుతుండడంతో ఆయా ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా యంత్రాంగం, మండల అధికారులకు వాతావరణశాఖ అధికారులు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. అవసరమైతేనే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని సూచించారు.

# కాంగ్రెస్ గూటికి పొంగులేటి, జూపల్లి?

>> నుంచి బయటకు వచ్చిన నాయకుల్లో కొందరు బిజెపిలో చేరగా, ఇంకొందరు అటు,ఇటుగా ఆలోచిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బిజెపిలో చేరికలు పెరిగే పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్ మాత్రం ఉత్సాహంతో ఉంది. తమ పార్టీ నుంచి ఎవరూ బయటకు వెళ్లరని, పైగా ఇతరులు తమ వైపు వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తోంది. బిజెపి మాత్రం కర్ణాటక ఎన్నికల ఫలితాలతో తెలంగాణకు సంబంధం లేదని, ఇక్కడ అధికార పార్టీ బిఆర్ఎస్‌ను తామే గట్టిగా ఎదుర్కోగలమని చెబుతోంది. ఇప్పటికే బిఆర్ఎస్ నుంచి వచ్చి ఎటువైపు వెళ్లాలా అనే ఆలోచనలో ఉన్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎటువైపు మొగ్గుచూపుతారన్న చర్చ మొదలైంది. ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని చేర్చుకునేందుకు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపి చేరికల కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు ఖమ్మం వెళ్లి పొంగులేటి, జూపల్లిలతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించినా వారు బిజెపిలో చేరలేదు. నిర్ణయం తీసుకోవడానికి ఇంకా సమయం కావాలని చెప్పారు కూడా. ఇంతలో కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నాయకులు(రాహుల్ టీమ్) కూడా వీరిద్దరితో చర్చించారు. వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,మరికొందరు నాయకులు ఇటీవల అధికార పార్టీ నుంచి బయటకు వచ్చారు. వీరితో ఆదివారంనాడు వనపర్తిలో జూపల్లి,పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో వీరిద్దరూ తమ భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణ ఆవిర్భావం రోజైన జూన్ 2న తెలంగాణ కాంగ్రెస్ గూటికి చేరాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదీగాక ఖమ్మంలో బిజెపికి బలం లేని కారణంగా పొంగులేటి ఆ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఖమ్మంలో కాంగ్రెస్ బలంగా ఉండటం, కర్ణాటక విజయంతో రాష్ట్రంలో పుంజుకునే అవకాశం ఉండటంతో పొంగులేటి,జూపల్లి హస్తం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వారి సన్నిహితులు చెబుతున్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో వీలనైంత త్వరగా తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వారి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.



ఆదివారం బెంగళూరులో జరిగిన సిఎల్పీ సమావేశానికి హాజరైన షిండే, సిద్ధరామయ్య, డికె తదితరులు

# రాష్ట్రంలో రానున్నది రామరాజ్యం

>> తెలంగాణ ప్రభు త్వం పేరు ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మద్యం వ్యాపారం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఎంఐఎంలు ఒకటే అని అన్నారు. బిఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకోవాల్సి న సమయం వచ్చిందని తెలిపారు. భారతదేశం విశ్వగురు స్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు. ఈరోజు పాకిస్థాన్ పరిస్థితి చూడండి .. హిందూ దేవుళ్ళను నమ్మని వారి పరిస్థితి చూడండి, వాళ్ళ దుస్థితి ఎలా ఉందో చూడండి అని హితవు పలికారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెంబర్ వన్ కాబోతుంది అని పేర్కొన్నారు. మీరు ఒక్కసారి కేరళా స్టోరీ చూడాలి అని ప్రజలకు సూచించారు. హిందూ యువతలను ఉగ్రవాదులుగా ఎలా తయారు చేస్తారో చూపించారని తెలిపారు. లవ్ జిహాద్ అరికట్టేందుకు నేను ప్రయత్నం చేస్తున్నాను అని అన్నారు. ఆరువేల మదర్సాలనూ బంద్ చేయిచాం అని పేర్కొన్నారు. ఓవైసీ నన్ను చూసుకుంటా అని బెదిరించారని,వచ్చే ఏడాది మరో వెయ్యి మదర్సాలనూ మూసివేస్తా అని హెచ్చరించారు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వెళ్తాను, ఓవైసీ ఇంట్లోకి కూడా వస్తా ఏం చేస్తాడో చూడాలి అని అన్నారు. రజాకర్ రాజ్యం పోవాల్సి న అవసరం ఉంది అని పేర్కొన్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీ ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు మార్పు వస్తుందని, రామరాజ్యం వస్తుందని అస్సాంలో చెప్పానని అన్నారు.

# నెలాఖరులో ఎంసెట్ ఫలితాలు!

>> వరకు స్వీకరించనున్నారు. అటు అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతోపాటు.. ఇటు ఇంజనీరింగ్ పరీక్షలకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడానికి ఎంసెట్-2023 అధికారులు సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్ కమిటీని నియమించనున్నారు. కమిటీ నివేదిక ఆధారంగా ఫైనల్ కీని ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎంసెట్-2023 ఫలితాలను నెలాఖరు వరకు విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. శుక్రవారం ప్రారంభమైన ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎంసెట్ పరీక్షల్లో రెండు మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కావడం తప్ప ఎటువంటి సంఘటనలు జరగలేదని అధికారులు తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 95.35 శాతం మంది.. మధ్యాహ్నం సెషన్‌కు 95.36 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఆదివారం జరిగిన పరీక్షలో ఉదయం సెషన్‌లో తెలంగాణలో 96.35 శాతం ఏపీలో 92.50 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు తెలంగాణలో 96.63 శాతం మంది.. ఏపీలో 91.71 శాతం మంది హాజరయ్యారు. మొత్తంగా రెండు సెషన్‌లకు కలిపి 67,576 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 64,437 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ ప్రవేశ పరీక్షకు 1,15,332 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,06,514 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 92.35 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించి 2,05,351 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,95,275 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95,09 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా ఎంసెట్-2023 పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 3,20,683 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,01,789 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారిలో 94.11 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**15-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
ఏకాదశి రా.12-18; పూర్వాభాద్ర ఉ.09-53
వర్జ్యం రా.06-59 ల 08-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** రుణాలు చేయాల్సి వస్తుంది. భూమి/గృహం కొనుగోలు చేస్తారు.

**తుల:** మానసిక భయం ఉంటుంది. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**ధనుస్సు:** స్త్రీలకు శుభ యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**మీనం:** వాహన యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్

>> డిజిపిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి లేఖలురాస్తానని కొన్నివారా లక్రితమే ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చాక డిజిపిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన మరుసటి రోజే సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్ ఎంపిక కావడం గమనించదగ్గ అంశం.

# 3 వేలకోట్ల భారం

>> ధాన్యానికి 2,040 రూపాయలకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాగా 2021-22 యాసంగి సీజనులో తెలంగాణ నుండి బాయిల్డ్ బియ్యం సేకరణను కేంద్రం నిలిపివేసింది. కేవలం ముడి బియ్యాన్ని మాత్రమే సేకరిస్తోంది.

ముడి బియ్యం ఉత్పత్తి అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ క్వింటాల్‌పై 60 కిలోల వరకూ మాత్రమే రీయింబర్స్ మెంట్ పొందుతుంది. కేంద్రానికి రా రైస్ సరఫరా చేసిన తర్వాత ధాన్య సేకరణ, మిల్లింగ్, వ్యాట్, మార్కెట్ ఫీజులు, నిర్వహణ ఖర్చులు, గన్నీ బ్యాగ్స్, హమాలీల చార్జీలు, మండి లేబర్ చార్జీలు, ఆర్‌డీ సెస్, బియ్యం సబ్సిడీ తదితర వాటికయ్యే మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెల్లిస్తుంది. అయితే అసలు సమస్య నూకలతోనే రాష్ట్ర సర్కార్‌కు పెద్ద భారంగా తయారైంది.

# జెన్‌కో షాక్

>> ఫలితంగా దేశంలోని మొత్తం అంచనా వేసిన బొగ్గు నిల్వ (వనరు) 361411.46 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. రాష్ట్రాలు, కేటగిరీల వారీగా బొగ్గు వనరుల వివరాలు అధికారిక లెక్కల ప్రకారం ఒడిశాలో 88104.60 మిలియన్ టన్నులు, జార్ఖండ్‌లో 86660.10 మిలియన్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌లో 74191.76 మిలియన్ టన్నులు, పశ్చిమబెంగాల్‌లో 33871.25 మిలియన్ టన్నులు, మధ్యప్రదేశ్‌లో 30916.73 మిలియన్ టన్నులు, తెలంగాణలో 23034.20 మిలియన్ టన్నులు, మహారాష్ట్రలో 13220.71 మిలియన్ టన్నులు, బీహార్‌లో 4437.18 మిలియన్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌లో 4141.87 మిలియన్ టన్నులు, ఉత్తరప్రదేశ్‌లో 1061.80 మిలియన్ టన్నులు, మేఘాలయలో 576.48 మిలియన్ టన్నులు, అస్సాంలో 525.01 మిలియన్ టన్నులు, నాగాలాండ్‌లో 478.31 మిలియన్ టన్నులు, సిక్కింలో 101,23 మిలియన్ టన్నులు, అరుణాచల్‌ప్రదేశ్‌లో 90.23 మిలియన్ టన్నుల మేర బొగ్గు వనరులు అందుబాటులో ఉన్నాయి.

# వేసవి సెలవుల్లోనే పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి

**ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ తీర్మానం**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేసి.. నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశంలో జంగయ్య, చావ రవి, ఏ అశోక్ కుమార్, ఎం రవీందర్, జాడి రాజన్న, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, కొమ్ము రమేస్, ఎన్ యాదగిరి, మేడి చరణ్ దాస్, భిక్షపతి, తులసీరాం తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల జీవోపై హైకోర్టు స్టే కొనసాగుతున్నందున మొత్తం ప్రక్రియ నిలిచిపోయిందని యుఎస్‌పీసీ నేతలు తెలిపారు. పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. విద్యా సంవత్సరం అస్తవ్యస్తంగా నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళీ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంటుందని కాబట్టి.. బదిలీలపై హైకోర్టు తీర్పు వచ్చేలోగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని యుఎస్‌పీసీ డిమాండ్ చేసింది. తద్వారా ఏర్పడిన ఖాళీల నియామకాలకు నోటిఫికేషన్‌ను జారీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే 5 రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించారని.. కేంద్ర బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని యుఎస్‌పీసీ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి ఐక్యంగా ఉద్యమించడానికి యుఎస్‌పీసీ అన్ని సంఘాలతో చర్చించటానికి స్టీరింగ్ కమిటీలో తీర్మానం చేసినట్టు చావ రవి తెలిపారు.

# లండన్‌లోని అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ మ్యూజియాన్ని లండన్ పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్ సందర్శించారు. బారిష్టర్ చదువు కోసం ఇంగ్లాండు వచ్చిన అంబేద్కర్ జీవితంలోని ముఖ్యఘట్టాలను ఈ మ్యూజియంలో పొందుపరిచారు. ఎంతో ఆసక్తితో ఈ మ్యూజియాన్ని తిలకించిన మంత్రి కెటిఆర్ ఆనాడు అంబేద్కర్ నివసించిన గదిని కూడా చూశారు. హైదరాబాద్‌లో ప్రతిష్ఠించిన అంబేద్కర్ విగ్రహ నమూనాను మ్యూజియం అధికారులకు కెటిఆర్ బహుకరించారు. ఇండియన్ హై కమిషనర్‌కు అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చారు. పాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని చూపిస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అభినందిస్తూ ది ఫెడరేషన్ ఆఫ్ అంబేద్కర్ రైట్, బుద్దిస్ట్ ఆర్గనైజేషన్ యూకె అధ్యక్షులు సంతోష్‌దాస్, జాయింట్ సెక్రటరీ గౌతమ్ ఓ లేఖను మంత్రి కెటిఆర్‌కు అందించారు. అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి, జాతి నిర్మాణానికి డా.బిఆర్.అంబేద్కర్ చేసిన కృషిని కొనసాగిస్తూ తెలంగాణలో మీరు చేపట్టిన అద్భుతమైన కార్యక్రమాలకు అభినందనలు, హుస్సేన్‌సాగర్ తీరంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేయడం తెలంగాణకే యావత్ భారతదేశానికి గర్వకారణం అని వారు అన్నారు. తెలంగాణ కొత్త సచివాలయ సముదాయానికి డా.బిఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం ఆయన పట్ల మీకున్న గౌరవాన్ని తెలియజేస్తుందని సిఎం కెసిఆర్‌ను లేఖలో ప్రశంసించారు. బాబా సాహెబ్ సహకారాన్ని ఫైనల్ చేయడంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అసాధారణ ప్రయత్నాలకు ఎఫ్ఎబిఒ యూకె కూడా మంత్రి కెటిఆర్‌ను సత్కరించింది. ఎఫ్ఎబిఒ యుకె అధ్యక్షులు సంతోష్ దాస్ అమె, విలియం గౌల్డ్, క్రిస్టోఫ్ జాఫ్రెలాట్‌తో కలిసి రచించిన అంబేద్కర్ ఇన్ లండన్ పుస్తకం సంతకం కాపిని మంత్రి కెటిఆర్‌కు అందించారు. ప్రజాస్వామ్య, సంక్షేమ భారత నిర్మాణంలో డా.బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని ఈ తరానికి తెలియజేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తూ ది ఫెడరేషన్ ఆఫ్ అంబేద్కర్ రైట్, బుద్దిస్ట్ ఆర్గనైజేషన్ మంత్రి కెటిఆర్‌ను సత్కరించారు.



# కర్ణాటకకు బస్ సర్వీసులు పెంపు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** తెలంగాణ నుండి కర్నాటకకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పెరిగాయి. కర్నాటకలోని బెంగుళూరు, హుబ్లీ, దావణగెరె ప్రాంతాలకు రాష్ట్రం నుండి ఆర్టీసీ ఏసీ స్లీపర్, సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతోంది. అయితే ఆదాయాన్ని పెంచుకోవడం, రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు తాజాగా బస్సు సర్వీసుల సంఖ్యను మరింత పెంచారు. ఇప్పటికే కర్నాటకలోని పలు ప్రాంతాలకు వెళ్లే బస్సులకు మంచి ఆదరణ లభిస్తోంది. ప్రయాణికులతో ఈ బస్సులన్నీ నిండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి తగినట్లుగా కర్నాటకకు బస్సు సర్వీసులను గత నాలుగు రోజుల నుండి పెంచింది. తెలంగాణ నుండి ఉద్యోగం, వ్యాపారం రీత్యా పలువురు కర్నాటకకు ప్రయాణిస్తూంటారు. ప్రైవేటు బస్సుల్లో టికెట్ల ధరలు అధిక మొత్తంలో ఉండటంతో ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాష్ట్రం నుండి కర్నాటకకు బస్సు సర్వీసులను పెంచడం వల్ల సంస్థకు భారీగా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని యాజమాన్యం భావించడంతో అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** వచ్చే నెల నుండి ప్రారంభం కాబోతున్న వానకాలం పంటల సాగులో నకిలీ, నాసిరకం విత్తనాల ప్రవేశానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వానాకాలంలో ప్రధానంగా పత్తి, మిరప విత్తనాల్లో నకిలీ సమస్య అధికంగా ఉందని వ్యవసాయ శాఖ గుర్తించింది. తక్కువ ధరలకు నకిలీ విత్తనాలు మార్కెట్‌లో లభ్యం కావడంతో రైతులు వాటిపైనే మక్కువ చూపుతున్నారు. అంతేకాకుండా వీటి సాగులో కలుపు సమస్యను ఎదుర్కొనేందుకు గడ్డి మందు కొట్టే అవకాశం ఉండడంతోనూ పలువురు రైతులు ఆకర్షితులవుతున్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా, కాలం తీరిన విత్తనాలను తక్కువ ధరలకు అమ్మడంతో వాటినే కొనుగోలు చేసి నాటుతున్నారు. ఇటువంటి వాటిని దృష్టిలో ఉంచుకుని నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది. నకిలీ విత్తనాలపై పటిష్టమైన నిఘా పెడుతోంది. అంతేకాకుండా నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై పిడీ యాక్టును పెట్టనుంది. నకిలీ, నాసిరకం విత్తనాల నియంత్రణకు జిల్లా, మండల స్థాయిలో పోలీసు, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తాయి. రాష్ట్రంతో పాటు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుండి వచ్చే విత్తనాలు, ట్రాన్స్‌పోర్టు వాహనాలపై నిఘా ఉంచి తనిఖీ సైతం చేయనున్నాయి. వ్యాపారుల స్టాక్, లైసెన్స్, బిల్ బుక్కులు తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా చెక్ చేసి పత్రాలు లేని దుకాణాలను సీజ్ చేయనున్నాయి.

# దిగజారుతున్న పసుపు ధరలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పసుపు రైతులకు నష్టాలు తప్పడం లేదు. వర్షాలకు దిగుబడి తగ్గగా, దీనికి తగినట్లుగా ప్రస్తుతం రేట్లు కూడా తగ్గడం వల్ల రైతులకు పెట్టుబడి కూడా రావడం లేదు. వ్యాపారులు సిండికేట్ అయి ధర తగ్గించినా మార్కెట్‌లో అధికారుల నియంత్రణ సక్రమంగా లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు ధరలు రాక భారీగా నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలోని జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పసుపు పంటను సాగు చేశారు. నిజామాబాద్‌తో పాటు, జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో సాగు చేసిన రైతులు కూడా ఇదే జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు. ఈ ఏడు ప్రారంభం నుండి పసుపు అమ్మకాలు చేస్తున్నా ధర మాత్రం పెరగడం లేదు. క్వింటలు రూ. 4,500 నుండి రూ. 5.500 ల మధ్యలోనే ఎక్కువ అమ్మకాలు జరుగుతున్నాయి. జనవరి నుండి మార్కెట్‌కు పసుపు వస్తున్నా ఈ యేడాది క్వింటల్‌కు రూ. 9 వేలకుపైగా ధర ఎక్కడా రాలేదు. కొంతమంది రైతులకే క్వింటాల్‌కు రూ. 8,500 వరకూ ధర వచ్చింది. మోడల్ రేటు రూ. 6 వేలు ఉంటున్నా ఎక్కువమందికి ఆ ధర రావడంలేదు. వివిధసాకులు చెప్పి ధర తగ్గించడంతో భారీగా నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

## మహబూబ్‌నగర్‌లో యశ్వంతాపూర్.. షాద్‌నగర్‌లో చెంగల్‌పట్టు

# ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

**రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి లేఖ**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** తెలంగాణలో రైల్వే శాఖల ఆధ్వర్యంలో గణనీయమైన పురోగతి జరుగుతున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధానిగా నరేంద్రమోడీ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతుల కల్పన వేగవంతంగా జరుగుతుందన్నారు. మహబూబ్‌నగర్, షాద్‌నగర్ రైల్వేస్టేషన్‌లలో రైళ్ల స్టాప్‌కు సంబంధించి రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు ఆదివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాసారు. ఏప్రిల్ 8వ తేదీన ప్రధాని పర్యటన సందర్భంగా రూ.1410 కోట్లతో 85 కిలోమీటర్ల పొడవునా సికిందరాబాద్- మహబూబ్‌నగర్ మధ్య నిర్మించి విద్యుద్దీకరించిన డబ్లింగ్ రైలు ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన విషయాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. యశ్వంతాపూర్-హజరత్ నిజాముద్దిన్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు కాచిగూడ నుంచి బయలుదేరి కర్నూలు చేరుకునే వరకు 200 కిలోమీటర్ల మధ్యలో ఎక్కడ స్టాప్ లేదని, ఈ విషయాన్ని గుర్తుచేస్తూ మధ్యలో ఉన్న మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో ఈ రైలుకు స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. దీని ద్వారా ఢిల్లీ, బెంగళూరు వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ఈ ప్రాంత ప్రజలకు హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం ఉండబోదన్నారు. చెంగల్‌పట్టు-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలుకు షాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో స్టాప్ ఏర్పాటు చేసినట్లయితే హైదరాబాద్ సబర్బన్ ప్రాంతలలోని ప్రజలు ముఖ్యంగా తిమ్మాపూర్, కొత్తూరు, బూర్గుల తదితర ప్రాంతల ప్రజలకు సౌలభ్యంగా ఉం టుందన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే రైల్వే శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఇంత వరకు అందించిన, అందిస్తున్న అన్ని రకాల సహాయ సహకారాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా బిజెపి ఓటమే లక్ష్యం

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**హైదరాబాద్ (మలక్‌పేట), మే 14, ప్రభాతవార్త:** విధ్వంసక రాజకీయాలు చేస్తున్న బీజేపీని దేశవ్యాప్తంగా ఓడించడమే సిపిఐ లక్ష్యమని, అందుకోసం ఏప్రిల్ 15నుండి మే 15వరకు నెల రోజులు దేశంలోని అన్ని రాష్ట్రాలలోని మహానగరాలు, పట్టణాలు, గ్రామాలలో బీజేపీ హటావ్ - దేశ్ బచావ్ నినాదంతో సిపిఐ పాదయాత్రలు నిర్వహించి బీజేపీ ప్రజా వ్యతరేక, వినాశకరమైన విధానాలను ప్రజలకు వివరించి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అధికారం నుంచి దించాలని విజ్ఞప్తి చేస్తున్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె.నారాయణ వెల్లడించారు. హైదరాబాద్ మూసారాంబాగ్, ఆస్మాన్‌గఢ్, టివి టవర్, బి బ్లాక్స్, తిరుమలహిల్స్, వికె దాగే నగర్, బ్యాంకు కాలనీ తదితర బస్తీలు, కాలనీలలో ఆదివారం బీజేపీ హటావ్ - దేశ్ బచావ్ నినాదంతో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి పాదయాత్ర నిర్వహించింది. డా. కె.నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందొజు రవీంద్ర చారి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశం తోపాటు వందలాదిమంది సిపిఐ శ్రేణులు దుకాణాలు, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ బీజేపీ ప్రజా వ్యతరేక విద్వంసక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దేశమంతటా మత విషాన్ని వ్యాపింపజేస్తూ బీజేపీ పార్టీ ప్రజలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి దుస్తులు ధరించాలి అని హుకుం జారీచేస్తే ప్రజలు ఊరుకోరని కర్ణాటక మాదిరిగానే దేశమంతటా తరమికొడుతారని తెలిపారు.

కర్ణాటకలో మోడీ అమిత్‌షా లు ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహించిన బీజేపీ అవమానకరమైన ఓటమి చెందడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షాలను అణిచివేసేందుకు ఈడి, సిబిఐ, ఐటి డిపార్ట్‌మెంట్లను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ప్రధాని మోడీ తాను చేసిన హామీలన్నీ విస్మరించాడని అయన దుయ్యబట్టారు. ప్రజలను పేదరికం మరియు వెనుకబాటు నుండి బయటికి నడిపించడంలో మోడీ ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని అయన విమర్శించారు. రెండు పర్యాయాల బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ సంస్కృతి, నైతికత, ప్రజా సంస్థలు, ప్రజాస్వామ్య నిర్మాణం మరియు రాజ్యాంగ విలువలకు అపారమైన నష్టం కలిగించిందని మండిపడ్డారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యం మరియు ఫెడరలిజం యొక్క రాజ్యాంగ ఆదేశాన్ని పరిరక్షించడం కోసం ప్రగతిశీల, ప్రజాసామ్యవాదులందరు ఏకమై బీజేపీ పీడిస్తున్న వివిధ ఆర్థిక రుగ్మతల నుండి కాపాడకుండా కేవలం బీజేపీ తన విభజన విధానాలు, మతతత్వ, ఫాసిస్ట్ రాజకీయ వ్యవస్థ స్థాపనకు మార్గం సుగమం చేయడమే కోసమే పాలనా కొనసాగిస్తుందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. మోడీ ప్రభుత్వం భారీగా సంక్షేమ నిధులను తగ్గించడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అయన తెలిపారు.

బీజేపీ నియంతృత్వ పాలనా నుండి దేశాన్ని కాపాడుకోవలసిన అవసరం ఏర్పడిందని, ప్రజలు బీజేపీ తప్పిదాలను గమనించి వచ్చే ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఈ.టి.



వినాశకరమైన విధానాలు ప్రజలకు తెలిపి, చైతన్య పరిచి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించడానికి కృషి చేయాలనీ నారాయణ పిలుపునిచ్చారు. ఈ.టి. నరసింహ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తూ దాని లక్ష్యాలను సాధించడానికి చట్టాలను కూడా ఉల్లంఘించడానికి వెనుకాడని నియంతృత్వ, మెజారిటీ రాజ్యాన్ని నిర్మించడానికి బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. దేశాన్ని నరసింహ విజ్ఞప్తి చేసారు. ఈ పాదయాత్రలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. చంద్రమోహన్ గౌడ్, నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, సిపిఐ నగర నేతలు మన్నన్, గ్యార నరేష్, బైరగోని రాజు గౌడ్, మహమూద్, ఒమర్ ఖాన్, లతీఫ్, సిహెచ్. జంగయ్య, ఎండి. సలీమ్, మునీర్ పటేల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ మత, కుట్ర రాజకీయాలకు

# కర్ణాటక ఫలితాలు చెంపపెట్టు

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** బిజెపి మత రాజకీయాలు, బిఆర్ఎస్‌న కుట్ర రాజకీ యాలకు కర్ణాటక ఎన్నికలు చెంపపెట్టు అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. నప్రజలను అమాకులను చేసి, స్వార్థ రాజకీయాలకు పాల్పడితే ఇలాంటి తీర్పే వెలువడుతుందన్నారు. కులం, మతం, డబ్బు అధికాం మదంతో ప్రజాస్వామ్యాన్ని కొనలేదన్నారు. నియంత పాలనను గద్దె దించేందుకు తెలంగాణ సమాజం సైతం ఎదురుచూస్తుందన్నారు.

**షర్మిలపై కక్షతో తప్పడు ప్రచారం : గట్టు రాంచందర్‌రావు**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై కక్ష కట్టి తప్పుడున ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్ రావు మండిపడ్డారు. ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ వెంటపడుతున్నట్లు, ఐదు సీట్లు ఇస్తే చాలు అన్నట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ వార్తలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజల్లోనే ఉంటూ దాదాపు 4000కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసిందన్నారు. సిఎం కెసిఆర్ నియంతృత్వ పోకడలపై, నీతిమాలిన బిఆర్ఎస్ పాలనపై తలవంచక పనిచేస్తుందన్నారు. కానీ కొంతమంది మాత్రం తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజల కోసం నడుస్తూ, నిలుస్తూ అడగడుగునా ప్రజల కోసం వైఎస్ షర్మిల పోరాటం చేస్తుందన్నారు.

# 1.31 లక్షల మంది రైతులకు నష్టపరిహారం

## చెక్కుల రూపంలో పంపిణీ!

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** గత కొంతకాలంగా రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్రంలోని 1,30,988 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వనుంది. గత మార్చి 16వ తేదీ నుండి 21వ తేదీ వరకూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి సర్వే నివేదికను సమర్పించింది. రాష్ట్రంలో మొత్తం 1,51,545 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు సర్వేలే తేల్చింది. ఈ నేపథ్యంలో ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పంట నష్ట పరిహారం కింద 151 కోట్ల రూపాయల మేర రైతులకు పంపిణీ చేయనుంది. ఇచ్చే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేస్తోంది. పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో వేసే బదులు చెక్కుల రూపంలో ఇచ్చేందుకు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పంట దెబ్బతిన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో పరిహారాన్ని జమ చేయాలని తొలుత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే దీనిపై పలువురు ప్రజా ప్రతినిధులు పంట నష్ట పరిహారాన్ని చెక్కుల రూపంలో ఇస్తే మంచిదని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వచ్చేది ఎన్నికల రోజుల కావడంతో చెక్కుల రూపంలో పంట నష్ట పరిహారాన్ని అందించినట్లయితే ప్రజల్లో ఒకింత పబ్లిసిటీ వస్తుందని సూచించినట్లు తెలియవచ్చింది. దీంతో చెక్కుల రూపంలో పంట నష్ట పరిహారం ఇచ్చేందుకు దాదాపు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలియవచ్చింది.

# అన్నదాతకు తరుగు దరువు

## ధాన్యం కొనుగోళ్లలో దోపిడీ

## తేమ పేరుతో 10 కిలోల వరకూ కోత

## ధాన్యం సేకరణలో కొర్రీలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** అన్నదాతలు ధన్యాన్ని అమ్ముకు నేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. రైతుల అవసరం, అమాయకత్వాని ఆసరాగా చేసుకుని యదేచ్ఛగా వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో తరుగు కింద క్వింటాలుకు 8 నుండి 10 కిలోలకు పైగా తరుగు కింద కోతపెడుతున్నారు. వాస్తవానికి ధాన్యం 41 కిలోలు ఉంటే 40 కిలోలకు రైతుల ఖాతాలో డబ్బు పడాలి. కిలో ధాన్యం తరుగు కింద పోతుంది. అయితే క్వింటా ధాన్యంలో ఏకంగా 10 కిలోకు పైగా తరుగు తీస్తున్నారు. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలే బేరాల అడ్డగా మారుతున్నాయి. మరి కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్దకు లారీలు వెళ్లిన



తర్వాత తరుగు తప్పదని చెప్పడంతో చేసేది ఏమీ లేక రైతులు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీనికి తగినట్లుగా అకాల వర్షాలకు తోడు, టార్పాలిన్ల కొరతను సాకుగా చేసుకుని కొందరు మిల్లర్లు భారీగా కోత పెడుతూ రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. తూర్పారబట్టిన ధాన్యాన్ని బాగా ఎండబెట్టి తెస్తేనే తీసుకుంటామని కొర్రీలు పెడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కూడా కొనుగోలు చేసిన ధాన్యం లోడులను క్వింటాలుకు 6 నుండి 8 కేజీల వరకూ తరుగు తీస్తేనే దింపుకుంటామని చెబుతున్నట్లు రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతంలోని ఒక సహకార సంఘం నుండి సమీపంలోని మిల్లుకు ధాన్యాన్ని కేటాయింపులు జరిపారు. తేమ శాతం, కుచించిన ధాన్యం ఎక్కువగా ఉందంటూ వత్తిడి తేవడంతో పాటు, లారీలోని ధాన్నాన్ని దింపకుండా రిజెక్ట్ చేశారు. చివరకు 7 కేజీల వరకూ తరుగు తీసుకునేందుకు అంగీకరించంతో అప్పుడు రైస్‌మిల్లరు ధాన్యాన్ని అన్ లోడ్ చేసుకున్నట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. రెండు సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు ఇంకా మిల్లుల్లో ఉండడం, సీఎంఆర్‌ను తీసుకునేందుకు భారత ఆహార సంస్థ కూడా గోదాములు ఖాళీ లేవంటూ జాప్యం చేస్తుండటం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. గత నెలలో రెండు సార్లు అకాల వర్షాలు, వడగండ్ల వానాలు, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిన్నాయి. ఈ స్థితిలో పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ విధంగా భారీగా తరుగు తీయడంతో పాటు, తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుని నష్టాల పాలుకావాల్సి వస్తోందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# దేశంలోనే అతిపెద్ద అక్వేరియం



- రూ.350 కోట్లతో పిపిపి పద్ధతిలో నిర్మాణం
- గ్లోబల్ టెండర్లను ఆహ్వానించిన హెచ్ఎండిఎ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ) మరో అతిపెద్ద ప్రాజెక్టును చేపట్టబోతుంది. రూ.350కోట్లతో అతిపెద్ద టన్నెల్ అక్వేరియంను నిర్మించబోతుంది. దీనికి సంబంధించి గ్లోబల్ టెండర్‌లను హెచ్ఎండిఎ ఆహ్వానించింది. నగర శివారు ప్రాంతంలో అతిపెద్ద టన్నెల్‌ను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించబోతున్నారు. దాదాపు రూ.350కోట్ల రూపాయల నిర్మించ నున్నారు. అయితే బిడ్‌ను దక్కించుకున్న సంస్థకే డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, అపరేట్ అండ్ ట్రాన్స్ ఫర్ పద్ధతితో 30 సంవత్సరాలు పాటు ఈ ప్రాజెక్టును అప్పగించనున్నారు. ఇప్పటికే హిమాయత్‌సాగర్ సమీపంలో కొత్వాల్‌గూడ వద్ద 150 ఎకరాలలో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ఏకో పార్కును అభివృద్ధి చేస్తున్నది. అయితే ఇందులో ఐదు ఎకరాలలో భారీ టన్నెల్ అక్వేరియాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం చెన్నై మెరైన్ పార్కు, అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో ఈ తరహదా అక్వేరియంలు ఉన్నాయి. అయితే వీటిని పరిశీలించిన అధికారులు, వీటి కంటే భిన్నంగా ప్రపంచస్థాయి హంగులతో కొత్వాల్‌గూడలో ఏర్పాటు చేయనున్నారు. ఈ నెలాఖరులోగా టెండర్‌లకు గడువు విధించారు. మొదట సాంకేతిక బిడ్లను పరిశీలించిన తరువాత, ప్రైస్‌బిడ్ తెరిచి అర్హత ఉన్న సంస్థను ఎంపిక చేస్తారు. పనులు దక్కించుకున్న సంస్థ వచ్చే రెండు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు పనులను పూర్తిచేయాల్సి ఉంటుంది. అక్వేరియం 180 డిగ్రీల కోణంలో 100 మీటర్ల పొడవు 3.5 అడుగుల వెడల్పు వివిధ రకాల టన్నెళ్లు నిర్మిస్తారు. వీటి లోపలికి వెళ్లే పర్యాటకులకు సముద్రం అతర్భాగంలోకి వెళ్లిన అనుభూతి కలిగేలా తీర్చిదిద్దుతారు. సముద్రం, నదుల నుంచి తెచ్చే నీటిని నింపేందుకు మూడు వేల మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకులను ఏర్పాటు చేస్తారు. వీటిలో 1000 రకాల సముద్ర జీవులను పెంచుతారు. షార్కులు, డాల్ఫిన్లకు ప్రత్యేక ఏర్పాటు చేస్తారు. అక్వేరియం లోపల రెస్టారెంట్, డోమ్ థియేటర్, 7డి, విఆర్ థియేటర్ల ఏర్పాటు చేస్తారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర వేడుకలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు, ఇక్కడే ఒకటిరెండు రోజులు గడిపేందుకు వీలుగా సమీపంలోనే చెక్కతో కాటేజీలను నిర్మించనున్నారు. కొండ ప్రాంతం కావడంతో బంగీజంప్, ట్రెక్కింగ్ లాంటి అడ్వెంచర్ అంశాలను అదనంగా జోడించనున్నారు.

వార్త

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం.
-జనరల్ విలియం షెర్మన్

# 'డెట్ సీలింగ్' చిక్కులు!

ప్రపంచదేశాలన్నింటికీ నిధులు, విధులు ఇతరత్రా అండదండలందించే అగ్ర రాజ్యానికి ఇపుడు ఆర్థిక సంక్షోభం ఛాయలు అలుముకుంటున్నాయి. ఇతర దేశాలకు ఇబ్బడిముబ్బడిగా నిధులు అందించే పెద్దన్నకు ఇపుడు రుణపరిమితిని పెంచుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇవన్నీ సహజపరిణామాలే అయినా అమెరికా వంటి దేశానికి ఈపరిస్థితి ఎదురయితే ఇతర అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థలపై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తుంది. వీటికితోడు పెద్దన్న ఆపన్న హస్తం ఉన్న దేశాలకు మరింత గడ్డుసమస్యలు ఎదురవుతాయి. దేశ రుణభారం పెరుగుతోందని అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు హెచ్చరికలు జారీచేసింది. రుణపరపతిని కూడా 3.14 లక్షల కోట్ల డాలర్లకు పెంచనిపక్షంలో అమెరికా తీరని సంక్షోభంలో ఇరుక్కుంటుందని ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్ హెచ్చరించేసారు కూడా. అమెరికాలో ఈ తరహా సంక్షోభం తలెత్తితే ప్రపంచదేశాలపై తీవ్రస్థాయి ప్రభావం పడుతుంది. అంతర్జాతీయంగా చెలామణి కరెన్సీగా డాలర్ కొనసాగుతుండటంవల్ల ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షోభం మరింతపెరిగితే డాలరు విలువలు తగ్గి మరింత ప్రమాదకరపరిస్థితులు ఎదుర్కొనకతప్పదు. కరోనా మహమ్మారి నుంచి రికవరీ అయ్యేందుకు గడచిన రెండేళ్లుగా కృషి చేస్తూనే వస్తున్నామని, ఇపుడిపుడే కుదురుకుంటున్న దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని ఆమె హెచ్చరించారు. రుణభారం పెరుగుతుండటంవల్ల రుణాలు చెల్లింపులు, వడ్డీ చెల్లింపులు, సైనిక, ఇతర కీలకశాఖల వేతనాల చెల్లింపులు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవిధంగా చెప్పాలంటే అప్రకటిత షట్‌డౌన్‌కువెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని ఆర్థికరంగ నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. రుణపరిమితిని పెంచాలంటే ఇపుడు అమెరికా సెనేట్‌కంటే ప్రతినిధులసభలో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంది. అయితే రిపబ్లికన్ల ఆధిపత్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లును ఆమోదిస్తారా లేక ప్రతిష్టంభన కొనసాగిస్తే ప్రత్యామ్నాయ మార్గాలేమిటి అన్న అంశాలపై ఇపుడు బైడెన్ ప్రభుత్వం యోచనచేస్తోంది. ఇదేపరిస్థితిని కొనసాగిస్తే ఆర్థికరంగ మార్కెట్లు, ఆర్థిక సంస్థలు, వినియోగదారుల్లో విశ్వాసం సన్నగిల్లి ఆలోచనకు సైతం అందని విధంగా ఆర్థిక మాంద్యంవైపు దేశం వెళ్లిపోతుందని ఆదేశ ఆర్థిక మంత్రితోపాటు ఇతరత్రా ఆర్థికరంగ నిపుణులుసైతం హెచ్చరికలు చేస్తున్నారు. ఇందుకు కీలకంగా ఇపుడు జూన్ ఒకటవ తేదీలోపు బిల్లు ఆమోదం పొందనిపక్షంలో ట్రెజరీ శాఖ తనకున్న ప్రత్యేక విచక్షణాధికారాలను ఉపయోగించి కొంతమేర పొడిగించుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఆర్థికసంక్షోభం పరిస్థితులనుంచి తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. రుణచెల్లింపులు, వడ్డీ చెల్లింపులు వంటివి వాయిదా వేసుకోవచ్చు. ఇక బీమా బిల్లులు, పింఛన్ చెల్లింపులు వంటివి కూడా వాయిదా వేసుకోక తప్పనిసరి పరిస్థితులు అలుముకుంటాయి. అత్యవసర చెల్లింపులకు మాత్రమే బైడెన్ సర్కారు ఉభయసభలు అనుమతిస్తాయి. వీటన్నింటినీ పక్కనపెడితే ఇపుడు సెనేట్ ఆమోదం సులువుగానే సాధించే అవకాశం ఉన్నా ప్రతినిధుల సభలోనే బిల్లును గట్టెక్కించుకునే మార్గాలను బైడెన్ సర్కారు అన్వేషిస్తోంది. ఆ దిశగా చూస్తే బైడెన్ కేబినెట్ ఏ దిశగా అడుగులు వేస్తుందన్నది సందేహాస్పదంగా ఉంది. రిపబ్లికన్లకు నచ్చచెప్పి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను వివరిస్తే దేశ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా కొంతమేర సహకరించే అవకాశం ఉంది. అలా కాకుండా రాజకీయ ప్రయోజనాలను ఆశించి వచ్చే ఏడాది అధ్యక్ష ఎన్నికలే లక్ష్యంగా చూస్తే రిపబ్లికన్లు ఆమోదించకపోవచ్చన్న అంచనాలు కూడా లేకపోలేదు. ఆ దిశగా చూస్తే అపుడు ఆర్థికశాఖ తన విచక్షణాధికారాలను ప్రయోగించి గండంగట్టెక్కించే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. రుణపరిమితి ప్రతిష్టంభనల కారణంగానే బైడెన్ వచ్చేవారం జపాన్‌లోని హీరోషిమాలో జరిగే జి7 నేతల భేటీని కూడా వాయిదా వేసుకున్నారు. మరోసారి ఉన్నతస్థాయి రిపబ్లికన్లు, డెమొక్రాట్ నేతలతో భేటీ అయి ముందు డెట్‌సీలింగ్ పరిమితిని పెంచుకునే కసరత్తుల్లోనే ఇపుడు బైడెన్ తలమునకలై ఉన్నారు. ఇతర అభివృద్ధిచెందిన దేశాలవలే కాకుండా అమెరికా రుణపరిమితులకు నిర్దిష్టమైన మొత్తం వద్ద సీలింగ్ ఉంటుంది. ప్రభుత్వం అంతకుమించి వ్యయం చేసిన పక్షంలో ప్రజాప్రతినిధులు సమయానుకూలంగా పరిమితిని పెంచే అధికారాలుంటాయి. ఇందుకు చట్టసభల్లో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు ముందుగా ద్రవ్యోల్బణం కట్టడిచేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల ఆర్థికవ్యవస్థలు ప్రస్తుతం మెరుగ్గానే ఉన్నాయి. గడచిన ఆరునెలల క్రితం అంచనా వేసిన ప్రపంచ ఆర్థికవృద్ధి రేటుతో పోలిస్తే ఇపుడు మరికొంత మెరుగ్గానే ఉన్నందున ఈ ప్రభావం ప్రపంచదేశాలపై తక్కువగానే చూపిస్తుందన్నది ఆర్థికమంత్రి యెల్లెన్ వాదన. పెట్టుబడులు పెంచేందుకు అవకాశాలు ఎక్కువ సృష్టించాలి. ప్రస్తుత కార్యాచరణతో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగలవని జి7 దేశాల భేటీతోనే లక్ష్యం పూర్తవుతుందని అమెరికా పెద్దలు యోచిస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇపుడు చట్టసభల్లో రుణపరిమితి పెంపును ఆమోదింప చేసుకోవడమే ఇపుడు బైడెన్ సర్కారు ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రత్యేకించి రిపబ్లికన్లు బడ్జెట్‌లో కోతలు సూచించే అవకాశం ఉంది. తక్షణ చెల్లింపుల్లోను కోతను విధించే సిఫారసులు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆ దిశగా ఆలోచిస్తే బైడెన్‌కు ఇపుడు ఈ గడ్డు సమస్యనుంచి బయటపడటం తలకుమించిన భారంగానే పరిణమిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

# అటవీ చట్టాలకు తూట్లు పొడవొద్దు!

**సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొనమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసీ అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీకరించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం.**


తండ సదానందం

న్యాయం నాలుగు పాదాల మీద నడవాలి. అందరికీ సమన్యాయం జరగాలి. సామాన్యునికైనా సంపన్నునికైనా చట్టప్రకారం ఒకేవిధంగా న్యాయం జరగాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో న్యాయ వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అంటారు. కానీ అది డైలాగ్ వరకు మాత్రమే పరిమితం. వాస్తవంలోనికి తొంగి చూస్తే పూర్తి విరుద్ధంగా ఉంటుంది. సామాన్యులైన ఆదివాసీ అడవి బిడ్డలకు అన్యాయం జరిగిందని చెప్పడమే న్యాయం జరిగినట్లు హర్షాతిరేకలు వ్యక్తం చేయడం విచారకరం. అది కూడా అన్యాయం జరిగిన 16 సంవత్సరాలకు దోషులకు శిక్ష లేకుండా బాధితులకు అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించడం, ఎట్టకేలకు తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించినందుకు అడవి బిడ్డలు సంతోషంతో సర్దుకుంటున్నారు. ఎందుకంటే తమపై అత్యాచారం జరిగిందని మాకు న్యాయం చేయండి అని ఆదివాసి మహిళలు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయిస్తే కేసు కూడా ఫైల్ చేయలేదు. చట్టప్రకారం నిందితుల్ని అరెస్టు చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాల్సిన అధికారులు అసలు ఘటన జరగలేదని తెలపడం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధులు వారి పక్షాన నిలబడి పోరాడితే గాని కేసు విచారణ ప్రారంభం కాలేదు. కేసు సాక్ష్యాధారాలు లభించకుండా తత్సారం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి వెంట నడిచే వారిని బెదిరించి ప్రలోభాలకు గురిచేసి, బాధిత మహిళలను వేధింపులకు గురి చేయడం జరిగింది. అయినను ఆదివాసీ మహిళలు ధైర్యంతో న్యాయం కోసం తిరుగని చోటు ఎక్కని కోర్టు మెట్లు లేవు. న్యాయం కోసం సుదీర్ఘపోరాటం చేయడం, ఆ పోరాటంలో తుదివరకు నిలబడితే విచారణ జరిపిన ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు ఏప్రిల్ 6, 2023న వెల్లడించింది. తీర్పులో నిందితులను నిర్ధారణ చేసేందుకు సరైన ఆధారాలు లేవని నేరానికి నిందితులకు మధ్య ఉన్న సంబంధాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని దర్యాప్తు నిర్వహించిన ఇద్దరి అధికారులపై చర్య తీసుకోవాలని బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తీర్పుచెప్పింది. 2007 ఆగస్టు 20వ తేదీ తెల్లవారుజామున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో జిమాదుగుల మండలం వాకపల్లి ఆదివాసి గ్రామంలో నక్సల్స్ వ్యతిరేక పోలీసు దళం కుంబింగ్‌కు వచ్చింది. ఆ గ్రామంలోని పురుషులంతా తమ పొలాలకు పనులకు వెళ్లారు. స్త్రీలు మాత్రమే ఇండ్లల్లో ఉన్నారు. వీరిపై 13 మంది పోలీసులు దాడి చేసి 11 మంది ఆదివాసి మహిళలపై అత్యంత క్రూరంగా అత్యాచారం చేశారు. రక్షించాల్సిన రక్షకభటులే భక్షించారు. కంచే చేను మేసిన చందంగా సభ్యసమాజం తలదించుకునేలా అత్యాచారం జరగడం ఒక ఎత్తుఅయితే, పాలక అధికారవర్గాలు స్పందించకపోవడం మరో ఎత్తు. బాధ్యతాయుతమైన వ్యక్తులు కాపాడి ఆదుకోవాల్సిన వారే నేరానికి పాల్పడితే పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను శిక్షించి అమాయకపు అభంశుభం తెలియని, అబద్ధం ఎరుగని ఆదివాసీ మహిళల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన పాలకపక్షం వకాల్తా పుచ్చుకొని నేరాన్ని కప్పిపుచ్చడానికి ఎటువంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా, అత్యాచార ఆరోపణలు అవాస్తమని అసత్యమని తేలికగా కొట్టిపారేశారు. అత్యాచారాలు జరిగిన సందర్భాలలో చట్టబద్ధంగా జరపవలసిన మెడికల్ పరీక్షలకోసం ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు డిమాండ్ చేయవలసి వచ్చింది. అత్యాచారం జరిగిన 12 గంటలలోపే బాధితులకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తేనే నేర నిర్ధారణ జరుగుతుందని వైద్యశాస్త్రం వివరిస్తుండగా బాధితులైన మహిళలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించకుండా కాలయాపన చేసి నేరం రుజువు కాకుండా ఉండేందుకు ఆధారాలు లభించకుండా చేసేందుకు ప్రయత్నించడం సామాన్యులకు న్యాయం అందించాలనే



అంశంపై రాజ్యం చిత్తశుద్ధిని అర్థంచేసుకోవచ్చు. ఈ అడవి బిడ్డల సుదీర్ఘ న్యాయపోరాటం క్రమం ఒకసారి పరిశీలిస్తే 2007 ఆగస్టు 20న తెల్లవారుజామున ఈ దుశ్చర్య జరిగింది. ఆగస్టు 20, 2007 సాయంత్రం 5.30గంటలకు పాడేరు సబ్ కలెక్టర్‌గారికి 11 మంది బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. దీంతో సబ్‌కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పాడేరు పోలీసులు పీసీ 372సబ్ సెక్షన్ 4ప్రకారం, సెక్షన్ 3 సబ్‌సెక్షన్ రెండు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసునమోదు చేశారు. అదే రోజు రాత్రి 10 గంటలకు అనకాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అటునుండి విశాఖ పట్టణంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌కు తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆగస్టు 22, 2007న 21 మంది గ్రేహౌండ్స్ పోలీసులను విడివిడిగా పిలిపించి విచారణ చేశామని అత్యాచార ఘటన ఏదీ జరగలేదని, అప్పటి ఉన్నతాధికారి ప్రకటించారు. ఆగస్టు 24న బాధిత మహిళలు హైదరాబాద్‌కువెళ్లి స్వతంత్ర న్యాయ నేరపరిశోధన సంస్థతో విచారణ జరిపించాలని హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆగస్టు 28న హైకోర్టు ఆదేశాలమేరకు చోడవరంలో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు 11మంది బాధిత మహిళల వాంగ్మూలం రికార్డు చేశారు. ఆగస్టు 29న అత్యాచారం జరిగినట్లు ఆధారాలు లభించలేదని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది. ఆగస్టు 30న వాకపల్లి ఘటనపైజాతీయ మానవహక్కుల కమిషన్ జిల్లా ఎస్పీకి, రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేసింది. బాధిత మహిళల ఫిర్యాదుపై స్పందించడానికి 15 నెలలు పట్టింది. ఎన్నో పోరాటాల తర్వాత కేసు నమోదు చేశారు. 2007 నుంచి 2012 వరకు హైకోర్టులో విచారణ జరిగింది. అటు తరువాత సుప్రీంకు చేరింది. నిందితులుగా ఉన్న పోలీసులు ఈ కేసునుండి విముక్తి కల్పించాలని 2017లో సుప్రీంలో లీవ్ పిటిషన్ దాఖలుచేశారు. పోలీసుల పిటిషన్‌పై విచారణ స్వీకరించిన సుప్రీంకోర్టు 10ఏళ్లగా విచారణ గావించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులు చేసుకున్న పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. అదే విధంగా విశాఖలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో విచారణ చేయాలని ఆదేశించింది. విచారణ చేయడానికి ఆరు నెలలు అని సుప్రీంకోర్టు గడువు విధిస్తే ఏప్రిల్ 6, 2023న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తుది తీర్పునిచ్చింది. మొత్తానికి వాకపల్లి న్యాయపోరాటం గిరిపుత్రికల చేదుజ్ఞాపకం. వారి ఆత్మగౌరవ పోరాటం నోరులేని అమాయకం, అమాయకపు అడవి బిడ్డలపై జరిగిన అఘాయిత్యానికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ పేరిట లోపాలు వారి పాలిట శాపాలుగా మారిన తీరుకు ఈకేసు చక్కటిఉదాహరణ. డబ్బులేకున్నా, చదువు రాకున్నా, చట్టాలు రాజ్యాంగం తెలియకున్నా జరిగిన అన్యాయానికి న్యాయం జరిగే వరకూ పిడికెడు మంది ఆదివాసీ మహిళల సుదీర్ఘ పోరాటం సమాజానికి కనువిప్పు కావాలి. నేరం జరగడం అతి దారుణం అయితే దానిని కనుమరుగు చేయడానికి ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరించడం, నేరాన్ని నమోదు చేయడంలో పలు తప్పిదాలకుతావు ఇవ్వడం, విచారణ అధికారుల వైఫల్యంతో కేసు కొట్టి వేయడం జరిగింది. 38 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితులకు శిక్షలేకుండా బాధితులైన నిరుపేద ఆదివాసి అభాగ్యులకు అన్యాయం జరిగిందని, నష్టపరిహారం చెల్లించాలన్న తీర్పుతో 16 ఏళ్లుగా మానసికంగా కృంగిపోయి, సమాజం చేత అవహేళన అవమానాలకు, ఛీదరింపులకు, బెదిరింపులకు గురైన మహిళలకు కొంతఊరట కలిగించింది వాస్తవమే అయినప్పటికీ పూర్తి న్యాయం జరగలేదనడం నిజం. నేరమే జరగలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రచారం చేసిన వారికి ఇది సరైన జవాబు. వారి సుదీర్ఘాత్మ గౌరవ న్యాయపోరాటం తర్వాత వారికి అన్యాయం జరిగిందనడమే న్యాయమనే తీర్పు వెలువడటం ఒకవైపు అయితే నేరం నిర్ధారించబడి శిక్షను అనుభవిస్తున్న నేరస్తులకు రేమిషన్ ఇచ్చి విడుదల చేసి పూలమాలలతో స్వాగతించడం ఏ మేరకు న్యాయమో సమంజసమో ఏలికలకే తెలియాలి. దేశంలో కులాల ఆధిపత్య ఆదాయ అసమానతల అంతరాలు మాత్రమే కాకుండా న్యాయాన్ని అందుకోవడంలో విచారణ గావించడంలో కూడా అంతరాలు ఉన్నాయనడానికి చక్కటి ఉదాహరణ. ఆలస్యంగా జరిగిన న్యాయం అన్యాయంతో సమానం అన్నట్టు అది కూడా అన్యాయం జరిగిందని మాత్రమే తేల్చడం ఇంకా అన్యాయమే. సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొసమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసి అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీకరించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం. ●

> మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయాలి.
> 
> జాన్ కెనడీ

> మితంగా మాట్లాడాలి, మంచిగా మాట్లాడాలి. మనిషికి గౌరవం తెచ్చేవి ఇవే.
> 
> మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### సుప్రీం తీర్పు స్ఫూర్తిదాయకం

ఢిల్లీపాలనా వ్యవహారాలపై సుప్రీంకోర్టు బెంచ్ స్ఫూర్తిదాయకమైన తీర్పువెలువరించింది. చాన్నాళ్లుగా ఢిల్లీరాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య నలుగుతున్న వివాదానికి ముగింపు పలికింది. 2015లో కేంద్ర హోమ్‌శాఖ అక్కడి పాలనా వ్యవహారాల్ని కేంద్రమే చూస్తుందంటూ వెలువరించిన ఉత్తర్వుపై అక్కడి రాష్ట్రసర్కారు కోర్టు మెట్లెక్కింది. నేడు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికే పాలనా వ్యవహారాలపై పూర్తి అధికారముందని తీర్పు వెలువడింది. ఇది అక్కడి ఆప్ సర్కారుకి పెద్ద ఊరట. అంతేకాదు ఎన్నికలకు, ప్రజాస్వామ్యానికి విలువనిచ్చే తీర్పు ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు వారి సమ్మతితో ఎన్నికైన ప్రభుత్వానికి అందులో మంత్రులకుఆ ప్రజల తరపున అధికార దండం ఉంటుంది. ఆ దండాన్ని ప్రజల తరపున వారికి సంబంధించిన పాలనా వ్యవహారాల కోసం వినియోగించాల్సి ఉంటుంది. వాటిని అమలుచేయడానికి కార్య నిర్వాహక వ్యవస్థఉంటుంది. మంత్రివర్గం తప్పొప్పులు ఎప్పటికప్పుడు చెక్‌చేయడానికి శాసన వ్యవస్థ, ప్రజాతీర్పు కోసం ఎన్నికల వ్యవస్థ ఉన్నాయి. అమలు చేయాల్సిన కార్యనిర్వాహక వ్యవస్థలకు అలాంటి చెక్‌లు లేవు.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### కాలనీలలో భూమి తగాదాలు

ప్రభుత్వ పేదలకు పెంచిన కాలనీలలో ఇళ్లస్థలాలు పక్క ఇంటి యజమానుల చేతకబ్జాలు అక్రమకట్టడాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. న్యాయం కోసం పోలీస్ స్టేషన్, రెవెన్యూశాఖల వద్దకు వెళ్లిన న్యాయం జరగడం లేదు. భూమి కొలతలు, ఇళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, అక్రమంగా నిర్మాణాలుజరుగుతున్నాయి. పేదప్రజలు, అమాయకులు, మహిళలు, వికలాంగులు, అక్రమ కట్టడాలు నిర్మాణాల వలన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలి. పోలీసు, రెవెన్యూశాఖ ద్వారావిచారణ చేపట్టాలి. విద్యావంతుల చేత కాలనీలా అభివృద్ధి కమిటీలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పాఠశాలలపై నిఘా పెట్టాలి

వేసవి సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక నిఘానుఉంచాలి. చాలామంది ఆకతాయిలు పేకాట ఆడటానికి, మద్యం సేవించడానికి ప్రభుత్వ పాఠశాలలను అడ్డాలుగా మార్చేస్తున్నారు. అంతేకాదు పాఠశాల్లోని విలువైన సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలి. అందుకు పాఠశాలలపై నిఘా పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఇంధన పొదుపు ప్రగతికి మలుపు

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధానమూలమైన ఇంధనాన్ని ఆదాచేయాలి. ఇంధనాలుఅమూల్యమైనవి. ఆవనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరతవచ్చే ప్రమాదంఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని. వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### కోర్టు తీర్పు హర్షణీయం!

ప్రజల ప్రాథమికహక్కులకు విఘాతంకలిగించే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెం.1ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం హర్షణీయం. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కాలనుకుంటున్న పాలకుల దుష్ట ఆలోచనలకు కోర్టుతీర్పు చెంపపెట్టు అని చెప్పాలి. అయితే ఎప్పుడో జనవరిమాసంలో విచారణ ముగించి తీర్పు రిజర్వు చేసిన న్యాయస్థానం తీర్పు వెలువరించడానికి ఇంతకాలం తీసుకోవడం సామాన్యులకు అర్థంకాని అంశం. మరి ఈమధ్యకాలంలో అదేజి.ఓ.ను అడ్డంపెట్టుకొని పోలీసులు విధించిన వేధింపులకు గురైన వారికి ఎవరు జవాబుదారీ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మంత్రి తీరు సరికాదు!


విజయనగరం జిల్లాలో జూట్ మిల్లు మూతపడి 1500 మంది కార్మికులు వీధినపడ్డారు. అదేజిల్లాకు చెందిన సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రైవేట్ మిల్లు మూసివేస్తే మేము ఏం చేస్తాం అని చెప్పడం సరికాదు. మంత్రిగారు మూసివేతకు కారణాలు తెలుసుకొని పరిష్కారం ఆలోచించాలి. మిల్లు యాజమాన్యంతో మాట్లాడవలసిన కనీస బాధ్యత పాలకులది. విద్యుత్, నీటి ఛార్జీలు, పలురకాల పన్నులభారంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ఇక రాజకీయ కక్ష సాధింపుల సంగతి చెప్పనవసరం లేదు. వీధినపడిన కార్మికులు ఎలా బతకాలి? రాష్ట్రం వదిలిపోవాలి? నమ్మి ఓట్లేసి, గెలిపించినందుకు దక్కిన ఫలితంగా భావించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# విద్యార్థులపై సిలబస్ భారం తగ్గించాలి

టి.సాంబశివరావు

మన విద్యాలయాల్లో నానాటికీ ప్రాథమిక స్థాయి నుండే పసిపిల్లలపై సిలబస్ భారం పెరిగిపోతుంది. అసలే మాతృభాష కాని ఇంగ్లీష్, హిందీ భాషలకు తోడు పెరిగిపోతున్న పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక బాలలు ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయులిచ్చే హోంవర్క్‌లను విద్యావంతులైన పెద్దలు సైతం పిల్లలకు అర్థం అయ్యేటట్లు చెప్పలేని విధంగా ఉంటున్నాయి. తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోతే మరికొంత ఇబ్బంది. కొత్త కొత్త పాఠ్యాంశాలను చొప్పించే ముందు విద్యాశాఖ అధికారులు వారి మేధాస్థాయితో కాక పిల్లల స్థాయి గురించి ఆలోచించాలి. ఆడుతూపాడుతూ చదవాల్సిన పసిహృదయాలని ఒత్తిడికి గురి చేస్తే ఎలా? అసలే క్రీడామైదానాలు లేక, తోటివారితో కలిసి సాయంకాలపు వేళల్లో ఆడుకునే అవకాశం, సమయం, లభించక పులిమీద పుట్రలా స్మార్ట్‌ఫోన్ల వల్లను, చిన్నతనం నుండే వారు ఊబకాయులుగా, యాంత్రికంగా తయారవుతున్నారు. ఈ పాఠ్యాంశాలు ప్రాథమిక విద్యాస్థాయి నుండే మనదేశంలో అధికంగా ఉన్నాయి. ఉదాహరణకు నాలుగో తరగతిలో కంప్యూటర్ విజ్ఞానం గురించి టూకీగా వివరిస్తే సరిపోతుందిగాని, ఇప్పుడు పాఠ్యాంశంలో ఉన్నంత విస్తృతంగా అవసరం లేదు. కన్నుపోయేటంత కాటుక అవసరం




లేదు అంటారు పెద్దలు. నేటి ఐటి కంపెనీల అధిపతులు, సీఇవోలు, డా.అబ్దుల్‌కలాం వంటి మేధావులైనా ప్రాథమిక, మాధ్యమికస్థాయి తరువాతే తమ అభిరుచి, సామర్థ్యం మేర శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మెరుగుపరుచుకున్నారు. ఇక సామాజిక భౌగోళిక, గణితం వంటి శాస్త్రాల్లో కూడా ఎన్నో క్లిష్టమైన పాఠ్యాంశాలు ఉంటున్నాయి. అటువంటి క్లిష్టమైన హోంవర్క్‌లను చేయలేక, చేయకపోతే టీచర్‌లు ఏమంటారో నని, చదువుల్లో వెనుకబడితే పెద్దలు మందలిస్తారనో నేటి బాలలు, యువత ఒత్తిడితో ఆత్మహత్యలకు, గుండెపోటుకి గురైపోతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే తమ పిల్లలకి ధైర్యం చెప్పి ఓదార్చాలి. అందరూ ఏక సంతగ్రాహులుగా, సూక్ష్మగ్రాహులుగా ఉండరు. కొందరికి క్రీడల్లో, కళలపై మక్కువ ఉండవచ్చు. అటువైపు ప్రోత్సహించవచ్చు. తెలివైన విద్యార్థులతో పోలుస్తూ ర్యాంకులు అంటూ తమ బిడ్డలను ఒత్తిడికి, అనారోగ్యాలకు గురిచేయడం మంచిది కాదు. ఇక ప్రభుత్వం కూడా అన్ని విద్యాలయాల్లో సాయంత్రపువేళల్లో ఆటలాడుకునే అవకాశం కల్పిస్తూ ప్రాథమిక స్థాయి నుండే అవసరం లేని అర్థంకాని పాఠ్యాంశాలను వచ్చే విద్యాసంవత్సరం నుండైనా తొలగించే ఏర్పాటు చేయాలి. పిల్లలపై సిలబస్ భారం తగ్గేలా చర్యలు తీసుకోవాలి. ●

# భూతాపం భవిష్యత్తు తరాలకు శాపం!

డా. బి.మధుసూదన్ రెడ్డి

అసాధారణ అతి ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలం కొనసాగుతున్న వడగాలులు, తీవ్రమైన వాతావరణ మార్పులతో ప్రపంచ మానవాళి, ప్రాణికోటి నిప్పుల కొలిమిలో నివసించాల్సిన అగత్యం ఏర్పడుతున్నదని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ప్రతికూల మార్పులతో ప్రతి వేసవిలో దేశాల గరిష్ట ఉష్ణోగ్రతలు అస్థిరంగా, అవాంఛనీయంగా, అనారోగ్యకరంగా మారుతూనే ఉన్నాయి. భూతాపాన్ని అంచనా వేయడం హరితగృహ ప్రభావాన్ని తగ్గించడం లాంటి లక్ష్యాలను అధ్యయనం చేయడం, పరిష్కారాలు ఇవ్వడానికి పలు దేశాల మహానగరాల్లో 'చీఫ్ హీట్ ఆఫీసర్' ఉద్యోగులను నియమించాల్సిన అగత్యం ఏర్పడింది. కార్చిచ్చులు, హరికేన్లు, వరదలు లాంటి విపత్తులతో అధిక ఆస్తి, ప్రాణనష్టాలు నమోదు అవుతున్నప్పటికీ నేడు వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాడ్పులు వీచడంతో సకల ప్రాణికోటి ఉనికి ప్రమాదంలో పడనుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2030నుంచి 2050 మధ్య కాలంలో ప్రతికూల వాతావరణ మార్పులతో పోషకాహారలోపం, మలేరియా, డయేరియా, ఉష్ణోగ్రత ఒత్తిడుల కారణంగా అదనంగా 2.5 లక్షల మరణాలు నమోదు కావచ్చనే భయానక వార్తలను వెల్లడిస్తున్నారు. ఐరాస ఇంటర్ గవర్నమెంటల్ పానెల్ ఆన్ క్లైమెట్ చేంజ్ నివేదిక ప్రకారం ఇండియా, యూయస్, స్పేయిన్ లాంటి దేశాల్లో రికార్డుస్థాయిలో పాదరస మట్టాలు పైపైకి పొంగడం జరుగుతూనే ఉన్నది. వేసవికాలంలో స్పేయిన్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 47.2 డిగ్రీ సెంటిగ్రేడ్, ఇండియాలో 45.8 డిగ్రీలు చేరడం, అమెరికాలో 40 డిగ్రీలు తరుచుగా దాటడం సర్వసాధారణమైంది. ఉష్ణోగ్రతలతోపాటు వడగాల్పులు తోడై ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఆసియా ఖండంలో వడగాడ్పులు, నీటి తేమ సమస్యలతో రాజస్థాన్, గుజరాత్, యూపీ, ఢిల్లీ రాష్ట్రాల్లో పాదరస మట్టాలు పరుగులు తీయడం, వడగాలులు వీచడం చూస్తూనే ఉన్నాం. గత 122 ఏళ్లల్లో ఎన్నడూ చూడని వడగాడ్పులను మార్చి-2022లో చూశాం. గత 72 ఏళ్లలో అత్యధికంగా 09 ఏప్రిల్ 2022న ఢిల్లీలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఏప్రిల్ 1941లో ఢిల్లీలో 45.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత రికార్డుగా ఇప్పటికీ రికార్డులో ఉంది. రాజస్థాన్‌లో గరిష్టంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని గమనించాలి. అమెరికాలో వడగాలులతో యేడాది సగటున 702 మంది మరణించగా 2004-18మధ్యకాలంలో మాత్రమే 10,527 మంది వేడిగాలులకు ప్రాణాలు అర్పించారని గణాంకాలు తెలుపుతున్నాయి. 1880 నుంచి ప్రతి దశాబ్దకాలంలో భూ ఉష్ణోగ్రతలు 0.08 డిగ్రీలు పెరుగుతుండగా గత నాలుగు దశాబ్దాల్లో సగటున



0.18 డిగ్రీలు పెరగడం ప్రమాదకర భవిష్యత్తును సూచిస్తున్నది. ప్రతి యేటా మార్చి నుంచి జూన్ వరకు ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అతిశీతల చలికాలం, అత్యధిక వేసవి ఉష్ణోగ్రతలు, కరవులు, కార్చిచ్చులు, తుఫాన్లు, వరదలు లాంటి విపత్తులు అసాధారణ వాతావరణ ప్రతికూల మార్పుల వల్ల జరుగుతున్నాయని నిర్ధారణ అయింది. భూతాపంతో ఆర్కిటిక్, అంటార్కిటిక్ ధృవాల్లో మంచుకరగడంతో సముద్రమట్టాలు క్రమంగా పెరుగుతూ తీరప్రాంతాలను సముద్ర నీరు ముంచనుందని ఐపి సిసి నివేదిక వివరిస్తున్నది. 1990-2019 కాలంలో మానవ ప్రేరేపిత గ్రీన్‌హౌజ్ వాయువుల కారణంగా ఉష్ణోగ్రతలు 45శాతం పెరుగుతున్నాయని, వీటిలో కార్బన్ డై ఆక్సైడ్ మూలంగానే 36శాతం హరితగృహ ప్రభావం పెరిగిందని తెలుస్తున్నది. హరిత గృహవాయువులు పెరగడంతో ఉష్ణోగ్రతలు అధికంకావడమే కాకుండా వాతావరణం, నేల సముద్రజలాలు ప్రతికూల మార్పులను పొందుతున్నాయని గమనించాలి. 2030 నాటికి భూతాపంతో క్రమంగా మొక్కజొన్న లాంటి ధాన్యదిగుబడులు 24 శాతం వరకు తగ్గవచ్చనే కఠిన వాస్తవాన్ని వెల్లడిస్తున్నారు. ఆఫ్రికాలోని సోమాలియా, ఇథియోపియా లాంటి దేశాల్లో అత్యంత పొడిగాలుల అసాధారణ వాతావరణం నెలకొం టున్నట్లు తేలింది. ఐపిసిసి హెచ్చరిక ప్రకారం శిలాజఇంధనాల విచక్షణారహిత వినియోగం, మానవ ప్రమేయ పర్యావరణకాలుష్యాలతో వాతావరణ ప్రతికూల మార్పులతో తీవ్ర వడగాలులు వీచడం జరుగుతోంది. స్విట్జర్లాండ్‌లోని పిజోల్ మంచు కొండలు హరిత గృహ వాయువులతో 2006 నుంచి నేటివరకు 80శాతం వరకు కరిగాయని రానున్న దశాబ్దాల్లో 90శాతం వరకు కరిగిపోవడంతో 2100 వరకు సముద్ర మట్టం రెండుమీటర్లు పెరిగి 63కోట్ల జనులు తమ నేలను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుంది. ప్రపంచ దేశాలు గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రించకపోతే ప్రపంచ మానవమనుగడ ప్రశ్నార్థకం కానుం దని ఐపిసిసి హెచ్చరిస్తున్నది. భూతాపం ఇలాగే పెరిగితేరానున్న దశాబ్దాల్లో మానవ ఆవాసాలు, గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు, నగరాలు, సముద్రజలాలతో నిండనున్నాయని నైజీరియా లాంటి కొన్నిదేశాలు తమ తీరప్రాంత రాజధానులను కోల్పోనున్నాయని తెలుస్తున్నది. ప్రపంచ కార్బన్‌ఉద్గారాల్లో 30శాతం చైనా బొగ్గు ఆధార పవర్ కేంద్రాల నుండి వెలువడుతున్నాయి. 2060 నాటికి జీరోకార్బన్ ఉద్గారాల దేశంగా చైనా 2070 నాటికి ఇండియాలను మార్చుటకు చర్యలు చేపడుతున్నారు. పారిస్ అగ్రిమెంట్ సిఫార్సు ప్రకారం 2050 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని, లేని యెడల ప్రస్తుత కార్బన్ ఉద్గార రేటు ఇలాగే కొనసాగితే 2100 వరకు ఉష్ణోగ్రతలు 3-4డిగ్రీలు పెరుగుతాయని సూచిస్తున్నారు. నగరాల్లో విస్తారమైన రోడ్లు, అధిక జనాభా, వాహనాల గుంపులు, సిమెంట్ కాంక్రీట్ భవనాలు, స్టీల్‌వాడకాల వల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు ప్రభావితం అవుతున్నాయి. హరితక్షేత్రాల పెంపు, అడవుల సంరక్షణ, అడవుల నరికివేతను కట్టడిచేయడం, నగరాలను నందనవనాలుగా మార్చడం, గ్రీన్‌స్పేస్‌లను నిర్మించడం, నిర్మాణరంగంలో సానుకూల మార్పు లు చేపట్టడం, కాంక్రీట్ వాడకాన్ని తగ్గించడం, కిటికీల వైశాల్యాలు పెంచడం, కృత్రిమ మేధో ఆధారిత హీటింగ్ మేయింటెనెన్స్ లతో కనిష్ఠ శక్తిని వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని కట్టడి చేయడం, నీటి వినియోగాన్ని నియంత్రించడం, ఫ్లైఓవర్ల నిర్మా ణాలను నియంత్రించడం, నెట్-జీరో ఎనర్జీ కాలనీలను నిర్మించడం, లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

## 11 యేళ్లనాటి దాడి కేసులో..

# బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై వచ్చే నెల కోర్టులో విచారణ



**ముంబయి, మే 14:** పదకొండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ దాడి కేసులో బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీ ఖాన్, మరో ఇద్దరిపై వచ్చే నెల విచారణ జరగనున్నది. ముంబయిలోని ఓహోటల్‌లో దక్షిణాఫ్రికాకు చెందిన ఓ వ్యాపారవేత్త, అతడి మామపై దాడి జరిగిన విషయం తెలిసిందే. సెక్షన్ 325, సెక్షన్ 25కింద బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీ ఖాన్, అతడిఇద్దరు స్నేహితులు షకీల్‌లడక్, బిలాల్‌అమ్రోయిపై గతనెల 24న అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అభియోగాలు నమోదుచేశారు. ఈ కేసులో వచ్చే నెల 15 నుంచి నిందితులపై విచారణ మొదలు కానున్నదని, ఈ మేరకు వారికి కోర్టు సమన్‌లు జారీ చేసింది. 2012 ఫిబ్రవరిలో ముంబయిలోని ఫైవ్‌స్టార్ హోటల్‌లో సదరు వ్యాపారవేత్త ఇక్బాల్‌మీర్ వర్మకు నటుడు సైఫ్‌అలీఖాన్ అతడి ఇద్దరు స్నేహితులతో గొడవ జరిగింది. అయితే ఈ కేసులో ఆ ముగ్గురిని పోలీసులు అరెస్టు చేయగా, నిందితులు ఆవెంటనే బెయిల్‌పై విడుదలయ్యారు. నటుడు సైఫ్‌అలీఖాన్, అతడి స్నేహితులు తనతో గొడవ పడ్డారని, ఆ క్రమంలోనే సైఫ్‌అలీఖాన్ తన ముక్కుపై గుద్దడంలో గాయమైందని చేసిన ఫిర్యాదు మేరకు 2012 డిసెంబరు 21న చార్జిషీటు నమోదు చేశారు.

# చీటింగ్‌కేసులో దంపతులకు 12,640 యేళ్ల జైలు

## సంచలన తీర్పువెలువరించిన థాయ్ క్రిమినల్ కోర్టు

**బ్యాంకాక్, మే 14:** పొదుపుపేరుతో ప్రజలను నమ్మించి కోట్లు వసూలుచేసి చివరకు బోర్డు తిప్పేసిన ఒక జంటకు థాయిలాండ్ క్రిమినల్‌కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సింగపూర్‌స్ట్రెయిట్‌టైమ్స్ ప్రకారం పొదుపుపథకం పేరుతో ఆన్‌లైన్‌లో పోంజీస్కీంద్వారా ప్రజలను మోసం చేసినందుకుగాను దంపతుల్లో ఒక్కొక్కరికీ 12,640 సంవత్సరాలజైలుశిక్ష విధించింది. వాంటనీ తిప్పావెత్; మేతిచన్పా పాంజీ దంపతులు 2019లో ఆన్‌లైన్‌లో పోంజీ స్కీమ్‌ద్వారా మోసానికి పాల్పడ్డారు. తయ దగ్గర సొమ్ములుపెట్టుబడిపెడితే 96శాతం రిటర్నులు ఇస్తామని, స్వల్పకాలంలోనే మిలియనీర్లు కావాలంటే తమ పోంజీ పథకంలో చేరాలని ఫేస్బుక్, ఇతర సోషల్‌మీడియాల్లో ప్రచారం చేసారు. అయితే ఈస్కామ్‌లో దంపతులతోపాటు



మరో ఏడుగురు వ్యక్తులుప్రముఖ పాత్రనుపోషించారు. ఈ దంపతులు 2019 మార్చినుంచి అక్టోబరునెలమధ్యలో తమ స్కీమ్‌నిజం అని నమ్మించేలా పోంజీ పథకం గురించి తెలియజేస్తూ రకరకాల నకిలీ విడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. తమ సంస్థ నిజాయితీ గురించి ప్రజలకు తెలియజేస్తూ తరచూ నకిలీ విడియోలను ఆన్‌లైన్‌లోపోస్టుచేసేవారు.

తమకు వచ్చిన డబ్బులతో ఒక నగల దుకాణం కొన్నామంటూ రకరకాల బంగారు ఆభరణాలను ధరించి విడియోలు షేర్‌చేసారు. నగలు దుకాణం మాత్రమేకాదు నగలు కూడా నకిలీవేనని తేలింది. అది జ్యూయెలరీషాప్ కాదు ఇది ఆఫీస్‌లోని ఒకగదినే జ్యుయలరీ షాప్‌గా తయారుచేసారు. నగలషాప్ అనుకునే విధంగా నకిలీ విడియో తయారుచేసారు. దీనితో సుమారు 2500మందికిపైగా ఈ స్కీమ్‌లోచేరారు. సుమారు 51.3 మిలియన్ డాలర్లు పెట్టుబడులు వచ్చాకి ఈ దంపతులు బోర్డుతిప్పేసారు. దీనితో ఇన్వెస్టర్లు పోలీసులకు ఫిర్యాదులుచేసారు. వీరిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేసి నిందితులను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. విచారణజరిపిన థాయిలాండ్‌క్రిమినల్‌కోర్టు వీరికి 12,640 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో ఈ శిక్షను 5056 ఏళ్లకు తగ్గించింది. అయితే వాంటనీ తిప్పావెత్; మేతిచిన్పపాంజీ దంపతులు థాయిలాండ్ చట్టంప్రకారం ఒక్కొక్కరు 20 ఏళ్లమాత్రమే జైలుశిక్ష అనుభవిస్తారని తెలుస్తోంది.

# పేట్రియాట్ రక్షణ వ్యవస్థలతో రష్యా క్షిపణుల కూల్చివేత

**క్యీవ్, మే 14:** రష్యాతో యుద్ధంచేస్తోన్న ఉక్రెయిన్‌కు ఆయుధసాయం అందిస్తున్న అమెరికా ఇపుడు ఉక్రెయిన్‌కు పేట్రియాట్ అనే గగనతల రక్షణ వ్యవస్థను పంపించింది. ఈ రక్షణ వ్యవస్థను ధ్వంసంచేసేందు రష్యా తీవ్రంగా యత్నించి విఫలం అయింది. పేట్రియాట్రిక్ వ్యవస్థలపై దాడికి హైపర్‌సోనిక్ క్షిపణులనుప్రయోగించి విఫలమయింది. రష్యాప్రయోగించిన హైపర్‌షోనిక్ క్షిపణులను పేట్రియాట్‌వ్యవస్థలతో ఉక్రెయిన్ కూల్చివేసింది. అమెరికా నుంచి ఈక్షిపణి వ్యవస్థ ఉక్రెయిన్ దళాలకు అందిన కొద్ది రోజుల్లోనే విజయవంతంగా వినియోగించింది. రాజధాని క్యీవ్ వెలుపల మొహరించిన పేట్రియాట్ వ్యవస్థనుంచి వెలువడిన సంకేతాని పసిగట్టిన రష్యా సైన్యం వీటిపై కింజల్ హైపర్‌షోనిక్ క్షిపణులను గురిపెట్టిందని అమెరికా దళాలు వెల్లడించాయి. రాడార్ రాబోతున్న ముప్పును ముందుగానే గ్రహించింది. తక్షణమే ఈక్షిపణులను మైకలోవ్‌ప్రాంతంలో పేట్రియాట్ ఇంటర్‌సెప్ట్ మిసైల్స్ అడ్డగించాయి. మే 4న ఈ ఘటన జరిగిందని ఉక్రెయిన్ వైమానికదళ కమాండర్ స్వయంగాప్రకటించారు. పెంటగాన్ ప్రెస్ కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ పాట్రిక్‌రైడర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ పేట్రియాట్ వ్యవస్థతో కింజల్ క్షిపణిని అడ్డుకుందనితెలిపారు. అమెరికా సరఫరాచేసిన పేట్రియాట్‌క్షిపణులు గతనెలలో ఉక్రెయిన్‌కు చేరాయి. వీటితో తమ గగనతలం సురక్షితమని క్యీవ్ వెల్లడించింది. యుద్ధవిమానాలు, ప్రత్యర్థి క్షిపణులను లక్ష్యంగాచేసుకుని



దాడినిచేస్తాయి. ఇటీవలికాలంలో రష్యా విచక్షణారహితంగా క్షిపణులతో విరుచుకుపడి ఉక్రెయిన్‌లోని వివిధ నగరాలను ధ్వంసంచేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటిసౌకర్యాలపైనే దాడులుచేస్తోంది. పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ఇపుడు సుదూర లక్ష్యాలను గుర్తించేందుకు శక్తివంతమైన రాడార్లతో ఉంది. బాలిస్టిక్ క్షిపణులతోపాటు శక్తివంతమైన ఆయుధాలను అడ్డగించే సామర్థ్యం వీటికి ఉంది. కానీ రాడార్ సంకేతాలతో పేట్రియాట్ వ్యవస్థను శతృవులు గుర్తిస్తాయి. క్రెమ్లిన్‌ప్రతినిధి అయిన దిమిత్రి పెస్కోవ్ గతంలోనే తమకు పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ధ్వంసంలక్ష్యమని చెప్పారు. ఉక్రెయిన్‌కు అమెరికా ఒకటి, జర్మనీ మరోటి పేట్రియాట్ వ్యవస్థలను పంపించింది.



# మహారాష్ట్రలో 100% అవినీతి ప్రభుత్వం

## కర్ణాటక తరహాలోనే ఎంవిఎ భారీ విజయం ఖాయం

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్

**ముంబయి, మే 14:** కర్ణాటకలో 40శాతం కమీషన్ల ప్రభుత్వం నడిచిందని ఆరోపణలు వస్తే ప్రస్తుతం మహారాష్ట్రలో 100శాతం అవినీతి నడుస్తున్న ప్రభుత్వం కొనసాగుతోందని ఉద్ధవ్‌థాకరే శివసేన వర్గం నేత సంజయ్‌రౌత్ ప్రకటించారు. ఎంవిఎ కూటమినేత ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసిన అనంతరం సంజయ్‌రౌత్ మీడియాతోమాట్లాడారు. 11నెలల ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతిని పెంచి పోషిస్తోందని, సుప్రీంకోర్టు తీర్పు ఎంవిఎకు ఊరటనిచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిమయం అయిందని, ఖచ్చితంగా ఓటమి ఖాయం అని తెలిపారు. రానున్న రోజుల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సీట్ల వాటాలను కూడా చర్చిస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ మాత్రమే కాదని, దేశంలో మొత్తంప్రతిపక్షం విజయం సాధించినట్లయిందని సంజయ్‌రౌత్ కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపట్ల వ్యాఖ్యలుచేసారు. కర్ణాటకలో శతాధిక వర్ష పార్టీ విజయం సాధించినట్లే మహారాష్ట్రలో కూడా మహావికాస్ అగాడి భారీ మెజార్టీతో గెలుస్తుందని జోస్యం చెప్పారు.

# బిజెపి ఒత్తిళ్లు, డబ్బు ప్రభావమే నా ఓటమికి కారణం

## మాజీ సిఎం జెగదీశ్ షెట్టార్

**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్‌షెట్టార్ బిజెపినుంచి రాజీనామాచేసి కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో డబ్బులు, ఒత్తిళ్ల కారణంగానే తాను హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటమి చవిచూసానన్నారు. లింగాయత్‌లలో మంచి పలుకుబడి కలిగిన షెట్టార్ బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినాకాయ్‌పై 34 వేల ఓట్ల ఆధిక్యతతో ఓటమి చవిచూసారు. అయితే తాను బిజెపికి రాజీనామా చేసిన కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆపార్టీకి లింగాయత్ ఓటుబ్యాంకు ఎంతో సహకరించిందని, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో 20 నుంచి 25 స్థానాల్లో విజయానికి మార్గం వేసిందన్నారు. ప్రత్యర్థి ఎన్నికల్లో ఒక్కొక్కరికి రూ.500, రూ.1000 నోట్లు పంపిణీచేసారన్నారు. గడచిన ఆరు ఎన్నికల్లో తాను ఎప్పుడూ సొమ్మును వినియోగించలేదన్నారు. ఎప్పుడూ ఓటర్లకు డబ్బులు ఇవ్వలేదన్నారు. మొట్టమొదటిసారి తన నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కరెన్సీ నోట్లు ఓటర్లకు ఎరవేసారన్నారు. గడచిన వారం రోజులనుంచి కాంగ్రెస్ పార్టీ 130 నుంచి 140స్థానాల్లో గెలుస్తుందని ముందుగానే చెప్పానన్నారు. ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత



అండర్‌కరెంట్‌గా ఉందని అన్నికులాలకు చెందిన ప్రజలు కూడా తనకు ఓటువేసేందుకు కృషిచేసారన్నారు. కాంగ్రెస్, జగదీశ్‌షెట్టార్ భారీ మెజార్టీతో గెలుస్తారనే భావించామన్నారు. ఎన్నికల్లో డబ్బుపంపిణీ ఎంతో ప్రభావం చూపిస్తుందని అదే తన ఓటమికి కీలకంగా మారిందన్నారు. తనను ఓడించేందుకు బిజెపి ఎంతో శ్రమించిందని, మొత్తం నేతలందరూ జగదీశ్‌షెట్టార్‌నే టార్గెట్ చేసారని చెప్పాడు. నన్ను ఓడించాలని బిజెపిచూస్తే మొత్తం రాష్ట్రంలోనే ఓటమి పాలయిందని మాజీ సిఎం చెప్పారు. తనను కించపరిచి అవమానించినందునే తాను పార్టీకి దూరం అయినట్లు చెప్పారు. అయితే బిజెపి మాజీ సిఎం యెడియూరప్ప మాత్రం షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని చెప్పడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తామన్నామని, కేంద్ర మంత్రిని చేయాలన్న లక్ష్యంతో హైకమాండ్ ఉందని, అమిత్‌షా స్వయంగా మాట్లాడారని అన్నారు. అయినా కూడా షెట్టార్ పార్టీ మారి పోటీచేసి ఓటమి ఎదుర్కోనాల్సి వచ్చిందని గుర్తు చేసారు.

# భర్తను హత్యచేసి అతడిపైనే పుస్తకం

**వాషింగ్టన్, మే 14:** భర్తను చాలా తెలివిగా ప్లాన్ చేసి చంపేసింది. ఆ తర్వాత భర్తను కోల్పోయిన స్త్రీ ఎలా లైఫ్‌ని లీడ్ చేసేందుకు ఇబ్బంది పడిందో వివరిస్తూ ఓపుస్తకం రాసింది. తాను ఎంతగానో తన భర్తను మిస్స వుతున్నట్లు ఆ పుస్తకంలో కలరింగ్ ఇచ్చింది. ఆ పుస్తకం తనలాంటి ఆడవాళ్లకు ఓదార్పు అందిస్తుందని



చెప్పింది. అమెజాన్‌లో ఈ పుస్తకాన్ని మంచి ప్రమోషన్ ఇచ్చి మరీ సేల్స్ చేసింది. తీరా పోలీసులు అసలు నిందితుడు ఎవరో తెలుసుకుని కంగు తిన్నారు. ఈ ఘటన అమెరికా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే కౌరీ డార్టెన్ రిచిన్స్ అనే మహిళ తన భర్త ఎరిక్ చనిపోయాడంటూ ఓ రోజు రాత్రి అకస్మాత్తుగా పోలీసులకు ఫోన్ చేసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కూడా అతడు మరణించినట్లు ధృవీకరించారు. పోలీసులు కూడా సహజ మృతిగానే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోస్టుమార్టంలో ఫెంటానిల్ అనే డ్రగ్ ఓవర్ డోస్ వల్లే చనిపోయినట్లు తేలింది. దీంతో పోలీసులు చాలా రహస్యంగా ఈ కేసును విచారించడం ప్రారంభించారు. సదరు జంటకు ముగ్గురు పిల్లలుకూడా. తన భర్త మరణించిన ఒక ఏడాది తర్వాత ఓ పుస్తకాన్ని సైతం ప్రచురించింది. ఇది ప్రియనమైన వ్యక్తిని కోల్పోయిన కష్టమైన అనుభవం నుంచి పిల్లలను సున్నితంగా మార్గనిర్దేశం చేసేలా భరోసాఇచ్చే పుస్తకం అని అమెజాన్‌లో వివరణ ఇచ్చింది. ఇదిలా ఉండగా ఆ రోజు రిచన్స్ భర్త చనిపోయే రోజు రాత్రి ఆ ఇద్దరు ఇంటిలో వాలంటైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే భర్తలో చలనం లేదని, అందుకోసం రకరకాలుగా ప్రయత్నించినా ఫలితం కనిపించలేదని పోలీసు లకు కాల్ చేసింది. ఆరోజు అతను మిక్స్‌డ్ వోడ్కా డ్రింక్ తీసుకున్నాడని పోస్ట మార్టం రిపోర్టులో తేలింది. అంతకు మునుపు మూడురోజుల ముందే రిచన్స్ హైడ్రోకోడోన్ మాత్రలు కొనుగోలు చేసినట్లు తేలింది. అలాగే వైద్యుల కూడా పోస్టుమార్టంలో ఎరిక్‌అయిదు రెట్లు హైడ్రోకోడోన్ అనే ప్రాణాంతక మందులు సేవించినట్లు తెలిపారు. దీంతో పోలీసులు ఎరిక్ మరణించి ఏడాది తర్వాత పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి మరీ ఎరిక్‌ను అరెస్టు చేశారు. అంతేగాదు రిచిన్స్ తన భర్త చనిపోయిన తర్వాతరోజే తనస్నేహితులకు పెద్ద పార్టీ కూడా ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. తదితర ఆధారాలతో రిచన్స్ తన భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.



# మహారాష్ట్రలో ఇరువర్గాల ఘర్షణ ఒకరు మృతి, 8 మందికి గాయాలు

**ముంబయి, మే 14:** మహారాష్ట్రలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో ఒకరు మృతి చెందగా, 8 మంది గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు. అకోలా జిల్లాలోని ఓల్డ్‌సిటీలో ఈ ఘర్షణలు చెలరేగాయి. పరిస్థితులు మరింత దిగజారకుండ జిల్లా అధికార యంత్రాంగం ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించింది. అకోలా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందీప్ ఘఘే తెలిపారు. చనిపోయిన వ్యక్తిని 40 ఏళ్ల విశాల్ గైక్వాడ్‌గా గుర్తించారు. ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే విశాల్ రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడి దుర్మరణం చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఘర్షణ జరిగిన ఇరువర్గాలతో చనిపోయిన వ్యక్తికిఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇప్పటివరకు ఈ ఘటనతో సంబంధం ఉన్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

# నేను దేశానికి ప్రాతినిధ్యం వహించే సమయానికి నువ్వు పుట్టలేదు

## ఆర్మీ అధికారికి ఇమ్రాన్ కౌంటర్

**ఇస్లామాబాద్, మే 14:** అల్‌ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో అరెస్టయిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. ఆయనకు రెండు వారాల బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలై ఇంటికి చేరుకున్నారు. మూడు వేర్వేరు కేసుల్లో ఆయనకు తాత్కాలిక ఉపశమని లభించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అవినీతి నిరోధక సంఘం కస్టడీ నుంచి విడుదలైన తర్వాత జాతిని ఉద్దేశించి ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని పూర్తిగా గందరగోళంలో పడేయకుండా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి రావాలని ఎద్దేవా చేశారు. తన పార్టీని నాశనం చేయడానికి సైన్యం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. సైన్యం చర్యలు ఇప్పటికే దేశాన్ని విపత్తు అంచుకు తీసుకొచ్చాయని, ఇప్పటికైనా పాకిస్తాన్ తెహ్రిక్ ఇ ఇన్సాఫ్ వ్యతిరేక విధానాన్ని సమీక్షించుకోవాలని సూచించారు. అలాగే తనను కపటవేషధారి అంటూ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ మేజర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదురి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. నేను



చెప్పేది వినండి డిజి నేను ప్రపంచంలో నా దేశానికి ప్రాతినిధ్యం వహించి మంచి పేరు సంపాదించినప్పుడు మీరు ఇంకా పుట్టలేదు. కపటవేషధారి అని, ఆర్మీ వ్యతిరేకి అని మాట్లాడినందుకు మీరు సిగ్గుపడాలి. మిలిటరీ మీడియా విభాగం ఐఎస్‌పిఆర్ ఎప్పుడూ అలాంటి మాటలు చెప్పలేదని అన్నారు. మీరు రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. సొంత పార్టీ ఎందుకు పెట్టుకోకూడదు. ఇంత పనికిమాలిన ఆరోపణలు చేసే హక్కు నీకు ఎవరు ఇచ్చారు. నేను చేసినంతగా సైన్యానికి ఎవరు హాని చేయలేదని చెప్పడానికి సిగ్గు ఉందా? మీరు మమ్మల్ని చితకబాదారు. తాను ప్రధానిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ ఆర్మీ ఇమేజ్ బాగానే ఉందా? లేదా? అప్పుడు ప్రజలు సైన్యాన్ని ఇష్టపడ్డారు. ఒక ఆర్మీ చీఫ్ నాకు వెన్నుపోటు పొడిచి పాకిస్తాన్‌లోని అత్యంత అపఖ్యాతి పాలైన అవినీతిపరులను అధికారంలోకి తీసుకువచ్చినప్పుడు ప్రజలు సైన్యాన్ని విమర్శించడం ప్రారంభించారు అని ధ్వజమెత్తారు.

# రూ.24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లు స్వాధీనం



**ముంబయి, మే 14:** ముంబయిలోని ఒక గోదామునుంచి పంపిణీకి సిద్ధంగా ఉంచిన 24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లను డిఆర్ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 1.2 కోట్ల సిగరెట్లను స్వాధీనంచేసుకున్నట్లుప్రకటన జారీచేసింది. వీటిని ఇతర ప్రాంతాలకు అక్రమంగా స్మగ్లింగ్‌చేసేందుకు వీలుగా గోదాములనుంచి రవాణాకు సిద్ధంచేస్తున్న సమయంలో కీలక సమాచారం చేరడంతో డిఆర్ఐ దాడులుచేసి స్వాధీనంచేసుకుంది. ఆర్షియా ఫ్రీట్రేడ్ వేర్‌హౌసింగ్‌జోన్‌వద్ద అన్ని క్లియరెన్సులకోసం ఉంచినట్లు తేలింది. ఈ కంటైనర్‌పై సమాచారం అందినప్పటినుంచి నిరంతర నిఘాను ఉంచింది., కంటైనర్ నవ్‌షేవా పోర్టునుంచి బయలుదేరి ఒక ప్రైవేటు గోడోన్‌కు వెళ్లిందని, ఆ గోడౌన్ అర్షియా ఎఫ్‌టిడబ్ల్యుజడ్‌పరిధిలోనిదని తేల్చారు. వెంటనే గోడౌన్ వద్ద డిఆర్ఐ అధికారులు కంటైనర్‌ను పట్టుకుని మొత్తం సీజ్‌చేసారు. 40 అడుగుల కంటైనర్ మొత్తం విదేశీ తయారీ సిగరెట్లతో నిండి ఉంది. దేశంలో దిగుమతిపై వీటికి నిషేధం ఉంది. భారత ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వీటిపై ఆంక్షలు విదించినట్లు డిఆర్ఐ అధికారులు చెప్పారు. కంటైనర్‌నుంచి అన్‌లోడ్‌చేసి వాటిని క్లియరెన్స్‌చేసిన పత్రాలరూపంలో వాటిని స్మగ్లింగ్‌చేసేందుకు సిద్ధంచేసినట్లు తేలింది. ఈ గౌడోన్‌లో ఇప్పటికే అందుకు సంబంధించిన ఉత్పత్తులను సిద్ధంచేసారు. మరోచోట దాడుల్లో 13 లక్షల విదేశీ సిగరెట్లను స్వాధీనంచేసున్నారు. ఇదే సిండికేట్ వీటిని విదేశాలనుంచి దిగుమతులుచేసుకుని స్మగ్లింగ్‌చేస్తోంది. వీటిని కంపెనీకి చెందిన మరో గోడౌన్‌లో సిద్ధంచేసినట్లు డిఆర్ఐ ప్రకటన విడుదలచేసింది.

## దేశభక్తితో ఉన్నందుకు శిక్ష : సిబిఐ తనిఖీలపై సమీర్ వాంఖడే



**న్యూఢిల్లీ, మే 14:** దేశభక్తితో ఉన్నందుకు సిబిఐ దాడుల రూపంలో బహుమతి లభించిందని మాదకద్రవ్యాల నిరోధకశాఖ మాజీ అధికారి సమీర్ వాంఖడే పేర్కొన్నారు. షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ డ్రగ్స్ కేసులో అరెస్టయిన సమయంలో రూ.25 కోట్లు డిమాండ్ చేసినట్లు సమీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన నివాసంపై సిబిఐ దాడులు నిర్వహించింది. దీనిపై సమీర్ స్పందిస్తూ తన భార్యాబిడ్డలతో ఇంట్లో ఉన్నప్పుడే 18 మంది అధికారులు వచ్చి తనిఖీలు చేశారని వెల్లడించారు. 18 మంది సిబిఐ అధికారులు నా ఇంట్లో 12 గంటలపాటు తనిఖీలు చేశారు. ఆ సమయంలో నా భార్య పిల్లలు ఇక్కడే ఉన్నారు. వారికి రూ.23,000 నగదు, కొన్ని ఆస్తి పత్రాలు దొరికాయి. ఆ ఆస్తులు నేను సర్వీసులో చేరడానికి ముందే లభించాయి అని వాంఖడే పేర్కొన్నారు. ఈ దాడుల సమయంలో సిబిఐ తన భార్య క్రాంతి వదన నుంచి ఫోన్‌ను తీసుకొన్నట్లు వివరించారు. దీంతోపాటు నా సోదరి యాస్మిన్ ఇంటి నుంచి రూ.28,000, నా తండ్రి ఇంటి నుంచి రూ.28,000, నా మామయ్య ఇంటి నుంచి 1,800 రికవరీ చేశారన్నారు. ఆర్యన్‌ఖాన్ కేసులో లంచం డిమాండ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వాంఖడేతో సహా మరో ముగ్గురు అధికారులకు సంబంధించిన 29 చోట్ల సిబిఐ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలు ముంబయి, ఢిల్లీ, రాంచీ, కాన్పూర్‌లో జరిగాయి.

# నెక్స్ట్ ప్రధానిని ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయం సాధించడంతో నెక్స్ట్ ప్రధాని రాహుల్‌గాంధీ అని జోస్యం చెబుతున్నారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా. దాన్ని నిర్ణయించేది ప్రజలేనని ప్రియాంకగాంధీ వాద్రా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో రావడం మా బాధ్యతను మరింత పెంచింది. మేము కొన్ని హామీలతో ప్రజల వద్దకు వెళ్లాం, ముందు వాటిని నెరవేర్చాలన్నారు. ముందుగా ప్రజల కోసం పనిచేయాలి. ఆ తర్వాత ఏం జరుగుతుందో వారే చెబుతారని అన్నారు. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడని వాళ్లను, ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించే రాజకీయాలు ఇకపై దేశంలో పనిచేయమన్నారు. అలాంటిదే హిమాచల్‌లో కూడా చూశామని అన్నారు. కన్నడ ప్రజలు తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారాన్ని కనుగొనే వారినే కావాలనుకుంటున్నారని అన్నారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల ఫలితాలు ప్రధాని మోడీకి వ్యతిరేకమని చెప్పేందుకు సంకేతమని కాంగ్రెస్ సిద్ధరామయ్య అన్నారు. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలకు ఇది మైలురాయి అవుతుందన్నారు. బిజెపియేతర పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఓడించేలా చూస్తామని, రాహుల్ గాంధీనే నెక్స్ట్ ప్రధాని అవుతారని భావిస్తున్నా అని సిద్ధరామయ్య అన్నారు. ఈ మేరకు ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నారు. కర్ణాటకలో పేదలు క్రోనీ క్యాపిటలిస్టులను ఓడించారు. నాకు బాగా నచ్చిన విషయం ఏమిటంటే మనం ద్వేషంతో యుద్ధం చేయలేదు. ప్రేమతో ఎన్నికల్లో పోరాడామని అన్నారు. కాగా కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 సీట్లకు గాను కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకోగా, బిజెపి 66 స్థానాలు గెలుచుకుంది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 14:** ప్రపంచదేశాల్లో మహమ్మారివైరస్ ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. చిన్న దేశాల్లో అయితే ఈ ఉప వేరియంట్లు మరింతగా సతమతం చేస్తున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.74 లక్షలమందిచనిపోయారు. మరో 38,994 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6300 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లోలమంది చనిపోయారు. మరో 15,617 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.08 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,965 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితుల్లో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,187 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,611 మంది చనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,39,7823 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1272, మృతులు 3

## దేశంలో మొత్తం బాధితులు 4,49,80,674

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1272 కేసులు



నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,80,674కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,33,389మంది కోలుకోగా 15,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,770చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,328కి చేరగా, 80,18,819మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,03,223కి చేరింది. అందులో 68,27,079మంది కోలుకున్నారు. 71,893మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,739కి చేరింది. అందులో 40,47,022 మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,280కి చేరింది. అందులో 35,71,677 మంది కోలుకున్నారు. 38,075 మంది మరణించారు.



## ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఆరోగ్య తెలంగాణ కోసం వైద్యులు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(తానా) కార్యాలయాన్ని వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. వైద్యం, ఆరోగ్యం, విద్య ప్రభుత్వ ప్రధాన ఏజెండా అని, ఆ దిశలోనే ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి రాకేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవీ ప్రసాద్, వైస్‌చైర్మన్ డాక్టర్ సీహెచ్ జగన్‌మోహన్‌రావు అద్వర్యంలో వినోద్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు.



విద్యార్థులకు పట్టాలు అందచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

## 2047 నాటికి భారత్ దేశం నంబర్-1

### ఉమ్మడి ఏపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు

**పటాన్‌చెరు, మే 14, ప్రభాతవార్త:** కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తన మొదటి పట్టాల ప్రధానోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని గీతం హైద్రాబాద్ ప్రాంగణంలోని శివాజీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశం ఆర్థికంగా ప్రపంచంలోనే మొదటి, లేదా ద్వితీయ స్థానానికి చేరుకుంటుదని, భారతీయులు ప్రపంచమంతటా గొప్పవారు కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. 2047 కార్పొరేట్ గవర్నెన్స్ భారతీయుల ఆదిపత్యం చెలాయిస్తారని, పబ్లిక్ గవర్నెన్స్‌లో సైతం వారు ఆధిపత్యం వహించాలని చంద్రబాబు నాయుడు ఆకాక్షించారు. అమెరికా, ఐరోపా దేశాల్లో మధ్య తరగతి ఆదాయం ఎక్కువగా ఉన్నవారు ఉన్నారని, భవిష్యత్తులో అది భారతదేశం వైపు మళ్లనుందన్నారు. 31 శాతంగా ఉన్న భారత దేశం మధ్య తరగతి 2030 నాటికి 60 శాతానికి పెరుగుతుందని అంచనా వేశారు. 43 మంది కేపీస్పీపీ విద్యార్థులకు స్నాతకోత్సవ (పీజి) డిగ్రీలు అందుకున్నారు. గీతం అధ్యక్షులు ఎం శ్రీభరత్ పట్టభద్రులను ప్రత్యేకంగా అభినందించి ముఖ్య అతిథి చంద్రబాబునాయుడును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గీతం రిజిస్టార్ డి గుణశేఖరన్, కౌటిల్య డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, కౌటిల్య సహ వ్యస్థాపకులు ప్రతీక్ కున్వల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు

- ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- తరుగు పేరుతో క్వింటాలుకు 10 కిలోల దోపిడీ
- మొక్కజొన్నను దోచుకుంటున్న దళారులు
- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రైతుల విషయంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం కనువిప్పుకలిగేలా నిరసనలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం, తరుగు పేరు మీద క్వింటాలుకు 10కిలోల వరకు తీయడాన్ని ఆపాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తడిసిన ధాన్యం, మక్కలు కొంటామని ప్రకటనలు గుప్తిస్తున్నారే తప్ప లిఃతపూర్వక ఆదేశాలు ఇవ్వడం లేదన్నారు. మొక్కజొన్న పంట కొనుగోలు చేస్తామన్నారు. కానీ ఎక్కడా కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మొదట్లో రూ.2200 పలికిన మొక్కజొన్న ఇప్పుడు దళారులు రూ.1400 కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలుపై సరైన ఆదేశాలు ఇవ్వడం లేదన్నారు.
ఒక్క ఖమ్మం జిల్లాలోనే మొక్కజొన్న లక్షల ఎకరాల్లో సాగు అయిందన్నారు. ఇందులో 90 శాతం కౌలు రైతులే అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయి వారికి, ఆర్థిక నష్టం ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఎకరానికి రూ.10వేలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో పడిన వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయిందన్నారు. మే నెలలో వర్షాలతో చేతి కొచ్చిన పంట నష్టపోతున్నారన్నారు. వడగండ్ల వానలకు మొక్కజొన్న పంట నేల కొరిగి మొలకలు వస్తున్నాయన్నారు. యాసంగి వరి పంట 70శాతం ధాన్యం చేతికొచ్చిందన్నారు. అయినా కూడా కొనుగోలు అంతంత మాత్రమే నడుస్తుంది. ఇప్పటి వరకు 19లక్షల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, ఆరు బయట వర్షానికి తడిసి పాడువుతుందని, కొనుగోలు కాక, ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇక ట్రాక్‌షీట్ ఇవ్వకపోవడం అవినీతికి దోహదం చేయడమే అవుతుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, భావిస్తే, ట్రక్ షీట్ నకలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వకుంటే దోపిడికి ప్రభుత్వం సహకరిస్తున్నట్లే అన్నారు. ఇది అన్ని జిల్లాల్లో అన్ని కొనుగోలు కేంద్రాలలో జరుగుతుందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రతి కొనుగోలులలో కూడా ఇలానే అవినీతి జరిగిందన్నారు ఆధారాలతో సహా తామ ప్రభుత్వం దృష్టికి తీసుకునివచ్చినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు. ఆ రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. తూకం వేయగానే రైతుకు ఇచ్చిన ట్రాక్ షీట్ ఆధారంగానే డబ్బులు ఇవ్వాలన్నారు. మక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పొలం మీదనే పంట రాని రైతులకు, కోసిన పంట కొనుగోలు కేంద్రాలకు రాకుండానే నష్టపోయిన రైతులకు, పంట, తడిసి, తేమ పెరిగి, మొలకలు వచ్చిన పంటను కొనాలని, రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## టి-హాబ్‌కు నేషనల్ టెక్నాలజీ అవార్డు

### అభినందనలు తెలిపిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** టి-హబ్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నది. దేశంలోనే అత్యుత్తమైనది అయిన నేషనల్ టెక్నాలజీ అవార్డు-2023ని టీ-హబ్ సొంతం చేసుకున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి టీ-హబ్ సీఈవో శ్రీనివాసరావు ఈ అవార్డును అందు కున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. టి-హబ్ నేషనల్ టెక్నాలజీ అవార్డు-2023ని సొంతం చేసుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అవార్డు గెలుచుకున్న టి-హబ్ టీమ్‌కు అభినందనలు తెలియజేశారు. టీ-హబ్ దేశంలో అత్యుత్తమ టెక్నాలజీ ఇంక్యుబేటర్‌గా గుర్తింపు పొందినదని మంత్రి తెలిపారు. టి-హబ్‌కు జాతీయ పురస్కారం లభించడం పట్ల పరిశ్రమలు, ఐటీ శాఖల ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, టీ-హబ్ సీఈవో ఎం.శ్రీనివాస్ రావులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్టార్టప్‌లకు చేయూత నిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా టీ-హబ్,వీ-హబ్,డేటా సెంటర్, టీ-వర్క్స్ వంటి వినూత్న ఇంక్యుబేటర్లను ఏర్పరిచింది. ఇన్నోవేషన్ ఎకోసిస్టంను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాలు తోడ్పాడటంతో పాటు దేశవ్యాప్తంగా పలువురి మన్ననలు అందుకుంటున్నాయి.

## పట్టపగలు నడిరోడ్డుపై తగలబడిన కారు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), మే 14, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్ నిలయం ముందు నుంచి వెళ్తున్న ఓ కారులో అకస్మత్తుగా మంటల చెలరేగాయి. చూస్తుం డగానే కారులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన కారు యజమాని కిరణ్ బయటకు వచ్చి తప్పించుకున్నాడు. కారు ఇంజన్‌లో వేడి తాకిడికి మంటలు చెలరేగడంతో వాహన దారులు భయాందోళను గుర య్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలనుఆర్పారు. అప్పటికే కారు కాలిబూడిదైందని పోలీసులు తెలిపారు. ఈ కేసును గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పసిపిల్లలను కడతేర్చి తల్లి ఆత్మహత్యాయత్నం

- మాతృ దినోత్సవాన అమానవీయ ఘటన
- గొడవలే ఈ ఘాతుకానికి కారణం!?

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 14, ప్రభాతవార్త:** మాతృదినోత్సవం రోజు ఘోరం జరిగింది. కంటికి రెప్పలా కాపాడి పెంచిపెద్ద చేయాల్సిన తల్లే అభం శుభం తెలియని తన ఇద్దరు పసిబాలురను పాశవికంగా హత్య చేసింది. ఇంట్లో ఉన్న చిన్న నీటి టబ్‌లో పసి పిల్లల తలలను ముంచి ఊపిరాడకుండా చేసిన తర్వాత తాను గుర్తు తెలియని విషం సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. అత్త, భర్తతో చెలరేగిన వివాదం నేపథ్యం లోనే కసాయి తల్లి తన ఇద్దరు పిల్లలను హత్య చేసినట్లు తెలుస్తోంది. ఈ దారుణమైన సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లెలగూడ లలితానగర్‌లో నివసి స్తున్న శ్రీనివాస్, నేనావత్ భారతి (25)లు భార్యాభర్తలు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని కుబ్యా తాండా వీరి స్వస్థలం. 2020లో వివాహం జరిగిన వీరికి నేనావత్ విక్కీ (సంవత్సరంన్నర), లక్కీ (8 నెలలు) అనే ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం శ్రీనివాస్ దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తుండగా భారతి గృహిణిగా ఉంటున్నది. ఇదిలా ఉండగా శనివారం ఊరి నుండి శ్రీనివాస్ తల్లి వీరి వద్దకు వచ్చింది. ఇంట్లో చిన్న పిల్లాడిని ఊయలలో ఊపుతున్న అత్తకు, కోడలుకు మధ్య వివాదం చెలరేగింది. తన కొడుకును ముట్టుకోవద్దనే దానిపై స్వల్పంగా రేగిన గొడవ కాస్తా ఇద్దరు కొట్టుకునే వరకు వచ్చింది. దీంతో శ్రీనివాస్ గొడవను సద్దుమణింపజేసి తల్లిని ఊరికి పంపించేశాడు. అయితే మర్నాడు ఆదివారం ఉదయం భారతి తల్లిదండ్రులు, సోదరుడు ఇంటికి రావడంతో వారి ముందే భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత భర్త బయటకు వెళ్లిపోయాడు. అయితే భారతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇద్దరు పిల్లలను బోర్లాగా ప్లాస్టిక్ టబ్‌లో ఉన్న నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి హత్యకు పాల్పడింది. ఆ తర్వాత గుర్తు తెలియని విషం సేవించి భర్తకు ఫోన్‌చేసి విషయం చెప్పింది. దీంతో హుటాహుటిన శ్రీనివాస్ ఇంటికి చేరుకొని పిల్లలను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో భార్యను ఉస్మానియా ఆసుపత్రికి తరలించాడు. అప్పటికే పిల్లలు మృతి చెందినట్లు కొత్తపేటలోని చిన్న పిల్లలకు సంబంధించిన ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు పరీక్షించి నిర్ధారించారు. అయితే భారతి మాత్రం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ప్రస్తుతం ఆమెకు ప్రాణాపాయం లేదని అక్కడి వైద్యులు పోలీసులకు తెలిపారు. కాగా జరిగిన సంఘటనా ప్రాంతాన్ని శనివారం వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా క్లూస్ టీం కూడా విచారణ చేసింది. కాగా హత్యకేసులు, ఆత్మహత్యా యత్నం కేసును నమోదు చేసుకొని మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా భర్తను, అత్తను, తల్లిదండ్రులు, సోదరునితో పాటు స్థానికులను పోలీసులు విచారిస్తున్నారు. అయితే మాతృ దినోత్సవం రోజే ఇద్దరు పసి బాలురను కన్న తల్లే పొట్టనపెట్టుకోవడంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


భర్తతో భారతి (ఫైల్)

## నేటి నుంచి 30వ తేదీ వరకు

## ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు

### జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభం

### కొనసాగుతున్న ప్రైవేటు

### జూనియర్ కాలేజీల గుర్తింపు ప్రక్రియ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్, గురుకుల, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారు. నేటి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకోవడానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ గత శుక్రవారం జారీ చేశారు. జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించడానికి అనుమతి ఇచ్చారు. జూన్ 1 నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్టు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, కంపోజిట్ కాలేజీలు అన్ని కూడా ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఆయా కాలేజీల్లో ఎన్ని సెక్షన్లకు అనుమతి ఉంది.. ఎన్ని సీట్లకు అనుమతి ఉందనే విషయాన్ని కాలేజీ ఎంట్రన్స్‌లో స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ కూడా ఆయా కాలేజీలు ఏ ఏ కోర్సులో ఎంత మంది చేరారు.. ఇంకా ఎన్ని సీట్లు ఖాళీ ఉన్నాయో తప్పకుండా స్పష్టం చేయాలని సూచించారు. కాలేజీలు ప్రతి సెక్షన్‌లో 88 మందికి మించి అడ్మిషన్లు తీసుకోరాదని స్పష్టం చేశారు. అదనపు సెక్షన్లకు అనుమతి తీసుకున్న తరువాతనే అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించిన కాలేజీలకు పెనాల్టీలను విధించడమే కాకుండా గుర్తింపు రద్దు చేసే అవకాశాలు ఉంటాయన్నారు. అడ్మిషన్ తీసుకునే ప్రతి విద్యార్థి ఆధార్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎస్సీ-15 శాతం, ఎస్టీ-10 శాతం, బీసీ-29 శాతం, పీహెచ్‌సీ-3 శాతం, ఎన్‌సీసీ, స్పోర్ట్స్-5 శాతం, ఎక్స్‌సర్వీస్ మెన్-3 శాతం, ఈడబ్ల్యూఎస్-10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని.. 33 శాతం బాలికలకు రిజర్వేషన్లను అమలు చేయాలని పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయా కాలేజీలకు గుర్తింపు ఉందో? లేదో? చెక్ చేసుకొని చేరాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి స్పష్టం చేశారు. గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే చేరాలని సూచించారు.

#### 322 కాలేజీలకే గుర్తింపు ఇచ్చిన ఇంటర్ బోర్డు

రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ప్రతి ఏడాది ఇంటర్ బోర్డు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఏడాది కూడా ప్రస్తుతం అనుబంధ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రం వరకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 322 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపు ఇచ్చింది. రాష్ట్రంలో సుమారు 1450కి పైగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు ప్రైవేటు జూనియర్ కాలేజీల ప్రతినిధులు తెలిపారు. ఇంకా 1128 కాలేజీలకు పైగా ఇంటర్ బోర్డు అనుమతులు ఇవ్వాల్సి ఉంది.

## 'యేటా తగ్గుతున్న ఎయిడెడ్ కాలేజీలు'

### అయిదేళ్లలో 47 నుంచి 30కి తగ్గిన విద్యాసంస్థలు

### 2018లో 9577 మంది చేరగా..

### ఈ యేడాది 6682 మంది మాత్రమే

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల సంఖ్య ప్రతి ఏడాది తగ్గుతూ వస్తోంది. గత 5 సంవత్సరాల్లో 17 ఎయిడెడ్ కాలేజీలు ప్రైవేటు కాలేజీలుగా మారాయి. ఎయిడెడ్ కాలేజీలు ఉంటే.. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల మాదిరిగానే విద్యార్థులు.. ఆయా కాలేజీల్లో చేరతారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల కంటే కూడా కొన్ని ఎయిడెడ్ కాలేజీల్లో బోధన, సౌకర్యాలు బాగా ఉండే పరిస్థితులు ఉన్నాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కాలేజీల సంఖ్య తగ్గడంతో.. అందులో చేరే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతోంది. 2018-19 విద్యా సంవత్సరంలో 47 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు ఉండగా.. అదే 2022-23 విద్యా సంవత్సరం వచ్చే నాటికి రాష్ట్రంలో ఎయిడెడ్ కాలేజీల సంఖ్య 30కి పడిపోయింది. అంటే 5 ఏళ్ల కాలంలో 17 ఎయిడెడ్ కాలేజీలు కాస్త ప్రైవేటు కాలేజీలుగా మారి పోయాయి. ఎయిడెడ్ నుంచి ప్రైవేటుగా మారిపోతే ఆయా కాలేజీలు పూర్తిగా ప్రైవేటు కాలేజీలుగా మారుతాయి. దీంతో ఆయా కాలేజీల్లో ఫీజుల విషయంలోనూ.. రీయింబర్స్‌మెంట్ పొందే విషయంలోనూ ఎయిడెడ్ లాగా ఉండదు. దీంతో ఎయిడెడ్‌లో చేరేవారు వాటిలో చేరకుండా ఇతర కాలేజీల్లో చేరే పరిస్థితులు నెలకొన్నాయి. ఎయిడెడ్ కాలేజీల సంఖ్య తగ్గిపోవడంతో.. వాటిలో చేరే విద్యార్థుల సంఖ్య కూడా బాగా తగ్గిపోయింది. 2018-19 విద్యా సంవత్సరంలో 47 కాలేజీల్లో 9577 మంది విద్యార్థులు చేరగా.. అదే 2022-23 విద్యా సంవత్సరంలో 30 కాలేజీల్లో 6682 మంది విద్యార్థులకు పడిపోయింది. అంటే 17 కాలేజీలే తగ్గినప్పటికీ.. సుమారు 3వేల మంది తక్కువగా ఎయిడెడ్ కాలేజీల్లో చేరారు. 2020-21 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో పరీక్షలు లేకుండా విద్యార్థులందరినీ కరోనా నేపథ్యంలో పాస్ చేయడంతో.. ఆ ఏడాది అత్యధికంగా ఎయిడెడ్ కాలేజీల్లో 10,607 మంది విద్యార్థులు చేరారు.

#### 2018-19 నుంచి 2022-23 వరకు ఎయిడెడ్ కాలేజీలు.. విద్యార్థుల చేరికలు

2018-19 విద్యా సంవత్సరంలో 47 కాలేజీలు ఉండగా.. వాటిలో 13,825 సీట్లు ఉన్నాయి. వాటిలో 9577 మంది చేరారు. 2019-20 విద్యా సంవత్సరంలో 42 కాలేజీలు ఉండగా.. వాటిలో 13,836 సీట్లు ఉన్నాయి. వాటిలో 8917 మంది విద్యార్థులు చేరారు. 2020-21 విద్యా సంవత్సరంలో 37 ఎయిడెడ్ కాలేజీలు ఉండగా.. వాటిలో 16,095 సీట్లు ఉన్నాయి. వాటిలో 10,607 మంది చేరారు. ఇక 2021-22 విద్యా సంవత్సరంలో 33 ఎయిడెడ్ కాలేజీలు ఉండగా.. వాటిలో 13,455 సీట్లు ఉన్నాయి. అందులో 8379 మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది అంటే 2022-23లో 30 ఎయిడెడ్ కాలేజీలుండగా.. వాటిలో 11,220 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో 6682 మంది విద్యార్థులు చేరారు. 2018-19 నుంచి నేటి వరకు ప్రతి ఏడాది ఎయిడెడ్ కాలేజీల సంఖ్య తగ్గుతూ వస్తుండటంతో అందులో చేరే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతోంది.

#### ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేటుగా మార్చొద్దు

తెలంగాణ రాష్ట్రంలోని ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలుగా మార్చొద్దని ఎయిడెడ్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరుతోంది. ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలుగా మార్చితే అక్కడ పనిచేసే సిబ్బంది కంటే కూడా విద్యార్థులకు ఎక్కువ నష్టం జరుగుతుందని.. గ్రామీణ ప్రాంతాల్లో డ్రాపౌట్స్ కూడా ఉంటే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలుగా మార్చొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.



## రెజిమెంటల్ బజార్‌లో అగ్నిప్రమాదం

### అదే ఇంట్లో రూ.1.65 కోట్ల నగదు స్వాధీనం

**హైదరాబాద్ (అడ్డగుట్ట), మే 14, ప్రభాతవార్త:** సికిందరాబాద్ స్టేషన్ సమీపం రెజిమెంటల్ బజార్‌లోని ఓ ఇంట్లో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ భవనంలో ఎగిసిపడుతున్న మంటలను అర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది 3 ఫైర్ ఇంజన్లతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. ఆ ఇంట్లో ఉన్న చెక్కపెట్టెలు, పాత ఫర్నీచర్ కాలిబూడిదయ్యాయి. అగ్ని ప్రమాదం జరుగుతున్న సమయంలో చుట్టుప్రక్కల వారు భయాందోళనకు గురైయ్యారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను ఆర్పిన తరువాత అగ్నిప్రమాదం జరిగిన ఇంట్లోనే విలువైన బంగారు అభరణాలు, కోట్ల రూపాయల నగదు ఉన్నట్లు పోలీసులకు విశ్వాసనీయం సమాచారం అందింది. గోపాలపురం ఇన్‌స్పెక్టర్ సా ఈశ్వర్ గౌడ్ నేతృత్వంలో ఇంటిని తనిఖీ చేయగా ఇంట్లో రూ.1.65 కోట్ల రూపాయల హవాలా నగదు లభ్యమైంది. ఇంటి యజమాని శ్రీనివాస్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఆ వ్యక్తి ఓ ప్రముఖ కంపెనీలో డిజిఎంలో పనిచేస్తున్నాడు. అదే కంపెనీకి సంబంధించిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అని తెలిసింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఇంటి యజమాని శ్రీనివాస్ సిటీలో లేడు. ప్రమాదం తరువాత బెడ్‌రూమ్‌లో క్యాస్ ఏమైనా ఉందా లేదా అని పోలీసులు తనిఖీ చేయగా కోటి 65 లక్షల నగదు, బంగారు వెండి అభరణాలు దొరికాయి. ఈ డబ్బు హవాలా మనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీ సులు స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్‌టాక్స్ అధికారులకు అంద జేస్తామని ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌గౌడ్ తెలిపారు.

# కోటిన్నరకు చేరువలో కంటి వెలుగు పరీక్షలు

- రాష్ట్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు
- 20.69 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ




**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,42,30,576 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 20.69 లక్షల మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టిలోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతోంది. గత 12వ తేది నాటికి రాష్ట్రంలో 10,285 గ్రామ పంచాయతీ వార్డులు, 3221 మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షలు పూర్తి చేశారు. 2018 ఆగస్టు 15న తొలివిడత కంటి వెలుగు ప్రారంభించారు. మెదక్ జిల్లా మల్కాపూర్‌లలో ప్రారంభించిన ఈ కార్యక్రమాని 8 నెలల పాటు కొనసాగింది. కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం జనవరి 18న ఖమ్మంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. 74 పనిదినాల్లో ఇప్పటి వరకు 82 శాతం మందికి కంటి పరీక్షలు చేయడం జరిగింది. 100 పనిదినాల్లో రాష్ట్రంలో అందరికీ పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. కంటి వెలుగు సమయంలో ఇతర వైద్య సేవలకు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైద్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర శాఖలు సహా అందరూ ప్రజాప్రతినిధులు ఇందులో భాగుస్వామ్యం అవుతున్నారు. పర్యవేక్షణకుగాను రాష్ట్రస్థాయిలో క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రభుత్వం మానిటరింగ్ చేస్తుంది. ఇదేవిధంగా కంటివెలుగు కార్యక్రమం కొనసాగితే 2 కోట్ల మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించే అకాశం ఉన్నదనే అభిప్రాయాన్ని వైద్యాధికారులు వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం చేపట్టని కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడం గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమానిన జిల్లాలో విజయవంతంగా చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణకు రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్‌లతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్ర చంద్రశేఖరరావు అధ్వర్యంలో ముందుచూపుతో అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. అదే స్ఫూర్తితో ఆరోగ్య కుటుంబ సంక్షేమ పథకాలు అమలులో ముందున్న రాష్ట్రం ఆరోగ్యతెలంగాణగా రూపుదిద్దుకుంటున్నది.

## కాప్రా సాకేత్ కాలనీలో భారీ దొంగతనం

### పెళ్లి రిసెప్షన్‌కు వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

**హైదరాబాద్ (జవహర్‌నగర్), మే 14, ప్రభాతవార్త:** సోదరి పెళ్లి రిసెప్షన్‌కు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగలు అపహరించకుపోయిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.... కాప్రా సర్కిల్ సాకేత్ కాలనీ ఫేస్ వన్‌లోని 16 బిలో కొల్చిన రామసుబ్బ నరసింహాశాస్త్రి కుటుంబ సభ్యులతో నివాసము ఉంటున్నాడు. ఐటి ఉద్యోగిగా పనిచేస్తున్న రామసుబ్బ నరసింహాశాస్త్రిఈనెల 13న శనివారం రాత్రి తన ఇంటికి తాళం వేసి సోదరి పెళ్లి రిసెప్షన్‌కు సికింద్రాబాద్‌లోని తాజు ట్రిస్టర్‌కు వెళ్లారు. తిరిగి అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చిన శాస్త్రి ఇంటి కిటికీ గ్రిల్స్ తెరిచి ఉండడంతో ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించాడు. వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధుకుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఇంట్లోని బీరువా తెరిచి అందులోని 5 తులాల బంగారు ఆభర ణాలు, 2 కిలోల వెండి వస్తువులు, మూడు లాప్‌టాప్‌లు దొంగలు అపహరిం చుకుపోయినట్లు గుర్తించారు. పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీ లించారు. క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




పారాచూట్లను అభివృద్ధి చేస్తున్న ఆగ్రాలోని ప్రాంతం

### గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం

## ఇస్రో పారాచూట్ల అభివృద్ధి

**శ్రీహరికోట (తడ), మే 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల ప్రతిష్టాత్మక కార్యక్రమం గగన్‌యాన్ కోసం అనేక పరీక్షలు నిర్వ హిస్తున్నారు. ఇందులో భాగంగా గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం దేశీయంగా పారా చూట్లను అభివృద్ధి పరుస్తున్నారు. గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను భూసమీప కక్ష్యలోకి తీసుకెళ్లే క్యాప్సూల్ తిరిగి సురక్షితంగా రావడానికి అవసరమైన పారాచూట్ల తయారీపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఆగ్రాలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏరియల్ డెలివరి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ ప్రయోగ శాలలో ఈ పారాచూట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన పారా చూట్లపై జూలైలో బెంగళూరులోని ఇస్రో శాటిలైట్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కీలక పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే అభివృద్ధి పరిచిన పారాచూట్లకు సంబంధించి ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పారా చూట్ల యూనిట్‌ను ఆగ్రా నుంచి తరలించారు. పారాచూట్ల యూనిట్‌పై జూలైలో జరిగే తొలి పరీక్ష విజయవంతమైతే అనంతరం మరో రెండు పరీక్ష లను ఈ విధంగా పూర్తి చేస్తారు. ఆ తర్వాత మాత్రమే మొదటి మానవ రహిత మిషన్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు తెలిసింది. టెస్ట్ వెహికల్ డిమానుస్ట్రేషన్ (టివిడి-1) ఫ్లైట్ దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఒక ముఖ్య మైన మైలురాయిగా చెప్తున్నారు. పారాచూట్ వ్యవస్థలో పది పారాచూట్లు ప్రయోగ సమయంలో సీక్వెన్స్ అపెక్స్ టవర్ సెపరేషన్ తదితర కార్య క్రమంతో మొదలవుతుంది. ఇది సిబ్బంది మాడ్యూల్ పారాచూట్ కంపార్ట్‌మెంట్‌కు రక్షణ కవచంగాను, వేగాన్ని స్థిరీకరించడానికి, తగ్గించ డానికి కూడా రెండు డ్రోగ్ పారాచూట్ డిప్లాయ్‌మెంట్ కలిగి ఉంటుంది.

డ్రోగ్ పారాచూట్ విడుదలైన తర్వాత పైలెట్ పారాచూట్ వ్యవస్థలో మూడు పారాచూట్లు, ప్రధాన పారాచూట్ యొక్క మూడు పారాచూట్లు ఒక్కొక్కటిగా భూమిపైకి దిగివచ్చే సమయంలో ఉపయోగపడతాయి. సిబ్బంది మాడ్యూల్ యొక్క వేగాన్ని సురక్షిత స్థాయికి తగ్గించడానికి ఉపయోగ పడతాయి. అంటే అంతరిక్షం నుంచి తిరిగి భూమికి క్షేమంగా, భద్రంగా దిగడానికి ఇవి అత్యంత జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంది. అందుకనే ఈ పారాచూట్లలో ప్రతి దానినీ పనితీరు సంక్లిష్టమైన పరీక్ష పద్ధతుల ద్వారా తప్పనిసరిగా శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.

## వెంకన్న సేవలో కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌ఛార్జి



**తిరుమల, మే 14 ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించిందని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కునాల్‌చౌదరి తెలిపారు. స్వామివారి మహిమ, పవిత్రత అంతటి మహిమాన్వితమన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకుచేరుకున్న ఆయన విఐపి బ్రేక్ దర్శన సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.

## తెలంగాణలో రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు

# హాస్కి సంస్థ గ్రీన్ సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడానికి లండన్ పర్యటనలో ఉన్న కెటిఆర్‌తో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేసే ఇన్‌క్రెడిబుల్ హాస్కి సంస్థ ప్రతినిధులు కలిశారు. రూ.200 కోట్ల పెట్టుబడితో తెలంగాణలో పరిశ్రమ పెట్టేందుకు వారు సుముఖం వ్యక్తం చేశారు. ఇన్‌క్రెడిబుల్ హాస్కి సీఈవో కిత్ రిడ్జ్‌వే నేతృత్వంలోని బృందం... మంత్రి

### లండన్‌లో మంత్రి కెటిఆర్‌తో హాస్కి సిఇఒ నేతృత్వంలోని బృందం భేటీ

కెటిఆర్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో ఇన్‌క్రెడిబుల్ హాస్కి ఇంటర్నేషనల్ గ్రూప్, ఇన్‌క్రెడిబుల్ హాస్కి ఇండియా ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్, పొట్టు ప్యాలెట్ల తయారీ యూనిట్ ఏర్పాటుపై సంస్థ ప్రతినిధులు మంత్రి కెటిఆర్‌తో చర్చించారు. రాష్ట్రంలో నెలకొల్పబోయే ప్రతిపాదిత తయారీ యూనిట్ సంవత్సరానికి 1000 మిలియన్ టన్నుల వరకు బయో ప్యాలెట్‌లను ఉత్పత్తి చేస్తుందని వారు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో పొట్టు, పునర్వియోగ ప్లాస్టిక్ సేకరించేందుకు సహకారం కోసం రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి, తెలంగాణ ప్రభుత్వంతో పరసర్పర సహకారానికి ఇన్‌క్రెడిబుల్ హాస్కి సంస్థ అసక్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో హాస్కి సంస్థ పెట్టుబోయే ప్రతిపాదిత వెంచర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో హాస్కి ప్యాలెట్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు విధివిధానాలపై కెటిఆర్‌తో చర్చించారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై దృష్టి సారిస్తూ తెలంగాణ ప్రభుత్వంతో పనిచేసేందుకు సానుకూలంగా ఉన్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. హాస్కి సంస్థ తెలంగాణ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉందని మంత్రి కెటిఆర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌క్రెడిబుల్ హాస్కి ఇండియా సీఈఓ సికా చంద్రషేర్ బృందంతో పాటు ఐటి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధోనీపై జూనియర్ ధోనిదే పైచేయి

- చెన్నై సూపర్ కింగ్స్‌పై కెకెఆర్ విక్టరీ

**చెన్నై, మే 14 :** చెపాక్ స్టేడియంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ మెరిసింది. ఆదివారం చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన పోరులో కెకెఆర్ ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టింది. తొలుత చెన్నై జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేసిన కెకెఆర్ ఆ తర్వాత ఆ స్కోరును ఛేదించి విక్టరీని అందుకుంది. కెకెఆర్ చేతిలో 6 వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్ ఓడింది. 145 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ 18.3 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 147 పరుగులు చేసి నెగ్గింది. జూనియర్ ధోని రింకూసింగ్ మరోసారి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ నితీశ్‌రాణా చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరు 4వ వికెట్‌కు 99 పరుగులు జోడించి కెకెఆర్‌కు విజయాన్ని ఖాయం చేశారు. దీపక్ చహర్ 3 వికెట్లతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో ఓడటంతో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ బెర్తు కన్ఫర్మ్ కాలేదు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్ చెన్నై ప్లే ఆఫ్స్ సంగతి తేల్చనుంది. కష్టసాధ్యమైన పిచ్‌పై ఛేజింగ్‌కు దిగిన కెకెఆర్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. గుర్బాజ్ , జేసన్ రాయల్, వెంకటేశ్ అయ్యర్ వెంట వెంటనే అవుటయ్యారు. దాంతో కెకెఆర్ 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో చెన్నై సూపర్‌కింగ్స్ విజయం సాధించేలా కనిపించింది. అయితే రింకూసింగ్, నితీశ్ రాణాలు చెన్నై విజయానికి అడ్డుగోడలా నిలిచారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 99 పరుగులు జోడించి కెకెఆర్‌ను విజయానికి చేరువ చేశారు. ఈ క్రమంలో రింకూసింగ్, నితీష్‌రాణాలు అర్ధసెంచరీలు పూర్తిచేసుకున్నారు. అయితే రింకూసింగ్ రనౌట్ అయినా ఫోర్ బాదిన నితీశ్ రాణా మ్యాచ్‌ను ముగించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 144 పరుగులు చేసింది. శివమ్ దూబే టాప్ స్కోరర్‌గా లినిచాడు. డెవోన్ కాన్వే ఫర్వాలేదనిపించాడు. వరుణ్ చక్రవర్తి, సునీల్‌నరైన్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. టాస్ గెలిచిన మహేంద్రసింగ్ ధోని బ్యాటింగ్‌ను ఎంచుకున్నాడు. పిచ్ స్లోగా ఉండటంతో రెండోసారి బ్యాటింగ్ చేయడం కష్టమనే అభిప్రాయంతో ధోని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పాడు. ఆరంభంలో చెన్నై ఓపెనర్లు రురాజ్, డెవోన్ కాన్వేలు ధాటిగా ఆడారు. వీరు చెన్నైసూపర్‌కింగ్స్‌కు శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 31 పరుగులు జోడించారు. అనంతరం రుతురాజ్ అవుటయ్యాడు. పవర్ ప్లేలో చెన్నై సూపర్‌కింగ్స్ వికెట్ నష్టపోయి 52 పరుగులు చేసింది. అయితే పవర్ ప్లే అనంతరం చెన్నై ఇన్నింగ్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. అజింక్యా రహానే, అంబటిరాయుడు, మొయిన్ అలీ అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్‌లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చెన్నై మధ్య ఓవర్లలో పరుగులు చేయలేకపోయింది. అయితే శివమ్ దూబే మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. స్పిన్నర్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. మొదట్లో నెమ్మదిగా ఆడినా అతడు ఆ తర్వాత చెలరేగిపోయాడు. జడేజాతో కలిసి 6వ వికెట్‌కు 68 పరుగులు జోడించారు. జడేజా చివరి ఓవర్లో అవుటవ్వగా ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన ధోని మెరుపులు మెరిపించలేకపోయాడు.



# శివయ్య సన్నిధిలో హానుమజ్జయంతి

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద ఆదివారం హానుమజ్జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయంలోని 16 కాళ్ళ మండపంలో వెలసిన హానుమజ్జయంతి వేడుకలను స్థానిక సంప్రదాయం మేరకు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆదివారం కావటంతో ఆలయానికి రద్దీ అధికంగా ఉండటంతో జయంతి పూజలు, అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఇక్కడి స్థంభంపై ఉన్న మారుతి విగ్రహానికి ప్రతి మంగళవారం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ హానుమజ్జయంతి సంద ర్భంగా కలశం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన చందనా లంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. తరువాత ధూప దీప నైవేద్యాలను అందిం చారు. పూర్ణహారతులందించారు. భక్తులు జైహనుమాన్ అంటూ నినాదాలు చేసారు. అభిషే కాలు, హోమాలు, కలశస్థాపన పూజలను అర్చ కులు తులసీ నిర్వహించగా వేదపండితులు మారుతీశర్మ వారి సహాచరులు వేదమంత్రాలను పఠించారు. పూజలకు సంబంధించిన ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హారియాదవ్ పర్యవేక్షించారు.

### అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో..

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన అభయ అంజనేయస్వామి దేవ స్థానంలో హానుమజ్జయంతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన హానుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఉదయం 11 ద్రవ్యాలతో అభిషే కాలు నిర్వహించారు. కాగా మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్న ప్రసాదం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధి అంతా కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు. ఆలయం వద్ద భక్తులు భారీ ఎత్తున రావ టంతో నిర్వాహాకులుచక్కటి ఏర్పాట్లు చేసారు.

# 21 రోజులుపాటు రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుంచి 21వ రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు జరగనున్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై శాంతికుమారి సచివాల యంలో సమన్వయం సమావేశం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత తొమ్మిదేళ్లలో ప్రతిశాఖ సాధించిన విజయాలను ప్రతిబింబించేలా తగు ఏర్పాట్లు చేపట్టాలని సిఎస్ సూచించారు. గత తొమ్మిదేళ్లలో వాస్తవాలు, గణాంకాలు, సాధించిన విజయాలను వివరించే డాక్యుమెంటరీలను రాష్ట్రస్థాయిలో ప్రతిశాఖ తయారు చేయాలని, ముఖ్యమైన పబ్లిక్ స్మారక చిహ్నాలు, భవనాలపై, భవనాలపై విద్యుత్ అలంకరణ చేయాలని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమాలతో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21వ రోజుల పాటు ఉత్సవాలు సజావుగా నిర్వహిచేందుకు పలు సబ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జిఏడి సెక్రటరీ శేషాద్రి, ఆర్థికశాఖ కార్యదర్శి టికె శ్రీదేవి, పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ కార్యదర్శి నిర్మల, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ డైకర్టర్ రాజమౌలి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎం.హరికృష్ణలు పాల్గొన్నారు.

# 'పచ్చడి' మెతుకులు భారం

- చుక్కలు చూపిస్తున్న సరుకులు
- భయపెడుతున్న మామిడికాయలు
- సామాన్యులకు దూరంగా ఆవకాయ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** సాంబారు.. పప్పన్నమే కాదు, పచ్చడి మెతుకులు సైతం సామాన్యులకు భారంగా తయారైంది. పేదల నుండి ధనవంతుల వరకూ నోరూరించే మామిడి కాయ పచ్చడి 'ఆవకాయ్ణ లేని ఇల్లు సాధారణంగా ఎక్కడా కనిపించదు. పేదలకు అయితే పచ్చడి మెతుకులే పరమాన్నంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వేసవి కాలం సీజన్ వచ్చిందంటే చాలు మామిడి కాయలతో ఆవకాయ, ఊరగాయ పచ్చళ్ల పైనే అందరి దృష్టి ఉంటుంది. వేసవి సీజనులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో మామిడి కాయ పచ్చడి అంటే ఇష్టపడి మరీ తింటారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తప్పకుండా సీజన్ వారీగా మామిడి కాయ పచ్చళ్లు పడతారు. అయితే ఇప్పుడు మామిడి కాయ పచ్చళ్లు పెట్టాలంటే తలకు మించిన భారంగా మారింది. అన్ని ధరలు పెరిగి పచ్చళ్లు పెట్టాలంటే రెట్టింపు ఖర్చు కావడంతో వామ్మో ఆవకాయ అంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోన నలుగురు సభ్యులుండే ఒక కుటుంబం ఏడాది వినియోగానికి సగటున 10 కిలోల వరకూ మామిడికాయ పచ్చళ్లు తయారు చేసుకుని నిల్వ పెట్టుకోవడం జరుగుతుంది. కుల, మతాలకు అతీతంగా, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరూ మామిడి కాయల పచ్చడిని పెట్టాల్సిందే. అయితే ఈ పచ్చళ్ల తయారీకి ప్రధానమైన మామిడి కాయలతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం సామాన్యులను భయపెడుతున్నాయి. తయారీకి అవసరమైన సరుకుల ధరలన్నీ మండిపోతున్నాయి.

పచ్చడి పెట్టాలంటే వేల రూపాయలు చేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 100 మామిడి కాయలతో పచ్చడి పెట్టాలంటే ప్రస్తుత ధరల ప్రకారం చేతిలో 13 వేల రూపాయలు ఉండాల్సిందే. ఇదే 50 కాయలతో అయితే దాదాపు 6 వేల రూపాయలు తప్పనిసరిగా కావాల్సిందేనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం అకాల వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురు గాలులకు మామిడి కాయలు రాలిపోవడం, చెట్లు విరిగిపోవడం తదితర కారణాలతో పచ్చడి మామిడి కాయల దిగుబడి తగ్గిపోయింది. దీనికితోడు, పచ్చడి తయారీకి అవసరమైన నూనె, కారం తదితర వస్తువుల ధరలు కొండెక్కడమే అని అంటున్నారు. చిల్లరగా నాణ్యమైన పెద్ద సైజు పచ్చడి మామిడికాయలు కిలో ధర హైదరాబాద్ మార్కెట్‌లో 150 నుండి 200 రూపాయలకు పైగా పలుకుతోంది. గత ఏడాది కంటే ఇది రెట్టింపు కావడం విశేషం.?ఇక పచ్చళ్ల తయారీకి సాధారణంగా నువ్వుల నూనె వినియోగిస్తారు. మరి కొందరు అయితే వేరుశెనగ నూనెను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మామిడి కాయ పచ్చడికి సంబంధించి ప్రత్యేకమైన వేరుశెనగ నూనె లీటరు ధర 300 రూపాయల వరకూ పలుకుతోంది. నువ్వుల నూనె ధర గత ఏడాదితో పోలిస్తే 600 రూపాయలకు పైగా చేరుకుంది. అలాగే నువ్వుల నూనెతోపాటు, ఆవపిండి, మెంతుల పొడి, కారం, ఉప్పు వంటి సరుకుల ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. వీటిలో కారం మిరపకాయల రేట్లు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా మిరపకాయల ధరలు ఘాటెక్కాయి. కేజీ మేలు రకం 750 రూపాయలు పలుకుతోంది. ఇక కారం పొడి ధర అయితే బ్రాండెడ్ కారం కేజీ ప్రస్తుత ధర 810 రూపాయలు ఉంది. వంద కాయల పచ్చడి పెట్టాలంటే మూడున్నర నుండి నాలుగు కేజీల కారం అవసరం. అంటే ఒక్క కారానికే 3 వేల రూపాయలు ఖర్చవుతుంది. అలాగే ఆవపిండి కూడా మూడు కేజీల వరకూ అవసరం. కేజీ 280 రూపాయలు పలుకుతోంది. ఈ లెక్కన మూడు కేజీలకు 800 రూపాయలు అవసరం అవుతాయి. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది మామిడి కాయల పచ్చడి అంటేనే ముఖ్యంగా పేదలు, సామాన్యులు బారెత్తిపోతున్నారు.



## రాజ్‌భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారంనాడు రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ పరివార్‌లోని వయోవృద్ధులైన మాతృమూర్తులు, ఇటీవలే మొదటిసారి తల్లులైన యువతులతో కలిసి మాతృదినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## లాలూ ప్రసాద్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విహెచ్

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** విదేశాల్లో ఆపరేషన్ పూర్తిచేసుకుని పాట్నా చేరుకున్న మాజీ బిహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను మాజీ ఎంపి వి.హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిసారు. పాట్నాలోని లాలూ ప్రసాద్ నివాసంలో వి.హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు.

## చంద్రబాబుతో ఎన్టీఆర్ సావనీర్, లిటరేచర్, వెబ్‌సైట్ కమిటీ సభ్యులు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** ఎన్టీఆర్ సావనీర్, లిటరేచర్, వెబ్‌సైట్ కమిటీ సభ్యులు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న ఎన్టీఆర్ ప్రత్యేక సంచికను, వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్నారు. కెపిహెచ్‌బి కాలనీలోని ఖైతలాపూర్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ కార్యక్రమ నిర్వహణను చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ పలు సూచనలు తీసుకున్నారు.

## మొదటి ఘాట్‌లో ప్రమాదం

### ఇద్దరు భక్తులు మృతి

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం చేసుకుని తిరుగుప్రయా ణంలో తిరుపతికి దిగుతున్న భక్తుల వాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు మహిళా భక్తులు ప్రాణాలుకోల్పో యారు. ఆగివున్న వాహనాన్ని వెనుకవచ్చిన మరో వాహనం ఢీ కొనడంతో ఆదివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణా మెదక్ జిల్లాకు చెందిన ఆరుమంది భక్తులు ఓ వాహనంలో తిరుమ లకు వచ్చారు. ఆదివారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమయ్యారు. మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో 26వ మలుపువద్ద పిట్టగోడకు ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేయ డానికి భక్తులు క్రిందకు దిగారు. పార్వతమ్మ(72)పూజ చేస్తుండగా వెనుకవచ్చిన కర్నాటక రాయదుర్గం వాహనం ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో ఆ వాహ నంలో ఉన్న రేణుకమ్మ(24)కూడా తలకు బలమైన గాయాలై ప్రాణాలు కోల్పో యింది. మరో నలుగురు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. తిరుపతి స్విమ్స్‌కు తరలిం చారు. ఈ సంఘటనతో మొదటి ఘాట్‌లో భారీగా వాహనాలు ఆగిపో యాయి. 108 వాహనం సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను తరలించారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య కేసు నమోదు చేశారు.

## గంగమ్మకు సారె సమర్పణ అదృష్టం : ఏపి మంత్రి రోజా



**తిరుపతి,మే 14ప్రభాత వార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే వారం రోజులుపాటు జరిగే గంగమ్మ జాతర ప్రత్యేకత తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోనే ఉందని, ఎంతో విశిష్టత ఉన్న, పవిత్రమైన గంగమ్మకు జాతర సందర్భంగా తన కుటుంబంతో కలసి సారె సమర్పించడం అదృ ష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. చిత్తూరుజిల్లాలోపుట్టి పెరిగిన తాను, తిరుపతి గంగమ్మతల్లిని స్కూల్‌రోజులనుంచి దర్శించుకొంటున్నానన్నారు. అప్పటికీ ఇప్పటికీ ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రధానంగాతిరుపతి ఎమ్మెల్యే, నాగురువు భూమన కరుణాకర్‌రెడ్డి ఆలయాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారన్నారు. తిరుపతి, చిత్తూరు ప్రాంతాలకే పరిమితం గాకుండా దేశమంతటా తిరుపతి గంగమ్మతల్లి మహిమలు తెలిసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపండుగగా ప్రకటిం చారన్నారు. శాస్త్రోక్తంగా ఆలయ పునర్నిర్మాణం, మహాకుంభాభిషేకం నిర్వహించారని మంత్రి రోజా తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లి అందరినీ చల్లంగాచూడాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్ర పరిపాలనకు ఎలాంటి ఆటంకాలు కలగ కుండా పరిపాలించే విధంగా అమ్మవారి దీవెనలు నిండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు ఆదివారం ఉదయం మంత్రి రోజా దంపతులు, కుటుంబసభ్యులు పవిత్రంగా సారెను తలపై పెట్టుకుని తాళ్ళపాక పెద్దగంగమ్మ ఆలయం నుంచి తిరుపతి పురవీధుల్లో కోలాహలంగా శోభా యాత్రగా సారె తీసుకువచ్చి తాతయ్యగుంట గంగమ్మకు సమర్పించారు. ఆలయంలో అర్చకులు మంత్రి రోజా దంపతులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ‘పుష్ప’కు డ్రీమ్‌గర్ల్ ప్రశంసలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప’తో పాన్ఇండియాస్టార్‌గా మారారు.. ప్రేక్షకులతోపాటు స్టార్స్, సెలబ్రిటీల ప్రశంసలు కూద అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా, తాజాగా బాలీవుడ్ డ్రీమ్ గర్ల్ హేమమాలిని ఒక ఇంటర్వ్యూలో అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించటం విశేషం..అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప’ సినిమా చాలా బాగా నచ్చిందనిపేర్కొన్నారు. పుష్పగా అల్లు అర్జున్ లుక్ చూసి ఆశ్చర్య పోయానని అన్నారు. తాను గతంలో అల్లు అర్జున్‌ను ఇతర సినిమాల్లో చూసిన సమయంలో అతడు చాలా స్టైల్‌గా కన్పించాడని అన్నారు. అలాంటి హారో పుష్ప సినిమా కోసం అంతగా మారటం చూసి ఆశ్చర్య పోయానని తెలిపార. అందంగా స్టైల్‌గా ఉన్న సినిమా





ల్లోనే కాకుండా లుంగీ కట్టి మాస్‌లుక్‌లో కన్పించినా కూడ అల్లు అర్జున్ నచ్చాడని అన్నారు. అతను ఎలా ఉన్నా కూడ హీరోగానే ఉన్నాడు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతు న్నాయి.. కాగా అల్లు అర్జున్ తాజాగా పుష్ప 2 షూటింగ్‌లో బిజీగాఉన్నారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.. పుష్పకు అంతకు మించి అన్నట్టుగా పుష్ప2 అంచనాలను మేకర్స్ భారీగాపెంచేస్తున్నారు.కాగా వెయ్యికోట్ల బడ్జెట్‌తో వచ్చే ఏడాది పుష్ప2 ప్రేక్షకుల ముందుకు ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

# మాస్ మహారాజా బిజీ..

మాస్ మహారాజా రవితేజ తాజాగా టాలీవుడ్‌లో స్పీడ్‌గా సినిమాలు చేస్తూ ఉన్నారు.. ఏడాదిలో దాదాపు మూడు సినిమాలు అభిమానులు, ప్రేక్షకులకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాదిలో వాల్తేరు వీరయ్య, రావణాసుర సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు.. వాల్తేరు వీరయ్య సినిమాలో మెగాస్టార్ చిరంజీవితోఆపటు స్క్రీన్‌షేర్‌చేసుకుని బ్లాక్‌బస్టర్ అందు కున్నారు. ప్రస్తుతం ఆయన టైగర్‌నాగేశ్వరరావు బయోపిక్ షూటింగ్‌ను ముగించే దశలో ఉన్నారు. ఈ సినిమా ఈఏడాదిలోనే రిలీజ్ కానుంది..పీరియాడిక్ జోనర్‌లో పాన్ఇండియా మూవీగా



తెరకెక్కుతోంది.. ఈమూవీతో కూడ ఆయన మరో బ్లాక్‌బస్టర్ మూవీని సొంతం చేసుకోవాలనే గట్టినమ్మకంతో ఉన్నారని తెలిసింది.. కాగా ప్రస్తుతం కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రవితేజ ఒక మూవీ చేస్తున్నారు.. ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. తాజాగా రెగ్యులర్‌షూటింగ్ స్టార్ట్ చేసినట్టు తెలిసింది.. ఈచిత్రంలో రవితేజకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటిస్తోంది.. ఈచిత్రానికి ‘డేగ’ అనేటైటిల్ పరిశీలనలోఉన్నట్టు సమాచారం..పూర్తి సస్పెన్స్ జోనర్‌లో ఈచిత్రాన్ని దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది.. ఈ మూవీని వీలైనంత త్వరగా ఈ ఏడాదిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది..

# ‘విరూపాక్ష’కు అనూహ్య స్పందన

యంగ్ సెన్సేషన్ సాయిధరమ్‌తేజ్,సంయుక్తా మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన తాజా చిత్రం విరూపాక్ష... యువ దర్శకుడు కార్తీక్ దండు చిత్రానికి దర్శకత్వం వహించారు. యాక్షన్ థ్రిల్లింగ్ హారర్ మూవీగా సుకుమార్ రైటింగ్స్, శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు భారీ



స్థాయిలో నిర్మించారు. రాజీవ్ కనకాల, యాంకర్ శ్యామల, సునీల్, బ్రహ్మాజీ, అభినవ్ గోమఠం తదితరులు నటించారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.. ప్రస్తుతం ఈ ఈచిత్రం విజయవంతంగా నాలుగోవారంలోకి అడుగుపెట్టింది. నాలుగోవారంలో కూడ మంచి కలెక్షన్లు రాబడుతోందిన మేకర్స్ తెలిపారు. ఈ మూవీ ఇప్పటికే పలు ఇతర భాషల్లో కూడ రిలీజ్ అయి అక్కడ ప్రేక్షకుల నుంచి కూడ మంచి స్పందనవస్తోందని తెలిపారు.

# ఓటిటిలో సెన్సేషనల్ రికార్డు



విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో కోలీవుడ్ దర్శకుడు వెట్రి మారన్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘విడుదల పార్ట్1’ తెలుగులో విడుదల పేరుతో, తమిళంలో విడుతలై పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. యాక్షన్ ఎమోషన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ ఇటీవల తమిళ,తెలుగు భాషల్లో థియేటర్లలో విడుదలై మంచి సక్సెస్ అందుకుంది. ఈ మూవీ అన్‌కట్ ఫుల్ వెర్షన్‌ను ప్రముఖ ఓటిటి జీ5 మాధ్యమంలో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ మూవీ తమిళ వెర్షన్ ప్రస్తుతం జీ5లో భారీస్థాయి వ్యూస్‌తో సెన్సేషనల్ రికార్డు నెలకొల్పింది.. కాగా విడుదల పార్ట్1 మూవీ వేగంగా 100 మిలియన్ స్ట్రీమింగ్‌మినిట్స్ సొంతం చేసుకుంది.. ఈ విషయాన్ని జీ5 తెలిపింది. ఇదిలా ఉండగా తమ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉండటంతో విడుదల మూవీ మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విడుదలై పార్ట్2 కూడ త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



న్యూ ఫోటో లుక్: షాలిని పాండే

# అప్పట్లో అలా..పిసి ఆసక్తికర వ్యాఖ్యలు

మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా అమెరికా ప్రియుడు నిక్ జోనాస్‌ను పెళ్లాడిన సంగతి విదితమే.కాగా పిసి అగ్ర కథానాయికగా బాలీవుడ్‌ను ఏలి ఇపుడు హాలీవుడ్‌లోనూ సత్తా చాటుకుంటోంది..కాగా ఈ జోడీ అనోన్య దాంపత్యం అభిమానుల్లో నిరంతరం స్ఫూర్తి నింపు తోంది..వీరిద్దరి మధ్య దాదాపు పదేళ్ల వయసు వ్యాత్యాసం ఉన్నా ఒకరితో ఒకరు ఒకరికోసం ఒకరు జీవిస్తున్న తీరు ఎన్నో జంటలకు లైఫ్ గోల్స్‌ను సెట్ చేస్తుందనే టాక్ కూడ ఉంది.. తాజాగా వీరి వయసు వ్యత్యాసం గురించి తాజా ఇంటర్వ్యూలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని ఆమె ప్రస్తావించింది.. 2000లో లండన్‌లో జరిగిన



మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచినపుడు పిసి వయసు17 సంవత్సరాలు.. అదే సమయంలో నిక్ అమెరికాలోని తన ఇంట్లో 7 7 ఏళ్ల వయసులో అందాల పోటీల్లో ఆమె గెలుపును టీవిలో చూశారట.. తన అత్తగారు డెనిస్ జోనాస్ తనతో నాటి వాస్తవ కథను షేర్ చేసుకున్నారని నిక్ ఏడేళ్ల వయసులోనే తన విజయాలను చూశాడని తెలిపింది.. జెన్నిఫర్ హడ్సన్ టాక్ షోలో మాట్లాడిన పిసి తన 17 సంవత్సరాల వయసులో 7 ఏళ్ల యువ నిక్ తనను టివిలో వీక్షించటం వింతగా అన్పించిందని పిసి పేర్కొంది. ఇపుడు ఆమె అత్తగారు మాట్లాడుతూ, నువ్వు 2000లో మిస్ వరల్డ్ పోటీలో గెలిచినపుడు టీవీల్లో చూడటం నాకు గుర్తుంది. మీరు అపుడు లండన్‌లోఉన్నారు.. నేను టెక్సాలో ఉన్నానని అని కూడ చెప్పిందట.. ఇది 22 ఏళ్ల క్రితం జరిగిన ఘటనగా పిసితెలిపింది.. కాగా జోనాస్, పిసి 2018 డిసెంబర్ 1న రాజస్థాన్‌లో హిందూ సాంప్రదాయంలో అలాగే క్రిస్టియన్ వెడ్డింగ్ స్టైల్‌లో వివాహరం చేసుకున్నారు. వీరికి పెళ్లయి నాలుగు సంవత్సరాలైంది.. వీరికి మాల్తీ మేరీ జోనాస్ అనేకుమార్తె ఉంది.. మల్తీ 2021 జనవరిలో జన్మించింది. ఇదిలా ఉండగా కెరీర్ పరంగాచూస్తే పిసి నటించిన ‘సిటాడెల్’ సిరీస్ ఇపుడు ప్రైమ్ లోస్ట్రీమింగ్ అవుతోంది. ఈ వెబ్‌సిరీస్‌లో రిచర్డ్ మాడెన్ సరసన నదియా సిన్ అనే గూఢచారిగా నటించింది. తదుపరిగా పిసి తన కొత్త ‘రొమ్.కామ్ లవ్ ఎగైన్’ను కోస్టార్ సామ్ హ్యూగన్‌తో కలిసి ప్రచారం చేస్తోంది.. జేమ్స్ సి. స్ట్రాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పిసి భర్త నిక్ జోనాస్ కూడ అతిథి పాత్రలో కన్పించనున్నారు. అంతేకాకుండా ‘హెడ్స్ ఆఫ్ స్టేట్’ చిత్రంలో ప్రియాంక నటించనుంది..

# బేబీ బంప్‌తో గోవా బ్యూటీ

అందాల భామ ఇలియానా డి క్రజ్ త్వరలో తల్లికాబోతున్న విషయం విదితమే. గత నెలలో ప్రెగ్నెన్సీని ఆమె ప్రకటించిన తర్వాత సైలెన్స్‌ను మెయింటెన్ చేస్తున్న ఈ భామ తొలి సారిగా బేబీ బంప్‌ను బహిర్గతం చేసిన ఫొటోలు ఇపుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి.. ఏప్రిల్‌లో తన మొదటి బిడ్డకు ఆహ్వానం పలుకుతున్నానని ఆమె ప్రకటించింది. ఆ తర్వాత ఎలాంటి విషయాలు వెల్లడించలేదు.. ఇపుడు సడెన్‌గా బేబీ బంప్‌తోఉన్న ఫొటోలను షేర్ చేసి అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. గర్భంతో తన పూర్తి రూపాన్ని పోస్ట్ చేయటం కూడ మొదటిసారి. కాగా ఈఫోటోలు తన ఇంట్లో ఉన్నపుడు తీసినవి అన్నట్టుగా తెలుస్తోంది..మేకప్ లేకుండా నలుపు రంగు దుస్తుల్లో కన్పించింది. బ్లాక్ డ్రెస్ బేబీ బంప్‌ను హైలెట్ చేసింది. కెమెరా వంక చూస్తే సంతోషంగా కేకలు వేస్తూ బేబీ బంప్‌ను చూస్తూ నవ్వులు చిందిస్తోందీ బ్యూటీ..బంప్ అలర్ట్ అంటూ క్యాప్షన్‌కూడ పెట్టింది..ఇదిలా ఉండగా, ఈ ఫొటోలపై కొందరు ఆమె అందాన్ని ప్రశంసించారు.. మరికొందరు ఇలియానా బిడ్డ తండ్రి గురించి కూడ కామెంట్లు పెట్టారు. కెరీర్ పరంగా చూస్తే ఇలియానా ఇటీవల రాపర్ సింగర్ బాద్షాతోకలిసి ఒక మ్యూజిక్ వీడియోలో కన్పించింది.. తదుపరి రణదీప్ హుడాతో అన్ ఫెయిర్ అండ్ లవ్లీలో ఈ గోవా బ్యూటీ కన్పించనుంది.



# ఫేవరేట్ హీరోయిన్‌తో యంగ్‌హీరో

టాలీవుడ్‌బ్యూటీ కాజల్ అగర్వాల్, యువ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కలిసి ‘కవచం’, ‘సీత’ వంటి చిత్రాల్లో నటించారు. కాగా యువ హీరో శ్రీనివాస్ డ్యాన్సింగ్‌టాలెంట్, సీనియర్ హీరోయిన్ కాజల్‌తో స్నేహం గురించి చలా చర్చ జరిగింది..కాజల్‌పై తనకున్న క్రష్ గురించి ఇంటర్వ్యూలో శ్రీనివాస్ ఎంతో ఎగ్జయిట్ అవుతూ తన ఫేవరేట్ హీరోయిన్ అని తనంటే టీనేజ్ యువకుడిగా ఎంతో క్రష్ ఉండేదని ఓపెన్‌గానే చెప్పారు. అయితే కాజల్ తనకు శ్రీనివాస్‌మంచి స్నేహితుడు అంటూ స్పష్టంగా చెప్పటం కూడ జరిగింది.. కాగా ఇటీవల బెల్లంకొండతో కాజల్ ముంబైలో ఓ థియేటర్ ప్రాంగణంలో కన్పించింది.. ముంబైలో బెల్లంకొండ శ్రీను నటించిన



ఛత్రపతి (హిందీ) ప్రీమియర్స్‌లో కాజల్ తన హబ్బీ గౌతమ్ కిచ్లూతో కలిసి వచ్చి తనకంటే చాలా చిన్నవాడైన బెల్లంకొండకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించింది.. ముంబై పరిశ్రమలో బెల్లంకొండకు ఇది తొలి చిత్రంగా రాబోతోంది.. కాగా బెల్లంకొండకు హిందీ మార్కెట్‌లో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి కాబట్టి అవి మార్కెట్ రేంజ్‌ను పెంచుతాయనటంలో ఎలాంటి సందేహం లేదనే టాక్ విన్పిస్తోంది..

# ‘అన్నీ మంచి శకునములే’ ట్రైలర్

లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం‘అన్నీ మంచి శకునములే’.. స్వప్న సినిమా , మిత్ర విందా మూవీస్ సంస్థలపై ప్రియాంక దత్, స్వప్నదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే టీజర్, సాంగ్స్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను యంగ్‌టైగర్‌ఎన్టీఆర్ విడుదల చేశారు..ట్రైలర్‌ను పరిశీలిస్తే హీరో,హీరోయిన్ల మధ్య లవ్,



రొమాంటిక్ సీన్స్‌తో పాటు ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ అంశాలు బాగున్నాయి..ఇక బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ వంటివి కూడ ఆకట్టుకున్నాయి. మొత్తంగా అన్నీ మంచి శకునములే ట్రైలర్ ఆకట్టుకుంటూ మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. ఈ చిత్రం మే 18న థియేట్లలో భారీగాస్థాయిలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# పిఎస్2 కలెక్షన్ల వర్షం

విక్రమ్, కార్తీ జయం రవి, ఐశ్వరన రాయ్ బచ్చన్, శోభితా దూళిపాళ్ల, త్రిస వంటి అగ్రశ్రేణి తారాగణంతో తెరకెక్కిన పీరియాడికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్ 2.. గత ఏడాది రిలీజైన పొన్నియిన్ సెల్వన్1కి సీక్వెల్‌గా వచ్చింది. కాగా పిఎస్2 ఇటీవల రిలీజై బాక్సాఫీసువద్ద మంచి విజయంతో కొనసాగుతోందని మేకర్స్ తెలిపారు. మణిరత్నం ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిం చారు.ఈమూవీని లైకా ప్రొడక్షన్స్, మద్రాసు టాకీస్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా పాననఇండియన్ రేజ్‌లో భారీ వ్యయంతో నిర్మించాయి.. ఆకటుకునే కథ,కథనాలు, స్క్రీన్‌ప్లేతో ఆడియెన్స్‌ను అలరించేలా మణిరత్నం తీర్చిదిద్దిన ఈమూవీ ప్రస్తుతం అన్ని భాసల్లో మంచి కలెక్షన్లను రాబడుతోందని తెలిపారు. తాజాగా ఈచిత్రం అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ ఏడాది రిలీజ్ అయిన తమిళ సినిమాల్లో పిఎస్2 అత్యధిక కలెక్షన్స్ దక్కించుకున్న సినిమాగా నిలిచింది.. రివ్యూస్ పరంగా కూడ అందరి మన్నలు అందుకుంది.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటోంది.. దీంతో యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన చేసింది.



# మళ్లీ ఉత్సాహంగా వరుస ప్రాజెక్టులు

చెన్నై బ్యూటీ త్రిష ఇపుడు ‘పొన్నియిన్ సెల్వన్’ ఫ్రాంచైజ్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ సక్సెస్‌తో ఆమె మళ్లీ రేసులోకి రాబోతున్నట్టు తెలిసింది.. గతంలో కోవిడ్ కారణంగా పలు కారణాలతో కొంత గ్యాప్ తీసుకున్న ఈ భామ ఇపుడు మళ్లీ సీరియస్‌గా సినిమాలు చేస్తుందని లైనప్ చూస్తేనే తెలుస్తోంది. తాజాగా ఈ భామ చేతిలో నాలు గైదు సినిమాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఇదే ఫామ్‌లోపొన్నియిన్‌సెల్వన్ విజయం సాధిం చటం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్‌గా నిలుస్తుందనే టాక్ విన్పిస్తోంది.. ప్రస్తుతం రామ్ పార్ట్ 1 , లియో, శత్తురంగ్ వెట్టై2 చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ‘ది రోడ్’ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. నాలుగేళ్ల క్రితం ఇదే వేగంలో సినిమాలు చేసింది. మరలా అలాంటి వేగం నాలుగేళ్ల తర్వాత కన్పిస్తోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ తెలుగులోకూడ బిజీ అయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.





# తినే ముందు నీళ్లలో..

మామిడి పండ్లను చూస్తే క్షణమైనా ఆగలేం.. వాటి రుచిని ఆస్వాదించే దాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆతృతే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే.. ఈ పండ్లను తినే ముందు కాసేపు నీళ్లలో నానబెట్టడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకుందాం.

**ఎంతసేపు నానబెట్టాలి?......** 'ఎ', 'సి', 'ఇ', 'కె', 'బి' విటమిన్లతో పాటు ఫోలేట్.. వంటి పోషకాలు మిళితమై ఉన్న మామిడి పండ్లు రుచిలోనే కాదు.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే ! ముఖ్యంగా చర్మం, జుట్టు సంరక్షణ విషయాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అయితే ఈ ప్రయోజనాలన్నీ చేకూరాలంటే తినే ముందు వాటిని 1-2 గంటలపాటు నీటిలో నానబెట్టడమంచిదంటున్నారు. ఒకవేళ వెంటనే తినాలనుకునే వారు కనీసం పావుగంట పాటైనా నీటిలో నానబెట్టాలట.

**చలువ చేస్తుంది !..** వేసవిలో తప్ప ఇతర సీజన్లలో దొరకవని కొంతమంది అమితంగా వీటిని లాగించేస్తుంటారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తవుతుంది. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖంపై మొటిమలు.. వంటివి తలెత్తుతాయి. ఈ సమస్యలకు దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీళ్లలో నానబెట్టాలి. తద్వారా పండ్ల నుంచి శరీరంలో వేడి ఉత్పత్తి చేసే గుణాలు తొలగిపోతాయంటున్నారు నిపుణులు.

**బరువూ తగ్గచ్చు...** మామిడి పండ్లలో ఉండే ఫైటోకెమికల్స్, బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు కణాలు, కొవ్వు సంబంధిత జన్యువులపై ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలో మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల ఈ సమ్మేళనాల గాఢత తగ్గి, శరీరానికి హానికరమైన కొవ్వుని కరిగించడంలో తోడ్పడతాయి. తద్వారా బరువూ అదుపులో ఉంచుకోవచ్చు. ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చు. అయితే బరువు తగ్గాలంటే మాత్రం పండ్లను, షేక్స్, స్మూతీస్ రూపంలో కాకుండా నేరుగా తినడమే మంచిదంటున్నారు నిపుణులు. ❑

# దేశంలోనే తొలి ప్రివెంటివ్ పిడియాట్రిక్ డెంటిస్ట్



చిన్నారుల దంత సమస్యలపై అనేక పరిశోధనలు చేశారావిడ.. పిల్లలు నైపుణ్యాల్లో వెనకబడటానికి కారణాలను గుర్తించారు. తగిన పరిష్కారాలను అందిస్తూ దేశంలోనే తొలి ప్రివెంటివ్ పిడియాట్రిక్ డెంటిస్ట్‌గా నిలిచారు. టంగ్ ఫౌండేషన్ ద్వారా ఎంతో సేవ చేస్తున్నారు. ఆ కృషికిగానే అంతర్జాతీయ పురస్కారాన్నీ అందుకున్నారు. ఆమే డాక్టర్ షిఫా షంషుద్దీన్ ఆవిడ స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం..

పిల్లలు సరిగ్గా నిద్రపోకపోతే వెంటనే దంత వైద్యనిపుణులను సంప్రదించాలంటారు. డాక్టర్ షిఫా. తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన ఈమెకి చిన్నతనంలోనే వైద్యం పట్ల ఆసక్తి ముఖ్యంగా దంతవైద్యమంటే ఇష్టం. అందుకే మీనాక్షి అమ్మాళ వైద్య కళాశాలలో పిల్లల దంత వైద్యలయంలో ఎండీఎస్ చదివి, పదేళ్ల పలు ప్రముఖ ఆసుపత్రుల్లో పనిచేశారు. చిన్నారులను పరీక్షించేటప్పుడు దంతాల సమస్యలకు నాలుక, నోటిలోని కుహరంతోనూ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. దీని మీద మరింత అధ్యయనం చేయాలని ఆస్ట్రేలియా వెళ్లారు. అక్కడి పరిశోధనాసంస్థలో ఏడాది పనిచేశారు.

**కొత్త విషయాలు..** చిన్నారులకు పైకి కనిపించేవే అనారోగ్యాలు కాదు, అంతర్లీనంగా మరెన్నో కారణాలు దాగుంటాయంటారామె. 'సామాజిక మాధ్యమాలు వేదికగా దంతాల అనారోగ్యం, నిద్రలేమి వంటివన్నీ వివరించడం మొదలుపెట్టా. దవడ జారి స్థానభ్రంశం కావడం, నాలుక కింది భాగంలో ఏర్పడే సమస్యల గురించి అవగాహన కలగిస్తుంటాం. వీటివల్ల పిల్లలు ఎన్నో అనారోగ్యాలకు గురవుతారు. రాత్రంతా పిల్లల నోట్లో పాలసీసా లేదా పాలపీక ఉంటే శ్వాస తీసుకునేటప్పుడు తగినంత ఆక్సిజన్ అందదు. దీంతో మెదడు కణాలు విశ్రాంతి పొందలేవు. చిన్నారుల్లో నిస్సత్తువ ఆవరిస్తుంది. ఈ అలవాటు దీర్ఘకాలం కొనసాగితే తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. జీవన నైపుణ్యాలను నేర్చుకోవడంలో వెనకబడతారు. అందుకే నిద్రలేపి పాలు పట్టాలి. లేదా నిద్రకు ముందుగానే పాలు ఇవ్వాలి. అంతే కానీ పిల్లలకు నిద్రలో పాలు పట్టడం మంచిది కాదు. అలాగే తల్లిపాలు తాగడం వల్ల శిశువు అవయవాల ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. తల్లిపాలు తాగే పిల్లల్లో వారి దవడ 'యూ' ఆకారంలో అభివృద్ధి చెందుతుంది. పాలు తాగే క్రమంలో నాలుక కదలడంతో దాని నిర్మాణం సక్రమంగా జరుగుతుంది' అని వివరించారు షిఫా.

**సంస్థను ప్రారంభించి...** ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నాలుగేళ్ల విధులు నిర్వహించారు షిఫా. 2012లో కోయంబత్తూరులో 'వి లిటిల్ ప్రారంభించారు. నలుగురు వైద్యులతో అంతర్జాతీయ ప్రమాణాలు. నూతన సాంకేతికతలతో చికిత్సలు ప్రారంభిచారు. ఇప్పుడు 20మందికి పైగా నిపుణులతో కలిసి పని చేస్తున్నా. లండన్, అమెరికా వంటి దేశాల నుంచి వచ్చే చిన్నారుల దంత సమస్యలను పరిష్కరిస్తున్నా. దంత వైద్యంలోనూ సూపర్ స్పెషాలిటీ ఉంటుందనే అవగాహన మన దగ్గర పెద్దగా లేదు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, నిద్రలేమికి గురవడానికి కారణం.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. దాని వల్ల స్లీప్-డిజార్డర్ తలెత్తుతుంది. దంత సమస్యలను పరిష్కరిస్తే ఇవన్నీ నయమవుతాయి. అంటున్నారు. దేశంలోని అతికొద్ది మంది టంగ్ టై స్పెషలిస్టుల్లో షిఫా ఒకరు. ఆమె 2021లో అమెరికన్ బోర్డ్ ఆఫ్ డెంటల్ స్లీప్ మెడిసిన్ మాస్టర్స్ చేశారు. తన కృషికి గుర్తింపుగా లండన్ రాయల్ కాలేజీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ అందించే' ఇంటర్నేషనల్ అవార్డు ఎక్సలెన్స్ (ఐఎఇ) అందుకున్నారు. ❑

# వంటిల్లు సర్దుతున్నారా?

ఎంత పొందిగ్గా పెట్టుకున్నా.. వంటిల్లు మాత్రం త్వరగా గజిబిజిగా మారిపోతుంది. అన్నీ వంటింటి గట్టుపైకే చేరతాయి. చూడ్డానికీ చిరాకు. ఈ సారి ఇలా సర్ది చూడండీ.

- ముందు ర్యాకుల్లో ఉన్నవన్నీ బయట పెట్టేయండి.



ఆశ్చర్యపోకండి. సర్దడంలో మొదటి దశ ఏమున్నాయో తెలుసుకోవడమే. అలా తెలియాలంటే అన్నీ కళ్ల ముందుకు రావాల్సిందే. ర్యాకులన్నీ శుభ్రం చేసుకున్నాక. సామానంతటినీ అత్యవసరం. అవసరం తక్కువ అవసరంగా విభజించుకోండి.

- సరుకుల ప్యాకెట్లు వగైరా ఉంటే డబ్బాలోకి చేర్చేయండి. గడువు ముగిసినవి పడేయండి. బయటకు తీసిన బ్యాటరీలు సహా అన్నీ పనిచేస్తున్నాయి అనిపిస్తేనే ఉంచండి.
- అత్యవసరం అన్నవి త్వరగా అందేలా, తీసుకోవడానికి అనువుగా ఉండే చోట ఉంచండి. అవసరం అన్నవాటిలోనూ ఎక్కువ ఉంటే రెండు, మూడు దగ్గరకొని మిగతావి కదిలించని ప్రదేశంలో మూలగా ఉంచండి.

ఒక తక్కువ అవసరం ఉన్నవి. అంటే ఎక్కువ మంది వచ్చినపుడు వండటానికి కావాల్సినవీ వగైరా వాటిని పైన పెట్టేయండి. ఇక కొన్నుంటాయి. వాడం, తీసెయ్యాలంటే మనసొప్పుదు వాడేలేదనిపిస్తే పక్కన పెట్టేయడమే మంచిది వీలైతే ఎవరికైనా ఇచ్చేయొచ్చు వేరే గదుల్లో పెట్టగలిగినవి. ఉదాహరణకు స్క్రూడ్రైవర్, కత్తెర లాంటి వాటిని స్థానాలు మారొచ్చు. సర్దేటప్పుడే ఖాళీ లేకుండా పెట్టద్దు. అప్పటికి ఒపంగ్గానే కపిస్తాయి. తిరిగి పెట్టేటప్పుడు తీసేటప్పుపుడే సమస్య కొద్దిరోజులకే మళ్లీ అంతా తందరగోళ స్థితే. కాబట్టి ముందుగానే ప్రతి అరలోనూ కొత్త స్థలం ఉండేలా చూసుకుంటే గజిబిజికి ఆస్కారం ఉండదు. ❑

# పిల్లల పాలపళ్లు జాగ్రత్త

కొంతమంది పిల్లలు పేస్ట్‌ని జామ్‌లా తింటారు. మరికొంతమంది బుజ్జాయిలు పాలు తాగుతూ తాగుతూ నిద్రలోకి జారుకుంటారు. ఆ పాల డబ్బాని అలానే నోట్లో ఉంచేసుంటారు.. ఈ అలవాట్లు మనికి పెద్ద పొరపాట్లలా అనిపించకపోవచ్చు. కానీ పాలపళ్లకి తీవ్రమైన హానిచేస్తాయి..

**పాలపళ్లే కదా..** అవిపోయి గట్టిదంతాలు వస్తాయిలే! అని చాలామంది శ్రద్ధ పెట్టరు. కానీ పాలపళ్ల సమయంలో కలిగే ఇన్‌ఫెక్షన్లు తర్వాత వచ్చే శాశ్వత దంతాలని కూడా ప్రభావితం చేస్తాయి. అధ్యయనాల ప్రకారం ప్రతి ఐదుగురు పిల్లల్లో ముగ్గురు దంత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అందుకే పిల్లలని ఏడాదికి ఒకసారైనా డెంటిస్ట్‌కి చూపించాలి.

**'పాలు తాగే పిల్లలే కదా..** వీళ్లకున్న రెండు పళ్లనీ ఏం శుభ్రం చేస్తాంలే' అనుకుంటాం కానీ అది తప్పు. మృదువైన కుచ్చులతో, వేలుకి తొడుక్కొనే రబ్బరు బ్రష్‌లుంటాయి. పిల్లలు పాలు తాగిన తర్వాత, లేదా తెల్లారి.. వాటితో ఇచగుళ్లని శుభ్రం చేయాలి. లేదంటే శుభ్రమైన కాటన్ వస్త్రానికి కొద్దిగా పసుపురాసి దాంతో రుద్ది కూడా శుభ్రం చేయాలి. లేదంటే శుభ్రమైన కాటన్ వస్త్రానికి కొద్దిగా పసుపురాసి దాంతో రుద్ది కూడా శుభ్రం చేయొచ్చు. ఇలా చేయడం వల్ల నోట్లో ఇన్‌ఫెక్షన్లు రావు. చాలా మంది పిల్లలు సిప్పర్లు, పాలబాటిళ్ల నోట్లో పెట్టుకుని తాగుతూ తాగుతూ నిద్రలోకి జారుకుంటారు. ఈ అలవాటు దంతాలపై ఉండే ఎనామిల్‌ని పోగొడుతుంది. కారణం పాలు, జ్యూసుల్లో కలిపిన పంచదార పళ్లపై రక్షణ పొరగా ఉన్న ఎనామిల్‌ని తొలగిస్తుంది. దాంతో దంతాలు రంగు మారిపోవడం, విరిగిపోవడం జరుగుతుంది. కొన్నిసార్లు వీటి ప్రభావం ఆ తర్వాత వచ్చే గట్టిదంతాలపైనా పడుతుంది. అందుకే పాలబాటిల్ అలవాటుని అసిలు ప్రోత్సహించ వద్దు. పండ్లరసాలు, పాలు ఏమిచ్చినా గ్లాసులోనే ఇవ్వండి తీపి తింటే నోటిని నీటితో కడిగేయండి. ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌నే వాడాలి. అలాగని ఎంత పడితే అంత కాదు. మూడేళ్లలోపు పిల్లలకయితే ఒక బియ్యపు గింజంత, మూడేళ్ల దాటితే బఠాణి గింజంత చాలు. ❑



## చెలి చిట్కా

లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటప్పుడు దాని స్టౌవు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑



# ముంజెల పానీయాలు

### స్ట్రాబెర్రీ తో..

**కావాల్సినవి :** ముంజెలు-మూడు, స్ట్రాబెర్రీ గుజు-చెంచా, చల్లటిపాలు-కప్పు, పంచదార-రెండు టేబుల్ స్పూన్లు, ఐస్‌క్రీం రెండు స్కూపులు, బాదం-ముక్కలు దంచిన పొడి చెంచా, ఐస్ ముక్కలు- ఎనిమిది.

**తయారీ :** ముంజెలపై ఉన్న పొట్టు తీసి పక్కన పెట్టుకోవాలి. మిక్సీలో స్ట్రాబెర్రీ గుజ్జు, ముంజెలు, పాలు, పంచదార వేసి స్మూతీలాగా మిక్సీ పట్టుకోవాలి. దాంట్లో ఐస్‌క్రీం వేసుకొని మరోసారి తిప్పాలి. తర్వాత గ్లాసులోకి తీసుకొని దానిపై బాదం పొడి, ఐస్‌క్రీం, ఐస్ ముక్కలు వేసుకొని సర్వ్ చేసుకోవటమే. చల్లచల్లటి స్ట్రాబెర్రీ ముంజెల మిల్క్‌షేక్ రెడీ.



### మిల్క్ షేక్...

**కావల్సినవి :** ముంజెలు- అయిదు, ఆలు కప్పు, వెనిల్లా, ఐస్‌క్రీం-రెండు స్కూపులు, కండెన్స్‌డ్ మిల్క్-మూడు చెంచాలు, డ్రైఫ్రూట్స్ రెండు చెంచాలు.



**తయారీ :** ముంజెలను పొట్టు తీసి ముక్కలు కోసి పక్కన పెట్టు కోవాలి. వీటికి పాలు, పంచదార, కండెన్స్‌డ్ మిల్క్, ఐస్‌క్రీం, ఓ చెంచా డ్రైఫ్రూట్స్ వేసి మిక్సీ తిప్పాలి. తర్వాత గ్లాసులో పోసుకొని సన్నగా తరిగిన ముంజెల ముక్కలు, డ్రైఫ్రూట్స్ తరుగు, ఐస్ ముక్కలు వేసుకొని సర్వ్ చేసుకోవటమే.



### ముంజెల ఖీర్....

**కావల్సినవి :** ముంజెలు పది, బాదం-పావు కప్పు, జీడిపప్పు-పావు కప్పు, యాలకులు-నాలుగు, తరిగిన డ్రైఫ్రూట్స్-రెండు చెంచాలు, కుంకుమ పువ్వు, చిటికెడు, పచ్చి కొబ్బరి-కప్పు, బెల్లం అరకప్పు.

**తయారీ :** ముంజెలు పొట్టు తీసి పక్కన పెట్టుకోవాలి. కొబ్బరిలో కొద్దిగా నీళ్ల వేసి మిక్సీ వేసుకోవాలి. దాన్ని వడపోసుకొని పాలు మాత్రమే ఒక గిన్నెలోకి తీసుకోవాలి. బాదం, జీడిపప్పు, డ్రైరోస్ట్‌చేసుకోవాలి. మిక్సీ గిన్నెలో ముంజెలు బాదం, జీడిపప్పు, బెల్లం వేసి తిప్పుకోవాలి. కొబ్బరిపాల గిన్నెలో ఈ పేస్టు కలపాలి. దాంట్లో కొన్ని ముంజెల ముక్కలు, డ్రైఫ్రూట్ తరుగు వేసుకొని ఓ గంట ఫ్రిజ్‌లో ఉంచి సర్వ్ చేసుకోవాలి.



### మామిడి పండుతో...

**కావాల్సినవి :** ముంజెలు-నాలుగు, మామిడిపండు-ఒకటి, పాలు-కప్పు, పంచదార-రెండు చెంచాలు, ఐస్‌క్రీం-రెండు స్కూపులు, ఐస్‌ముక్కలు-ఎనిమిది.

**తయారీ :** ముంజెలపై ఉన్న పొట్టు తీసి ముక్కలుగా కోయాలి. మామిడి పండుని కూడా చెక్కు తీసి ముక్కలుగా కోసుకోవాలి. మిక్సీ జార్ తీసుకొని దాంట్లో మామిడి పండు ముక్కలు, ముంజెలు సగం, పాలు, పంచదార, -ఐస్‌క్రీం వేసు కొని, బ్లెండ్ చేసుకోవాలి. గ్లాసులోకి తీసుకొని మిగిలిన ముంజెల ముక్కలు, కొద్దిగా ఐస్‌క్రీం, ఐస్ ముక్కలు వేసి సర్వ్ చేసుకోవటమే.



### షరబత్....

**కావల్సినవి :** ముంజెలు-నాలుగు, నన్నారి సిరప్-అరకప్పు, నిమ్మకాయ-ఒకటి, నానబెట్టిన సబ్జా గింజలు-రెండు చెంచాలు, ఐస్‌ముక్కలు ఎనిమిది.

**తయారీ :** ముంజెల్ని శుభ్రం చేసుకోవాలి. వాటిని ఒక గిన్నెలో వేసుకొని మెత్తగా మెదపాలి. దాంట్లో నిమ్మకాయ రసం, నన్నారి సిరప్, కొద్ది నీళ్ల, ఐస్ ముక్కలు, సబ్బాజ గింజలు వేసి కలుపుకోవాలి. ఓ గ్లాసులోకి ఈ పానీయం తీసుకొని దాంట్లో ఐస్ ముక్కలు వేసుకొని సర్వ్ చేసుకోవటమే. ❑



# పెరుగుతున్న 'శివుడు'



పాకిస్థాన్‌లోని సింధ్ రాష్ట్రం ఉమర్ కోట్‌లోని శివమందిరం నిత్యం శంభోశంకర స్మరణతో మార్మోగు తుంటుంది. దేశ విభజనకు ముందు అవిభక్త భారత్‌లోని సింధ్‌రాష్ట్రంతో పాటు ప్రస్తుతం పాక్‌గా పేర్కొంటున్న ప్రాంతంలో లక్షలాదిమంది హిందువులు ఉండేవారు. దేశ విభజన అనంతరం మెజార్టీ హిందువులు భారత్ కు వచ్చేశారు. అయి తే కొందరు మాత్రం అక్కడే ఉంటూ పాక్ సమాజం లో భాగ మయ్యారు. ఇప్పటికీ పాక్‌లో వేలాది హిందూ దేవాలయాలు, గురు ద్వారాలు ఉన్నాయి. వాటిలో కొన్ని మాత్రమే భక్తులతో అలరాడుతుండగా వేలాది కట్టడాలు కనీస సంరక్షణ లేక శిథాలా వస్థకు చేరుకున్నాయి. సింధ్‌లోని ఉమర్‌కోట్‌గా పిలిచే ఈ ప్రాంతా న్ని మొదట్లో అమర్‌కోట్ అనేవారు. ముస్లిం పాలకుల కాలంలో ఉమర్‌కోట్‌గా మారింది. మొగల్‌పాలకుడు అక్బర్ అమర్‌కోట్ లోనే జన్మించాడు.



రోజు రోజుకు పెరుగుతున్న శివలింగం. క్షేత్ర పురాణాల ప్రకారం ఇక్కడ పెద్ద పెద్ద పచ్చిక మైదానాలు ఉండేవి. కొందరు పశువుల కాపరులు తమ పశువులను ఇక్కడకు మేతకు తీసుకు వచ్చేవారు. కొన్ని ఆవులు ఒక ప్రాంతానికి వెళ్లి పాలిస్తుండేవి. దీంతో ఆసక్తితో ఆవుల కాపరి ఒకరు అక్కడకు వెళ్లి పరిశీలించగా అది శివలింగమని తేలింది. దీంతో స్థానికులకు తెలపగా వారు పూజలు ప్రారంభించారు. ఇక్కడ శివ లింగానికి ఒక ప్రత్యేక ఉంది. శివలింగం ఇప్పటికీ పెరుగుతుండటం విశేషం. మొదట్లో శివలింగం ఎలా ఉండేదో ఒక వలయాన్ని గీశారు. ఇప్పు డు ఆ వలయాన్ని దాటి ఉండటాన్ని గమనించ వచ్చు. మహాశివ రాత్రి పర్వదినాన ఈ క్షేత్రానికి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు. శంభో శంకర నామస్మరణతో ప్రతిధ్వనిస్తుంది. ఆలయ ప్రాంగణం చాలా పెద్దది. భక్తులకు తగినట్టుగా సౌక ర్యాలను ఏర్పాటు చేశారు. పాక్‌లోని ఏ నగరానికి లేని విశిష్టత ఉమర్‌కోట్‌కు ఉంది. ఈ నగర జనాభాలో దాదాపు 80 శాతం వరకు హిందువులే కావడం గమనార్హం. మతపరమైన వైషమ్యాలు లేవని స్థానికులు చెబు తుంటారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు శివ మందిరం ప్రధాన కేంద్రంగా ఉండటం విశేషం. ❑

ఆధ్యాత్మికం

# ఇల్లు.. చల్లగా..

ఇంట్లోంచి కాలు బయట పెట్టకపోయినా ఎండ వేడి బాధ తప్పడం లేదు. మరేం చేద్దాం? ఇంటికి ఈ చిన్న మార్పులు చేయండి. ఉపశమనం లభిస్తుంది.

- మధ్యాహ్న సమయంలో గాలి రావాలని కిటికీలన్నీ తెరిచి ఉంచుతాం కదా! దానివల్ల వేడి పెరగడమే కానీ తరగదు. ఉదయం ఎనిమిది తర్వాత మూసేసి సాయంత్రం ఏడు తర్వాతే తెరవాలి. ముదురు రంగుల్లో ఉండే కాటన్ కర్టెన్లు వేసి ఉంచాలి.
- గదుల్లో అనవసరమైన సామాను, ఫర్నిచర్, పుస్తకాలు సహా తీసేయండి. పెద్దగా ఉపయోగించని ఎలక్ట్రానిక్ పరికరాలు ఒవెన్, మిక్సీ కంప్యూటర్ వంటి వాటిని ప్లగ్‌లు తొలగించి మరీ పక్కన పెట్టండి. ఇవీ వేడిని కలిగించేవే. గదుల్లో బల్బులు స్థానంలో ఎల్ఇడి, సీఎఫ్ఎల్ఎస్ లైట్లకు ప్రాధాన్యమివ్వాలి.
- ఇంట్లో, కిటికీల్లో మొక్కలను ఏర్పాటు చేసుకుంటే సహజంగా ఇంటిని చల్లబరుస్తాయి. ఇంటికీ అందం, మనసుకీ ప్రశాంతత.
- టేబుల్ ఫ్యాన్‌ను ఏర్పాటు చేసుకుని దాని ముందు నీళ్లు లేదా ఐసు ముక్కలతో ఉన్న గిన్నెను ఉంచండి. చల్లని గాలి మీ సొంతమవుతుంది.
- ఈ కాలంలో దొరికే పుచ్చకాయ, మెలన్, ద్రాక్ష, నారింజ లాంటి పండ్లు, కీర, దోస, ముల్లంగి వంటి కూరగాయలతోపాటు పుదీనాను ఎక్కువ తీసుకోండి. ఇవి శరీరానికి తగిన నీటిని అందించడమే కాదు. వేడినీ తరిమేస్తాయి. ❑



# సొంతగడ్డపై రాజస్థాన్ ఓటమి

## 112 పరుగుల తేడాతో ఆర్సీబీ ఘనవిజయం



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 60వ మ్యాచ్‌లో బెంగళూరుజట్టు భారీ విజయం సాధించింది. జైపూర్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుజట్టు బౌలింగ్, బ్యాటింగ్ రెండింటా తన సత్తాను చూపించింది. బెంగలూరు టీమ్ ఏకంగా 112 పరుగుల తేడాతో విజయం అందుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 171 పరుగులుచేయగా ఛేదనలో రాజస్థాన్ టీమ్ 10.3 ఓవర్లలో 59 పరుగులకే కుప్పకూలిపోయింది. సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడిన బెంగలూరుకి ఇది ఆరోవిజయం కాగా 13వ మ్యాచ్ ఆడినరాజస్థాన్‌కి ఇది ఏడో ఓటమి. 172 పరుగుల లక్ష్యఛేదనలో రాజస్థాన్ టీమ్ మొదటి ఓవర్‌నుంచే వికెట్లునష్టపోతూ కనిపించింది. ఓపెనర్లు యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్‌లు ఒక్కపరుగు లేకుండానే క్రీజును వీడారు. కెప్టెన్ సంజూశాంసన్‌నాలుగు, జోరూట్ పది, దేవదత్‌పడిక్కల్ నాలుగు, ధ్రువ్ జురేల్ ఒకటి, ఆడమ్‌జంపా రెండు పరుగులకే వెనక్కుపోయారు.

అలాగే అశ్విన్, కెఎంఆసిఫ్ పరుగులేలేకుండా పెవిలియన్‌కుపోయారు. కాసేపు క్రీజులో నిలిచిన సిమ్రాన్ హెట్‌మెయిర్ 35 రుగులుచేసి కొంత పరవాలేదనిపించాడు. 59 పరుగులయినా రాజస్థాన్ చేయగలిగింది. బెంగళూరు బౌలర్లలో పార్నెల్‌మూడు, బ్రాస్‌వెల్ , కర్ణ్‌శర్మ రెండేసి వికెట్లుతీసారు. మ్యాక్స్‌వెల్;సిరాజ్‌కి ఒక్కో వికెట్ దక్కింది. మ్యాచ్‌లో అంతకుముందు కెప్టెన్ డుప్లెసిస్ 55 పరుగులుచేసాడు. 44 బంతుల్లోమూడుఫోర్లు, రెండు సిక్స్‌లుసాధించాడు. పవర్ హిట్టర్ మాక్స్‌వెల్ 54పరుగులుచేసాడు. 33 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడుసిక్స్‌లు సాధించి అర్ధశతకాలు రాబట్టడంతో ఆర్సీబీ ఐదు వికెట్లనష్టానికి 171 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో కెఎం ఆసిఫ్, జంపా రెండేసి వికెట్లు సందీప్ ఒక వికెట్ తీసాడు.

## క్లాసెన్, అమిత్‌మిశ్రాలకు జరిమానా



**హైదరాబాద్:** ఉప్పల్‌మైదానంలో జరిగిన సన్‌రైజర్స్ లక్నో సూపర్‌జెయింట్స్ మ్యాచ్‌లో హెన్రిచ్ క్లాసెన్‌కు జరిమానా పడింది. అలాగే లక్నో స్పిన్నర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ సలహా కమిటీ ఆగ్రహాన్ని చవిచూసాడు. ఇద్దరిపైనా పదిశాతం జరిమానా విధిస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. నోబాల్ వ్యవహారం తర్వాత థర్డ్ అంపైర్‌నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేయడమే దీనికి ప్రధాన కారణం. ఐపిఎల్ నైతిక నియమావళి 2.7 అధికరణం ఒకటోస్థాయి నేరం కింద సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్‌కు పదిశాతం జరిమానా విధించారు. బహిరంగ విమర్శలుచేయడం అంపైర్‌నిర్ణయంపై అనుచిత వ్యాఖ్యలుచేసినట్లు తేలింది.

లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ 2.2 ఆర్టికల్ లెవల్‌వన్ ప్రకారం మ్యాచ్‌సందర్భంగా క్రీడాపరికరాలను అవమానకరంగా మాట్లాడినందుకు పదిశాతం జరిమానా విధించాం అని ఐపిఎల్ సలహా కమిటీ ప్రకటించింది. ఇదిలా ఉంటే లక్నో డగౌట్‌లోని సిబ్బంది ఆటగాళ్లపై అభిమానులు బోల్టులు, నట్టులు విసిరిన సంఘటనపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అసహనం వ్యక్తంచేసాడు. హైదరాబాద్‌క్రికెట్‌సంఘంపైనా విమర్శలుచేసాడు. డగౌట్‌ను కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం సరైంది కాదన్నారు. ప్రతిచోటా ఫ్లెక్సీ గ్లాస్‌తో ఏర్పాటుచేస్తుంటే ఇక్కడ మాత్రం కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం ఏమిటని హెచ్‌సిఎపై అసహనం వ్యక్తంచేసాడు.

## గెలిచేందుకు ఆడుతున్నట్లుగా లేదు

### జట్టు ఆటతీరుపై కెప్టెన్ డేవిడ్ వార్నర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ ఘోరంగా విఫలం అయింది. హార్ట్ హిట్టర్లు ఉన్నప్పటికీ జట్టు మాత్రం పాయింట్ల పట్టికలో పైకి ఎంతమాత్రం రాలేకపోతోంది. ప్లే ఆఫ్స్ అవకాశాలను పూర్తిగా కోల్పోయిన జట్లలో ఢిల్లీకేపిటల్స్ ముందువరుసలో ఉన్న సంగతి తెలిసిందే. పంజాబ్‌చేతిలో ఓటమి పాలయిన ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ల్లో గెలిస్తే పాయింట్లపట్టికలో కాస్తముందుకొచ్చే ఛాన్స్ మాత్రమే ఉంది. ఈక్రమంలో కెప్టెన్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ మేం గెలవడానికి ఆడినట్లుగా లేదని సంచలన వ్యాఖ్యలుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లోనూ 168 పరుగుల టార్గెట్‌ను ఛేదించడంలో తడబాటుకు గురయింది. ఓపెనర్లు డేవిడ్ వర్నర్ 54 ఫిలిప్‌సాల్ట్ ఈ21పరుగులు చేసి మంచి బోణీ చేసినా సద్వినియోగం కాలేదు. దీనితో చివరికి ఎనిమిది వికెట్ల నష్టానికి 136 పరుగులకే పరిమితం అయింది. ఈక్రమంలోనే జట్టు ప్రదర్శనపై కెప్టెన్ డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. మిడిల్ ఓవర్లలో వికెట్లను కోల్పోవడం వల్ల పుంజుకోలేకపోతున్నట్లు పేర్కొన్నాడు. అద్భుత ఆరంభం వచ్చినా సద్వినియోగంచేసుకోలేకపోయాం. ఇలాంటి ఫలితం తీవ్రంగా నిరాశపరిచింది. మంచి కాంబినేషన్‌తోనే బరిలోకి దిగామని, కానీ మధ్య ఓవర్లలో నాలుగైదు వికెట్లను నష్టపోవడం వల్ల ముందుకువెళ్లలేకపోయామని చెప్పాడు. మా ఫీల్డింగ్ సమయంలోనూ కీలక క్యాచ్‌లను విడిచిపెట్టడంకూడా కొంత నష్టం కలిగించింది. ఇక చివరి రెండుమ్యాచ్‌ల్లో స్వేచ్ఛగా ఆడేందుకే ప్రయత్నిస్తామని వార్నర్ పేర్కొన్నాడు.



## ఐపిఎల్ క్యాచ్‌ల్లో కోహ్లీ మరో రికార్డ్

**బెంగళూరు:** ఊపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డుసాధించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివార ంజరిగిన మ్యాచ్‌లో మొదటి ఓవర్‌లోనే యశస్విజైశ్వాల్ క్యాచ్‌పట్టిన కోహ్లీ ఐపిఎల్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రెండో ఫీల్డర్‌గా ఘనత సాధించాడు. వికెట్‌కీపర్‌కాకుండా ఐపిఎల్‌లో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్లు ముగ్గురే ముగ్గురు వారిలో కోహ్లీకూడా ఇపుడు చేరాడు. రాజస్థాన్‌టీమ్ మొదటి ఓవర్‌లోనే ఫామ్‌లో ఉన్న యంగ్ ఓపెనర్ యశస్వి పరుగులు లేకుండానే ఔట్ అయ్యాడు. మహ్మద్‌సిరాజ్ విసిరిన బంతిని మిడాఫ్ దిశగా బౌండరీ కొట్టేందుకు యశస్వి ప్రయత్నించాడు. కానీ బంతి నేరుగా విరాట్‌కోహ్లీచేతుల్లోకి వెళ్లిపోయింది. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా 16 ఏళ్ల ఈ టోర్నీ చరిత్రలో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్ల జాబితాని పరిశీలిస్తే చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ క్రికెటర్ సురేష్‌రైనా 109 క్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. తర్వాత ఈరోజువరకూ ఈ రికార్డులో ముంబయి ఇండియన్స్ మాజీ క్రికెటర్ కీరన్‌పొలార్డ్ 103 క్యాచ్‌లతో రెండోస్థానంలో ఉంటే విరాట్‌కోహ్లీ 104 క్యాచ్‌లతో ఈరోజు ఆతడిని వెనక్కినెట్టి రెండోస్థానానికి వచ్చాడు. ముంబయి ఇండియన్స్ కెప్టెనక్ష్ 98 క్యాచ్‌లతో నాలుగోస్థానంలో ఉన్నాడు.

## ఆర్సీబీ కెప్టెన్ ఐపిఎల్ రన్ రికార్డు



**బెంగళూరు:** ఆర్సీబీ జట్టు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఈ ఐపిఎల్‌సీజన్‌లో నాలుగువేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఆదివారం జైపూర్‌వేదికగారాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 35 పరుగులుచేసిన డుప్లెసిస్ ఐపిఎల్ కెరీర్‌లో నాలుగువేల పరుగులుచేసిన రికార్డుసాధించాడు. 16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో ఇప్పటివరకూ కేవలం ముగ్గురు విదేశీ ప్లేయర్లు మాత్రమే ఈ రికార్డుసాధింగా తాజాగా డుప్లెసిస్ ఆజాబితాలోచేరాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువపరుగులుచేసిన విదేశీప్లేయర్లనుచూస్తే ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ 6265పరుగులతో టాప్‌లో ఉన్నాడు. తర్వాతస్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరు మాజీ క్రికెటర్ ఎబి డివిలియర్స్ 5162 పరుగులతో ఉంటే బెంగళూరు, పంజాబ్‌జట్లకి ఆడిన క్రిస్‌గేల్ 4965 పరుగులుచేసాడు. తాజ3ఆగా డుప్లెసిస్ రాజస్థాన్ మ్యాచ్‌తో 4013 పరుగులతో ఆముగ్గురు పక్కనచేరాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడుతున్న డుప్లెసిస్ ఇప్పటివరకూ 600 పైచిలుకు పరుగులుచేసాడు. ఇందులో ఆరు అర్ధసెంచరీలు ఉండగా 45 ఫోర్లు, 32 సిక్స్‌లున్నాయి. అన్నింటిక ఈమించి తాజా సీజన్‌లో ఆతడు 157.81 స్ట్రైక్‌రేట్‌తో పరుగులుచేస్తున్నాడు. అత్యధిక స్కోరు 84 పరుగులు మాత్రమే ఉంది.

## అనూజ్‌రావత్ మెరుపులు!



**జైపూర్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ బ్యాటర్ అనూజ్‌రావత్ మెరుపులు మెరిపించాడు,. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, రెండుఫోర్లు ఉన్నాయి. ఆతని మెరుపుల వల్లే ఆర్సీబీ 170 పరుగులస్కోరునుచేసింది. అంతకుముందు డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లు అర్ధశతకాలతో రాణించినప్పటికీ స్కోరును పెంచే యత్నంలో ఇద్దరు ఒకేసారి ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో అనూజ్‌రావత్ తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ సీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన అనూజ్‌రావత్‌కేవలం 39 పరుగులేచేసాడు. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్‌లో నాలుగు బంతుల్లో ఆరుపరులుగు మాత్రమేచేసి కీలకసమయంలో వెనుదిరిగి విమర్శలు ఎదుర్కొన్నాడు. తాజాగా రాజస్థాన్ మ్యాచ్‌తో మాత్రం కీలకసమయంలో మంచి ఇన్నింగ్స్ ఆడి ఫ్యాన్స్ మెచ్చుకునేలా ఆటతీరును చూపించాడు.

# పాకిస్థాన్ రూపాయి విలవిల..

**ఇస్లామాబాద్, మే 14:** ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బ ణం, రాజకీయ అనిశ్చితి వంటి కారణాలతో దాయాది పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోంది. విదేశీ నిల్వలు వేగంగా తరిగి పోతున్న తరుణంలో పాకిస్థాన్ కొత్త సమస్యలను ఎదుర్కొంటోంది. చరిత్రలో మొదటి



సారిగా పాకిస్థాన్ రూపాయి విలువ డాలరుతో పోలిస్తే కొత్త కనిష్టాలకు జారుకుంది. ఈ విలువ 301కి చేరుకుంది. అంటే ఒక డాలర్ కొనుగోలు చేయాలంటే 301 పాకిస్థాన్ రూపాయలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇంటర్ బ్యాంకు ఫారెక్స్ మార్కెట్లో ఒక డాలర్ ధర రూ.299గా నమోదైంది. దీని వల్ల దిగుమతులు మరింత ప్రియం కానున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ అవటంతో దేశం భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పాకిస్థాన్ దివాళా తీసినట్లు హెచ్చరికలు కూడా జారీచేసింది. పాక్ వద్ద విదేశీ మారక నిల్వలు 4.5 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అవి కేవలం ఒక నెల దిగుమతుల చెల్లింపులకు మాత్రమే సరిపోతాయని తెలుస్తోంది. దీని వల్ల పాక్ నగదు కొరతతో సతమతమవుతోంది. దీనికి తోడు విపరీతంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజలపై భారాన్ని మోపుతున్నాయి. ప్రస్తుతం దాయాది దేశంలో కిలో చికెన్ ధర రూ.437, పిండి రూ.135, గుడ్లు డజను రూ.275, దుంపలు కిలో రూ.78, పాలు లీటరు రూ.168, డీజిల్ లీటరు రూ.289, పెట్రోల్ లీటర్ రూ.283గా కొనసాగుతున్నాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాక్‌లో ద్రవ్యోల్బ ణం ప్రతి నెల కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. ఏప్రిల్ నెలలో ఇది గరిష్టంగా 36.4 శాతానికి చేరుకుంది. ఇదిఆర్థికంగా దివాలా తీసిన శ్రీలంకలో ఉన్న ద్రవ్యోల్బణం రేటు కంటే ఎక్కువ కావడం ఆందోళనలకు దారితీస్తోంది. ప్రస్తుతం పాక్ ఆసియాలో అత్యధిక ద్రవ్యోల్బణాన్ని కలిగి ఉన్నందున రోజురోజుకూ మరింతగా దిగజారుతోంది. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు ఐఎంఎఫ్ నుంచి బెయిల్ అవుట్ నిధులను పొందడం కోసం నానా తంటాలు పడుతోంది. ఐఎంఎఫ్ పెట్టిన అన్ని షరతులను పూర్తిచేసేందుకు యత్నిస్తోంది. తమకు 1.1 బిలియన్ డాలర్ల వాయిదా మొత్తాన్ని విడుదల చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిరంతరం డిమాండ్ చేస్తోంది. ఒకవేళ ఈ నిధులను సకాలంలో పొందలేకపోతే పాక్ చేయాల్సిన చెల్లింపులు డిఫాల్ట్ అయ్యి దివాలా తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## లాకర్ నియమాలలో మార్పులు..

**న్యూఢిల్లీ, మే 14:** బ్యాంకు లాకర్లను చాలా మంది సురక్షితమైన ప్రదేశాలుగా భావిస్తారు. విలువైన ఆభరణాల నుంచి ముఖ్యమైన పేపర్ల వరకు అన్నీ ఆ లాకర్‌లోనే భద్రపరుస్తారు. మీకు లాకర్ కూడా ఉంటే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తెలుసుకోవడం ముఖ్యం. ఈ మేరకు ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు అందాయి. బ్యాంకులు లాకర్ కాంట్రాక్టులను పునరుద్ధరించాలని ఆర్‌బిఐ తెలిపింది. ఆ గైడ్‌లో కస్టమర్‌లు కొన్ని వస్తువులను ఉంచుకోవచ్చని తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం కొత్త కస్టమర్లు లాకర్లలో చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు, ఆభరణాలను మాత్రమే ఉంచుకోవచ్చు. కాంట్రాక్టు పునరుద్ధరణ సమయంలో ఏమి ఉంచుకోవచ్చో బ్యాంకు మీకు తెలియచేస్తుంది. అంతేకాకుండా లాకర్‌ను కస్టమర్ తన వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే వినియోగించాలి. దానిని ఎవరికీ బదలీ చేయలేరు. దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మోడల్ ఒప్పందాన్ని సిద్ధం చేస్తోంది. ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి స్టాంప్ పేపర్ ఖర్చును బ్యాంకు అథారిటీ భరిస్తుంది. అయితే కొత్త లాకర్ పొందడానికి కస్టమర్ స్టాంప్ పేపర్ ధరను చెల్లించాలి. అనేక వస్తువులను ఉంచడానికి పరిమితులున్నాయి.



చట్టపరమైన చెల్లుబాటు లేకుండా ఏదీ ఉంచకూడదు. అవి నగలు అయినా, డాక్యుమెంట్లు అయినా. అలాగే ఏ కస్టమర్ విదేశీ డబ్బును ఉంచుకోలేరు. ఆయుధాలు, మందులు, విషపూరిత వస్తువులు ఉంచరాదని గుర్తుంచుకోవాలి.

## లెక్కలు తేలని సొమ్మును తిరిగిచ్చేందుకు ఆర్‌బిఐ పబ్లిసిటీ!

**న్యూఢిల్లీ, మే 14:** మనలో చాలా మందికి పూర్వీకులు బ్యాంకుల్లో చేసిన డబ్బు డిపాజిట్ల గురించి తెలియదు. వారు అప్పట్లో వారసుల వివరాలను అందించకపోవడం వల్ల ఆ డబ్బు బ్యాంకుల వద్దే క్లెయిమ్ చేయకుండా మిగిలిపోయాయి. అయితే ఆ డబ్బును సరైన యజమానులకు అందించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో తమ టాప్-100 డిపాజిట్లను ట్రేస్ చేయడానికి, వారి డబ్బును సెటిల్ చేయడానికి బ్యాంకుల ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక ప్రచారాన్ని తీసుకొస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. దీనికి సంబంధించిన ప్రచారాన్ని బ్యాంకులు జూన్ 1, 2023 నుంచి ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం సేవింగ్స్ లేదా కరెంట్ అకౌంట్లలోని బ్యాలెన్స్ లేదా డిపాజిట్ సొమ్ము మెచ్యూరిటీ తేదీ తర్వాత 10యేళ్ల పాటు క్లెయిమ్ చేయకుండా ఉన్నట్లయితే దానిని బ్యాంకులు అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లుగా వర్గీకరిస్తాయి. ఈ క్లెయిమ్ చేయని మొత్తాలను బ్యాంకులు ఆర్‌బిఐ



నిర్వహించే "డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్" ఫండ్‌కి బదలీ చేస్తుంటాయి. తాజాగా రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన క్యాంపెయిన్ కింద టాప్-100 క్లెయిమ్ చేయని డిపాజిట్లను 100 రోజుల్లోగా గుర్తించి సెటిల్ చేయడానికి బ్యాంకుల కోసం '100 రోజులు 100 చెల్లింపులు' ప్రచారాన్ని తీసుకొచ్చింది. దేశంలోని సెంట్రల్‌బ్యాంకు అనేక బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ప్రజలు తెలుసుకునేందుకు ఒక సెంట్రల్ వెబ్ పోర్టల్‌ను కూడా సెట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఎవరైనా తమ పూర్వీకులు విడిచిపెట్టిన క్లెయిమ్ చేయని డిపాజిట్ల గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. డిపాజిట్లను క్లెయిమ్ చేయడానికి సంబంధిత బ్యాంకును గుర్తించి ఆశ్రయించేలా సామాన్య ప్రజలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వం వెల్లడించిన డేటా ప్రకారం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు యేడాది క్రితం రూ.48,262 కోట్ల నుంచి రూ.35,012 కోట్లకు తగ్గాయి.

## నోవార్టిస్ ఇండియా ఒక్కో షేరుపై రూ.47.50 డివిడెండ్

**ముంబై, మే 14:** ప్రస్తుతం మార్కెట్లో ఫలితాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఫలితాలతో పాటు, డివిడెండ్ ఆదాయాన్ని కూడా ప్రకటిస్తున్నాయి. అయితే ఫార్మా కంపెనీ నోవార్టిస్ ఇండియా కూడా తాజాగా ఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వాలని నిర్ణయించింది. కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు రూ.47.50 డివిడెండ్‌ను చెల్లించనుంది. ఈ క్రమంలో కంపెనీ షేరు ధర రూ.669.30కి చేరుకుంది. స్టాక్ మార్కెట్లకు అందించిన సమాచారంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేరుపై రూ.10 తుది డివిడెండ్ ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే ఒక్కో షేరుపై రూ.37.50 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ అందించాలని కంపెనీ నిర్ణయించింది. దీంతో ఒక్కో షేరు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు రూ.47.50 డివిడెండ్ పొందుతారని తెలుస్తోంది. కంపెనీ ఈ డివిడెండ్‌ను ఆగస్టు 2, 2023న లేదా ఆ తర్వాత చెల్లించనుందని తెలుస్తోంది. మార్చి త్రైమాసికం ముగిసే సమయానికి ఆదాయం రూ.76.13 కోట్లుగా ఉందని కంపెనీ వెల్లడించింది. ఇది గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే 22.57 శాతం తక్కువ. 2023 జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర ఆదాయం 92.50 కోట్ల రూపాయలుగా నమోదైంది. 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 117.87 శాతం తక్కువగా ఉంది.

# వాణిజ్యం

## స్మాల్ సేవింగ్స్ రక్షణకు సెబి కసరత్తు

**ముంబై, మే 14:** చిన్న పెట్టుబడిదారులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి), రియల్ ఎస్టేట్ ఆధారిటి చిన్న పెట్టుబడి హోల్డింగ్‌లను అందించే అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించింది. రియల్ ఎస్టేట్ హోల్డింగ్స్ అయినటువంటి మాల్స్, గిడ్డంగులు, భవనాలు మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టడానికి గత మూడు సంవత్సరాలుగా అనేక వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిలో కనీస పెట్టుబడి రూ.లక్ష నుంచి 2,50,000 రూపాయల వరకు ఉంటుంది. వాటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం వలన పెట్టుబడిదారులు మోసపోయే అవకాశం ఉంది. కొనుగోలు/అమ్మకం సమయాల్లో ఏకరీతి ప్రామాణికరణ



లేకపోవడం వల్ల వాటిలో పెట్టుబడులు పెట్టిన వారు నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి రియల్ ఎస్టేట్ ఆధారిత పెట్టుబడిదారులను రక్షించడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించినట్లు సెబి ఓ ప్రకటనలో పేర్కొంది.

## గృహరుణాల్లో రెండంకెల వృద్ధి

**ముంబై, మే 14:** పెరుగుతున్న ఆర్థిక అవసరాలు, ద్రవ్యోల్బణం దృష్ట్యా, దేశంలో రుణగ్రహీతలు ఎక్కువయ్యారు. ముఖ్యంగా గృహరుణాలు తీసుకునేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. పర్సనల్ లోన్స్ కూడా మంచి వృద్ధిని కనబరిచాయి. రిటైల్ రుణాల పంపిణీ విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల పాత్ర అధికంగా ఉంది. 2022 సంవత్సరంలో దేశం మొత్తం మీద 34 లక్షల గృహ రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటి విలువ 9 లక్షల కోట్లకు పైమాటే. ఈ విభాగంలో 18శాతం వార్షిక వృద్ధి నమోదు చేయబడింది. డేటా అనలిటిక్స్ ఫర్మ్ ఈక్విఫాక్స్, లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ రిటైల్ రుణాలపై జరిపిన ఓ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మొత్తం రుణాలలో 25 లక్షల కంటే తక్కువ సైజు కేటగిరీకి గరిష్టసంఖ్యలో ఇచ్చినట్లు అధ్యయనం తేల్చింది. 2022 కేలండర్ ఇయర్‌లో పంపిణీ చేసిన రుణాల్లోనూ 17శాతం పెరుగుదల ఉన్నట్లు చెప్పింది. అదే యేడాది పర్సనల్ లోన్ సెగ్మెంట్ కూడా 57శాతం ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించింది. డిసెంబరు 2022 నాటికి రిటైల్ ఇండస్ట్రీ మార్కెట్ పరిమాణం 100 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ప్రకటించింది. వివిధ విభాగాలలో చూస్తే రిటైల్ పరిశ్రమ 54 కోట్ల యాక్టివ్ రుణాలను నివేదించినట్లు అధ్యయనం కనుగొంది. ఇక గృహ రుణం విభాగం సాధించిన వృద్ధిపై లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ స్వామినాథన్ పలు విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు అన్నీ మంచి సాధిస్తున్నాయని స్పష్టం చేశారు.



## ఎల్ఐసి పెట్టుబడులకు భారీ లాభాలు

**ముంబై, మే 14:** ఇటీవలి కాలంలో మల్టీబ్యాగర్ స్టాక్స్ ఒకటి తర్వాత మరొకటి బయటకు వస్తున్నాయి. ఇన్వెస్టర్లను సంపన్నులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన కంపెనీ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు స్వల్పకాలంలో మంచి రాబడులను అందించింది. ఈ స్టాక్ యేడాది కాలంలోనే తన ఇన్వెస్టర్లకు సూపర్ లాభాలను అందించింది. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.68.50 స్థాయి నుంచి రూ.127కి పెరిగింది. అంటే వైటిడి ప్రాతిపదికన దాదాపు 85శాతం పుంజుకుంది. ఈ కంపెనీలో ఇన్సూరెన్స్ దిగ్గజం ఎల్ఐసికి దాదాపు 6.38శాతం వాటాలు ఉన్నాయి. ఆర్వీఎన్ఎల్ షేరు ధర గత నెలలో రూ.72.75 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగాయి. ఎన్ఎస్ఇలో ఈ క్రమంలో స్టాక్ దాదాపు 70శాతం మేర పెరిగింది. అలాగే ఆరునెలల కాలాన్ని పరిశీలిస్తే స్టాక్‌ధర రూ.55 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ అందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.